# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES
## OFFICIAL REPORT

*Eighteenth day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly*

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 5th March, 1970.

The House met at Half-past-Eight of the Clock.

*(Mr. Speaker in the Chair)*

## ORAL ANSWERS TO QUESTIONS

Mr. Speaker:—There is a question bearing No. 289 postponed for to-day. I do not know why it was done so. If it is an important question we can have half an hour discussion. But I do not know as to why this was postponed for to-day.

### ALLOTMENTS OF SINDRI AMMONIUM SULPHATE

289—

* 602 (1972) Q.— Sri R. Mahananda (Darsi):—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) what are the allotments of Sindri Ammonium Sulphate supplied by the Union Government to our State through Private Licences in 1967-68 and 1968-69;

(b) who are they and their addresses and the individual quota allotted to them ;

(c) whether they imported these quotas ; and

(d) whether the State Government recommended to the Union Government for allotment of these quotas to these persons ?

The Minister for Agriculture (Sri Kakani Venkatarathnam—

(a) A quantity of 42,022 M. Tonnes of Ammonium Sulphate during 1967-68 and a quantity of 43,410 M. Tonnes of Ammonium Sulphate during 1968-69 was supplied by the Fertiliser Corporation of India, Sindri to the private dealers in Andhra Pradesh State.

(b) Statements indicating districtwise supplies made for the years 1967–68 and 1968–69 dealerswise supplies made for 1967-68 are placed on the Table of the House. Dealerwise Particulars for the supplies made during 1968–69 are not available.

(c) Yes, Sir.

(d) when only 30% of the indigenous production was made available to the private trade from 1-10-66, due to competition among the dealers, the applications of the dealers were forwarded by the Director of Agriculture. But consequent on making available of 50%, 70% and afterwards 100% of the indigenous production to private trade forwarding of application was stopped by the Director of Agriculture and the dealers and getting their requirement direct from the Fertiliser Corporation of India.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట): —తమరు అనుమతిస్తే, This can be taken as half an hour discussion.

Mr. Speaker: —That is what I am asking. I am prepared to give.

శ్రీ కాకాని వెంకటరత్నం: —దీనికి అరగంట ఇవ్వడానికి అసలు ఏమీ లేదు, రూల్సుకూడాలేవు, డిస్కషన్ చేయడానికి అసలు పాయింట్సుకూడాలేవు. వీరు అడిగినదాంట్లో అప్పటికప్పుడు నాదగ్గర సమాచారము లేదుగనుక నేను చెప్పలేను అని చెప్పాను. అరగంట డిస్కషన్‌కు పాయింట్సుకూడాలేవు.

శ్రీ ఆర్. మహానంద: —అధ్యక్షా, ఈ టేబిల్‌మీద పెట్టిన దానిని బట్టిచూస్తే 67–68లో నెల్లూరుజిలానుంచి ఒక అలాట్‌మెంట్‌కూడాలేదు. ఆ సంవత్సరములో సింతటిక్ ఫర్టిలైజర్సుకు అప్లికేషన్సు వచ్చినాయా? వస్తే, ఎన్నిటికి ఇచ్చారు.

శ్రీ కాకాని వెంకటరత్నం: —అధ్యక్షా, ఆ అప్లికేషన్సు లిస్టు, ప్రయివేట్ వ్యాపారస్థుల లిస్టు అంతాకూడా టేబిల్‌మీద ఉంచాము. దాంట్లో నెల్లూరుజిల్లా కూడా వుండవచ్చునని అనుకొంటున్నాను. అన్ని జిల్లాలు కూడా ఉన్నట్లు కనపడుతున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): —మొన్న వచ్చినప్రశ్న ఏమిటంటె, వీటిలో ఎవరికి ఇచ్చారు, దానిమీద ఎవరు సంతకము చేశారు, మినిస్టరుచేశారా కపోతే డైరక్టరుచేశారా అనేది, డైరెక్టు ప్రశ్నండి. దానికి ఏమి జవాబుచెప్పుతారు?

శ్రీ కాకాని వెంకటరత్నం: —ఈ ఎరువులదాంట్లో డైరెక్టరు చేశారు, మినిస్టరు కూడా చేశారు, ఇద్దరుకూడాచేశారు. ఆ లిస్టు తమదగ్గర కూడా పెట్టినాము.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం): —అసలు చేయవలసింది ఎవరండి? డైరెక్టరా కమంత్రిగారా? మంత్రిగారు చేయవలసిన అవసరం ఎందుకు ఏర్పడింది? రెండవది, ఈ పట్టీలో చూచినప్పుడు ఒకజిల్లాకు ఇంకొకజిల్లాకు సంబంధములేకుండా, ఒకజిల్లాలో ఏమోఅంటే కర్నూలుఉంది అనుకోండి 72,

ఇంకొకజిల్లాలో 144, ఇంకొకజిల్లాలో, కడపలో 288, అట్లాగె గుంటూరులో 1032. ఇట్లా రకరకాలుగా ఇచ్చారు. అసలు ఏ క్రైటేరియానుబట్టి మీరు ఇది విడుదలచేశారు ?

శ్రీ కాకాని వెంకటరత్నం: — మొదటిప్రశ్నకు, ఇది డైరెక్టరుగారు చేయవచ్చును లేక మంత్రిగారుకూడా చేయవచ్చును, ఉభయులు కూడా చేశారని చెప్పాను. రెండవది, జిల్లావారీగా కర్నూలులో తక్కువ వచ్చింది అనే విషయములో, ఏదైనా జనాభాను బట్టిగాని........

శ్రీ పి. సుబ్బయ్య: — ఏ క్రైటేరియాను బేస్ చేసి ఇచ్చారు ?

శ్రీ కాకాని వెంకటరత్నం: — జనరల్‌గా ఎవరివైతే అప్లికేషన్సు ఉన్నాయో దానినిబట్టి ఇచ్చారు.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి): — చాలామందికి ఇచ్చినట్లు, చాలా మొత్తము అమోనియా ఇచ్చినట్టు ఈ లిస్టునుబట్టి తెలుస్తున్నది. అదేమైనా బ్లాకుమార్కెటు జరిగి ధరలు పెరిగినాయా లేక తరిగినాయా ఆ రోజులలో ?

శ్రీ కాకాని వెంకటరత్నం: — అది రెండుసంవత్సరాల సంగతి, బ్లాకుమార్కెటు ఉన్నదో లేదో నేను చెప్పలేను.

శ్రీ కె. రామనాథం: — ధరలు తరిగినాయా, పెరిగినాయా ?

శ్రీ కాకాని వెంకటరత్నం: — అప్పటిసంగతి నేను ఇప్పుడు చెప్పను.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల): — ఇందులో రెండు విషయాలు. ఈఫర్టిలైజర్సు డిస్ట్రిబ్యూట్ చేయడానికి ప్రభుత్వమువారు ఏదో ఒక జి. ఓ. ఇస్యూచేశారు. దాంట్లో ఈ అలాట్‌మెంట్సు చేయడానికి డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్‌కు అధికారముఉన్నదా ? లేకపోతే కన్‌సర్న్‌డు మినిస్టరు డైరెక్టుగా కోటాస్ అలాటు చేయడానికి అధికారముఉన్నదా ? రెండవది, ఇవన్నీ మద్రాసులో దిగుమతి అయినప్పుడు ఆయా ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చినప్పుడు, ఈ లారీలన్నిటినికూడా ఏదైనా చెక్ పోస్టులో నిజంగా ప్రయాణం చేసినాయా లేకపోతే మద్రాసులోనే పోయినాయా ?

శ్రీ కాకాని వెంకటరత్నం: — ఇది అందుకు సంబంధించిన ప్రశ్న కాదు. మద్రాసులో పోర్టులో లారీలు ఎగుమతిచేసే విషయముగురించి అది సెపరేట్‌గా ప్రశ్నఅడగండి.

శ్రీ ప్రగడ కోటయ్య: — గవర్నమెంటు ఇచ్చినటువంటి ఆర్డర్సులో సరాసరి డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అలాట్‌మెంట్సు చేయాలని ఉన్నదా ? లేకపోతే మంత్రిగారు అలాట్‌చేయడానికికూడా వీలు ఉన్నదా ?

శ్రీ కాకాని వెంకటరత్నం: — డైరక్టరు, మంత్రిగారు ఉభయులుకలిసి చేస్తారు. ఉభయులుకలిసి ఆలోచిస్తారు, ఏమున్నది దీంట్లో ?

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి): —అధ్యక్షా, తూర్పు గోదావరిలో చూస్తే రెండే ఉన్నాయండి. కొన్ని జిల్లాలలో 18 మందికి ఇచ్చారు. మరొక జిల్లా చూస్తే వెయ్యికి మించి ఉన్నది. ఏదైనా అక్కడ కొద్దిగ వెట్ ల్యాండ్స్ ఉన్నాయంటే అర్థం ఉంది గాని అసలు what are the principles డిస్ట్రిబ్యూషన్‌లో ఈ జిల్లాకు ఇంత ఇవ్వడానికి అని? డీలర్సుకు ఇచ్చే విషయంలో కూడా తూర్పుగోదావరికి ఇద్దరే దొరకినారా? ఇతర జిల్లాలకు ఇంతమందికి ఎందుకు ఇచ్చారు?

శ్రీ కాకాని వెంకటరత్నం: —అధ్యక్షా, ఇద్దరు ఉండవచ్చును, ముగ్గురు ఉండవచ్చును, పదిమందికూడా ఉండవచ్చును. కొంతమంది లేకుండా కూడా ఉన్నారు. ఇది రెండు సంవత్సరాల నాటిది. అప్పుడు ఉన్న పరిస్థితులనుబట్టి చేశారు.

శ్రీ ఎస్. వేమయ్య: —వందలు, వేలు కొన్ని జిల్లాలకు ఇచ్చారు అంటే ఇదేమిటండి.

శ్రీ బి. రత్నసభాపతి: - మంత్రిగారు చెప్పుతూ మరి డైరెక్టరు ఆర్డరు ఇచ్చినారు, మంత్రిగారు ఆర్డరు ఇచ్చినారు అన్నారు. అసలు చట్టరీత్యా ఎవరు కాంపిటెంటు అథారిటీ. దీనిని డిస్ట్రిబ్యూట్ చేయడానికి, రెండవది, జి. ఓ. ను చదవమనండి. తరువాత ఈ లిస్టును బట్టి చూస్తే, మూడు కంపెనీలు పర్మనెంటుగా కనిపిస్తున్నాయి. అవి తూర్పు గోదావరి జిల్లాలో ఉన్నాయి; పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్నాయి, కృష్ణా జిల్లాలో ఉన్నాయి, గుంటూరులో ఉన్నాయి, కడప జిల్లాలో ఉన్నాయి. ఆ మూడు కంపెనీలు—1. సౌభాగ్య ఫర్టిలైజర్సు. 2 ఆర్వేటి చిన్నసుబ్బారాయుడు, పోరుమామిళ్లా, బద్వేలు తాలూకా, 3. రాయలసీమ ఫర్టిలైజర్సు. ఆ మూడు కంపెనీలకు మొత్తము డిస్ట్రిబ్యూట్ చేసినటువంటి ఫర్టిలైజర్సులో ఎక్కువ భాగం పర్సెంట్ వాళ్ళకు ఇచ్చారు. ఈ మినిస్టరుగారు ఈ విధంగా డిస్ట్రిబ్యూట్ చేయడానికి కారణము ఏమో చెప్పగలరా? లేదు, ఈ ఫర్టిలైజర్సు అంతా సింద్రీ నుండి దిగుమతి కాలేదు. అక్కడే అమ్మడు. దీనిపైన ట్రాన్సుపోర్టు ఛార్జస్ గవర్నమెంటు ఆఫ్ ఇండియా వాళ్లు కానివ్వండి, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కానివ్వండి ఎన్ని లక్షల రూపాయలుకు ఈ మూడు కంపెనీలకు ఇచ్చారు, అది ఏ విధంగా దుర్వినియోగపడింది అది చెప్పగలరా?

శ్రీ కాకాని వెంకటరత్నం: —సౌభాగ్య ఫర్టిలైజర్సు అనే పేరుతో విజయవాడలో తీసుకొనినమాట యదార్థమే. అట్లాగే కడపలో తీసుకొన్నారు. గుంటూరులో కూడా తీసుకున్నారు. ఈ మూడు చోట్ల తీసుకొన్నవారు ఒకరే అని చెప్పడానికి కూడా వీలులేదు. ఎందుకంటే అడ్రస్సు వేరువేరుగా ఉన్నాయి.

Sri **B. Ratnasabhapathi** :—It is wrong. ఒక కంపెనీ రిజిస్టరు చేసేటప్పుడు అది ఇంకొక చోట రిజిస్టరు చేయడానికి వీలులేదు. Registration can be done only in one name. That is obviously probably wrong informa-

tion. He is twisting the whole answer. The answer is not straight. He cannot say that the Company can be registered in the same name in so many places.

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఈ రికార్డులో ఉన్న దానిని బట్టి ఇది రెండుసంవత్సరాలక్రితం వ్యవహారం. ఆనాడు జరిగిన వ్యవహారంలో సౌభాగ్య ఫర్టిలైజర్స్ కంపెనీ కాల్వారోడ్డు, విజయవాడలో ఉంది, గుంటూరులో ఇంకో ఎడ్రస్‌తో సౌభాగ్య ఫర్టిలైజర్స్, గుంటూరు అని ఉంది, కడపలో వేరే ఎడ్రసుతో సౌభాగ్య ఫర్టిలైజర్స్, 3—2—67 క్రిస్టియన్ లైన్, కడప అని ఉంది ఈ మూడూ ఒకటే అని చెప్పటానికి ఆధారం నాదగ్గరలేదు.

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు) :—స్టేట్‌మెంట్ చూస్తే గుంటూరుజిల్లాలో 20 పర్మిట్స్ ఇచ్చినట్లు ఉంది. గుంటూరు, తెనాలి టౌన్స్‌లో మాత్రమే ఇచ్చినట్లు ఉంది. గుంటూరు జిల్లాలో 7 తాలూకాలు ఉంటే ఆ మిగిలిన తాలూకాల నుండి అప్లికేషన్స్ రాలేదా? వస్తే ఎందుకు ఇవ్వలేదు?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఆనాడు అప్పుడున్న పరిస్థితులనుబట్టి వచ్చిన అప్లికేషన్స్ బట్టి ఏ తాలూకాకు ఎవరికి ఇచ్చారు, ఏ తాలూకాకు ఎవరికి ఇవ్వలేదు అనేది దీనికి సంబంధించిన ప్రశ్న కాదు. సింద్రి అమ్మోనియాకు కొంతమంది అప్లికేషన్‌లు పెట్టుకొన్నారు. కొన్ని జిల్లాలలో అసలు అప్లికేషన్‌లు పెట్టుకోలేదు. వీరికి ఇవ్వాలి, వీరికి ఇవ్వకూడదు అనే విచక్షణలేకుండా వచ్చిన అప్లికేషన్స్‌కు ఇచ్చినట్లు దీనిలో ఉంది.

శ్రీ బి. రత్నసభాపతి :—కడప జిల్లాలో అమ్మోనియా సల్ఫేటు ఆ ఒక్క మూడు కంపెనీలకు మాత్రమే ఇచ్చారు. గుంటూరు జిల్లాలో అవి ఉన్నాయి, కృష్ణా జిల్లాలో అవి ఉన్నాయి. ఈ మూడు కంపెనీలకు ప్రొప్రయిటరు ఒకరే. కంపెనీని రిజిస్టరు చేయాలంటే ఒకరి పేరుతోనే రిజిస్టరు చేయాలి కాని అన్ని చోట్లా ఒకే పేరుతో చేసుకోటానికి వీలులేదు. The Registration Department will take serious objection to that. Proprietors being the same the companies are being the same in all the three districts. There is only one proprietry for all these three companies and it is a monopoly of one individual. There is a share for the Minister in the whole loot.

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఎడ్రసులు వేరుగా ఉన్నాయని ఒకటికి మూడు సార్లు చెప్పాను.

శ్రీ బి. రత్నసభాపతి :—గుంటూాలోనూ, కడపలోనూ ఎడ్రసు ఒక మాదిరి ఎలా వుంటుంది ?

శ్రీ కాకాని వెంకటరత్నం: —అముగ్గురు మనుష్యులు ఒకరేనని మాకు ఎలా తెలుస్తుంది ?

శ్రీ బి. రత్నసభాపతి :—ప్రొప్రయిటర్స్ పేర్లు చదవండి. సరైన సమాధానం చెప్పకపోతే ఎలా ?

శ్రీ కాకాని వెంకటరత్నం:— నాదగ్గర ఉన్న రికార్డులో అది ఏమీ లేదు.

శ్రీ బి. రత్నసభాపతి :— కడప ఎడ్రసు, గుంటూరు ఎడ్రసు ఒకమాదిరి ఎలా ఉంటాయి ? The same company cannot be registered twice or thrice. The Minister is not giving proper reply, Sir. He is hiding the whole information.

Mr. Speaker :—I think, he has not got the information.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):— మొన్న మంత్రిగారు సమాధానం చెబుతూ అయిదుగురి పేర్లు చదివారు. ఆ పేర్లు దీనిలో లేవు. ఆర్. కె. రావుగారు సర్వోదయ నాయకుడు అనుకొంటాను. వారుకూడా ఈ వ్యాపారంలో భాగస్వాములా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :— రాఘవరెడ్డిగారు సరిగా వినకపోతే ఎలా? నేను నాలుగు పేర్లు చదివాను. ఆ పేర్లు టేబుల్ మీద వున్నాయి.

శ్రీ బి. రత్నసభాపతి :— నా ప్రశ్నకు సమాధానం రాకపోతే నన్నేం చేయమంటారు ?

Sri N. Ramachandra Reddy :—I want to put a supplementary.

Mr. Speaker :—10 or 15 minutes might have been taken on the other day. Now again 15 minutes were over. If still Members want to put supplementaries, whole of the question hour is going for this single question only. That is why, I suggested half-an-hour discussion on this. If at this rate, Members go on asking questions......

Sri B. Ratnasabha Pathi :— He is not giving satisfactory answers, Sir.

Mr. Speaker :—Your question is that you want the names of the proprietors of all these Sowbhagya Companies at Vijayawada, Cuddapah and other places. He says, he does not possess the information at present.

Sri B. Ratnasabhapathi :—He is obviously hiding the whole facts.

Dr. T. V. S. Chalapathi Rao (Vijayawada East) :—On 3rd, you are not present, Sir. The Deputy Speaker asked the Minister to come prepared for today with all the information without giving any scope for want of information as the Minister then was not having full information with him. Now, Mr. Ratnasabhapathi wanted the names of the proprietors of the three companies registered in three places. If that information is not f rthcoming what is the usefulness of postponing the subject for today, Sir.

శ్రీ కాకాని వెంకటరత్నం :— కావలసిన ఇన్ఫర్మేషన్ ఇచ్చాను. సభ్యులు అది చూసుకోకుండా మాట్లాడితే ఎలా ?

Sri B. Ratnasabhapathi :—In three districts, very costly fertilizers were supplied to three companies. ఆ కంపెనీలు మూడు జిల్లాలలో వున్నాయి. ప్రొప్రైటరు ఒకరే. దానిలో ఎక్కువ భాగం వారికే ఇచ్చారు.

Mr Speaker :— You are repeating the same thing.

Sri B. Ratnasabhapathi :—No, Sir. ఇష్యూచేసిన మంత్రిగారు, డైరెక్టరుగారు లైసెన్సు తీసుకొన్నవారు పంచుకొన్నారని నా మనవి. This Minister is hiding it. దానిని మంత్రిగారు దాచిపెడుతున్నారు. దానికి మీరు ప్రొటెక్షన్ ఇస్తున్నారు This is going to have serious consequences, I am telling you, Mr. Speaker Sir, this sort of hiding facts.

Mr. Speaker :—Why do you throw the challenges ? Serious consequences in what manner? The Members in this House have always got the right to bring a censure or bring a vote of no confidence against a Minister or the Government. Do not throw any challenges. That is not proper on the floor of the House.

Sri B. Ratnasabhapathi :—The Minister is refusing to give reply. He has not given me any reply.

Mr. Speaker :—If that is so, your remedy is otherwise. I request you kindly to resume your seat.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి (డోర్నకల్) :—ఆంధ్ర ఏరియాకు 4,616 టన్నులు యిచ్చారు. తెలంగాణ ఏరియాకు, ఆంధ్ర ఏరియాలో కూడ శ్రీకాకుళం మొదలగు జిల్లాలకు చాల తక్కువ యిచ్చినారు. దీనికి కారణం ఏమిటి? This matter has been raised in Warangal Zilla Parishad by some Members. Is the Minister aware of it. That resolution has been passed in the Warangal Zilla Parishad that the strangers who are not from Warangal District were being given the fertilizers and fertilizers never reached Warangal District. That was the specific complaint. In this connection, whether the Minister would consider point of appointing a House Committee to go into these cases ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—వరంగల్ జిల్లాలో వెలూరు ఫర్టిలైజరు కంపెని ఒకటే పేరు ఉన్నమాట యదార్థం. ఇది రెండు సంవత్సరాల నాడు పంపిణీ చేశారు. అది యివ్వాళ ఎందుకు చేశారు. ఏమి చేశారు అంటే యిప్పుడు నేను ఏమి చెప్పడానికి వీలులేనటువంటి విషయాలు గదా ? రికార్డును బట్టి ఉన్న విషయాలు. ఏ జిల్లాకు ఎంతెంత యిచ్చారు అని స్పష్టంగా వారి అడ్రసులతో సహా తమకు యిచ్చాము. టేబిల్‌పైన పెట్టాము సభవారిముందు ఉన్నది. నేను మాత్రము యిప్పుడు దానిని గురించి అది ఎందుకు యిచ్చారు, మిగతా వారికి ఎందుకు యివ్వలేదు అంటే యిప్పుడు ఏమి చెప్పగలను ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—మినిష్టర్స్ వస్తూ ఉంటారు, పోతూ ఉంటారు. We protest to this answer, Sir. I requested the Minister whether he will think of appointing a House Committee to go into these aspects. Will the Minister kindly answer to this question ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—మా రికార్డులో ఉన్నంత వరకు ఒక్కటి కూడ దాయకుండా ఉన్నటువంటివన్నీ సభవారి ముందు టేబిల్‌పైన ఉంచ

బడినాయి. వివరాలన్నీ కంప్లీట్‌గా యిచ్చాము. అడ్రసులు ఉన్నాయి చెప్తున్నాము. అంతకన్న చెప్పలేను.

Sri N. Ramachandra Reddy :—I want to know from the Chair, Sir, whether it is not proper to appoint a House Committee in this respect.

Mr. Speaker :—I am not aware of any cases where House Committees were appointed to enquire into certain cases. But I want to know if there is any possibility of doing so. Let us consider about it. If there are any serious irregularities and if the Member alleges bagainst a Minister or against a number of Ministers then the question arises. We know some cases where judicial commissions have been appointed but not the House Committees to enquire into such allegations. I am not aware of it and I would like to be enlightened on that point.

Sri N Ramachandra Reddy : - Self respect of the House is involved and serious allegations were levelled by Mr. Ratnasabhapathi. Is it not proper to have a House Committee ? This House is competent to appoint a House Committee.

Mr. Speaker :—I would like to be enlightened about that. If there is any precedents. please let me know.

శ్రీ కె. ప్రభాకరరావు : — మీరు యిప్పుడు ఒక అబ్జర్వేషన్ చేశారు. లోగడ కూడ అటువంటి అబ్జర్వేషన్ చేశారు. చాల సీరియస్. పాయింట్ ఆఫ్ ఆర్డరు రెయిజ్ అవుతుంది. అసలు ఈ క్వశ్చన్ అవర్ ఎందుకు. Question hour అనేది for eliciting the information. మనకు కొన్ని అభిప్రాయాలు ఉంటే వాటిని ప్రశ్నల ద్వారా మంత్రులకు తెలియపరుస్తాము. దానికి సరైనటువంటి సమాధానాలు రావాలి. గుంటూరు విషయం నేను అడుగుతూ ఉంటే చిత్తూరు విషయం వారు చెప్పారు అనుకోండి, అది సరిపోయిందని తమరు అనినా మేము అభిప్రాయపడి కూర్చున్నా .... .... ....

మిష్టర్ స్పీకర్ :— నేను సరిపోయిందని ఎక్కడైనా చెప్పానా ?

శ్రీ కె. ప్రభాకరరావు :— ఇప్పుడు తమరు అన్నారు. మీ సాటిస్‌ఫాక్షన్ సంబంధం లేదు, వారు అన్సర్ సరిగా చెప్పినా చెప్పకపోయినా మీరు సాటిస్‌ఫై కాకపోతే, సెన్సార్ మోషన్ తప్ప.

Mr. Speaker :—Don't mis-understand me. What I said was when you are not satisfied with the answers given by the Ministers .. .. the next question that arises is that kind of remedy that has got to be given.

శ్రీ కె. ప్రభాకరరావు :— నేను అడుగుతున్నాను. తమకు సంతృప్తికరంగా యున్నదా ? మొన్నను వచ్చినది యిదే విషయం. వచ్చినప్పుడు పూర్తి ఆన్సర్స్ తెచ్చుకోడానికి మూడు రోజులు టైమ్ అడిగారు. ఈ మూడు కంపెనీల తాలూకు ప్రొప్రయిటర్ ఎవరు అనేది సింప్లెస్ట్ ఆనర్. అది కూడ వారు వా దగ్గర లేదంటే శాటిస్‌ఫాక్షన్ కాకపోతే సెన్సార్ మోషన్ తెచ్చుకోమంటే

ఏమి చేయగలము. ఇవ్వాళ కాదు. మొన్నకూడ ఇట్లాగే ప్రాజెక్ట్సుకు సంబంధించి యింటర్ నేషనల్ అసిస్టెన్స్ గురించి అడిగితే, యాక్చువల్‌గా మన ప్రభుత్వం ఎంత కోరింది అనేది చాల సింపుల్ క్వశ్చన్. వేసిన మొదటి ప్రశ్నలోనే యున్నది. దానికి సమాధానంలేదు. ప్రతిరోజు చూస్తున్నాము. అడిగే ప్రశ్న ఒకటి, మంత్రులు చెప్పే సమాధానం ఒకటి, హరికథా కాలక్షేపం లాగ యున్నది గాని అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పడం అనేది లేకుండా పోయింది. దానిని గురించి ప్రొటెక్షన్ స్పీకర్‌గారి దగ్గర నుంచి రావాలి. The Speaker must pin down the Minister to give correct answer and relevent answer.

మిస్టర్ స్పీకర్ :—హరిదాసు మంచివాడు అయితే, భక్తుడు కూడ మంచి భక్తితో వింటూ ఉంటే ఫరవాలేదు. హరిదాసు అటువంటి వాడే, భక్తుడుకూడ అటువంటివాడే అయితే యింక హరికథా కాలక్షేపం ఏ విధంగా ఉంటుందో ఊహించుకోవచ్చు.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—67-68 సంవత్సరంలో మంత్రి గారు యిచ్చిన కాగితాన్ని బట్టి 5 వేల టన్నులు రాష్ట్రం అంతట యిస్తే మొత్తం నాలుగు వేల టన్నులు ఒక తూర్పు గోదావరి జిల్లాలోనే యివ్వడానికి దానికి ఏమైనా రీజనింగ్ యున్నదా? ఇది ఏ కారణం వల్ల జరిగింది?

శ్రీ కాకాని వెంకటరత్నం :— నలుగురు దరఖాస్తు చేసినప్పుడు ఆ నలుగురికి యిచ్చారు. అందులో తూర్పు గోదావరి జిల్లాలో ముగ్గురు ఉన్నారనేది టేబిల్‌పైన ఉన్న రిపోర్టులోనే యున్నది.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :—మొన్న ఈ యిన్‌స్టిట్యూషన్స్ అన్నీ బోగస్ ఏమీ లేవు అని మంత్రిగారి దృష్టికి తెచ్చారు. ఇవి ఉన్నాయా, లేవా అని దర్యాప్తు జరిపారా? ఉన్నాయా?

శ్రీ కాకాని వెంకటరత్నం : — ఉన్నట్లుగా మీ దగ్గర రికార్డులో యున్నది. దానినిబట్టి మీరు చూసుకోండి. ఆవేళ రికార్డు తీసుకువచ్చి యిస్తాను అన్నాను. అది తమ ముందు బల్లమీద పెట్టాను

Sri T. V. S. Chalapathi Rao :—With regard to House Committee, I would like to enlighten you, Sir. I do not know whether there were any instances where House Committees were appointed for the purposes of enquiring into a matter arising during the question hour. But as you know better than me that there are many instances where House Committees were appointed to enquire into cetain matters of public importance. Whether there are any precedents are not, why not this Assembly itself create a precedent by agreeing for the appointment of a House Committee to enquire into these cases in detail?

Mr. Speaker :—I will consider it.

EXPENDITURE IN RAYALASEEMA DURING THIRD PLAN

321—

*66 (1796) Q.—Sarvasri D Venkatesam (Kuppam), Ch. Vengaiah (Markur) and B. Venkata Reddy :— Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) what is the percentage of expenditure made in Rayalaseema Region towards the allotment made in the Third Plan ;

(b) what is the total amount allotted to that Region ;

(c) is it not poor expenditure when compared to other Regions; and

(d) the reasons for not spending the allotment ?

The Deputy Chief Minister (Sri J. V. Narsinga Rao) : – (a) It is not possible to collect the plan amounts spent in Rayalaseema area in the Third Plan period. because, the accounts are maintained by the Accountant General only according to the Heads of Accounts prescribed by the Auditor General and not regionwise.

(b) No separate allotment as such was made to Rayalaseema region. The amounts were included in the provision made for Andhra region.

(c) & (d) Does not arise.

శ్రీ డి. వెంకటేశం :—మంత్రిగారి సమాధానంలో—"No separate allotment was made originally" అన్నారు. కాని, శ్రీబాగ్ ప్యాక్ట్ సందర్భంలో కూడా separate allotment లేకపోయినప్పటికీ కూడా "For the development of Rayalaseema, sufficient funds will be given" అని అన్నారు. అది గమనించలేదు. ప్రత్యేకంగా రీజియన్ వారీగా ఎంత ఖర్చు పెట్టారు అని అడిగితే-ఆ వివరాలు లేవు అంటున్నారు. Third planలో ఎంత ఖర్చు పెట్టారు ? అని అడిగితే ఆ వివరం లేదు అంటున్నారు. అలాంటప్పుడు ఏ బేసిస్‌పైన యీ allotments చేస్తున్నారు ?

Sri J. V. Narasinga Rao :—At present, we have already indicated that out of the total plan of Rs. 77.39 crores, 14 must be spent in Rayalaseema. That is the information, Sir.

శ్రీ పి. సుబ్బయ్య :—ఇది చాలా విచిత్రంగా వున్నది, రీజియన్‌వైజ్‌గా ఎంత ఖర్చు పెట్టారు ? అని అడిగితే—మా వద్ద ఫిగర్స్ లేవు అని చెప్పడం—న్యాయమేనా ? అసలు రాయలసీమకు ఖర్చు పెడుతున్నది చాలా తక్కువ, ఖర్చు పెడుతున్నది కూడా జనాభా బేసిస్ పైనగాని, బాక్‌వర్డ్‌నెస్ బేసిస్ పైన ఎకరేజ్ బేసిస్‌పైన గాని—అసలు ఏ బేసిస్‌నూ తీసుకోవడం లేదని, రాయలసీమకు రావలసినది రావడం లేదని మా వాదన. అటువంటప్పుడు ఫిగర్స్ లేవంటే ఎట్లా?

శ్రీ జె. వి నరసింగరావు :—అన్ని రంగాలలోనూ ఆ విధంగానే వున్నదని భావించేవారిలో నేనొకణ్ణి కాదు. విద్యుచ్ఛక్తి తీసుకోండి ఈ—మార్చి ఆఖరికి—

సర్కార్ ఏరియాలో 2½ 2 అయితే, రాయలసీమలో 3రెట్లు మించి పోయింది. ఈ విధంగానే యిర్రిగేషన్ ప్రాజెక్ట్సుగాని, యితరత్రా తీసుకోవలసిన కార్యక్రమాలకు సంబంధించి—యిప్పుడు రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డు సక్రమంగా ఆలోచించి ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే ఆ కార్యక్రమాలన్నీ తీసుకోవచ్చు.

శ్రీ నాగిరెడ్డి :—కడప జిల్లాలో మైనర్ యిర్రిగేషన్ పనులకు నామమాత్రంగా కొంత grant యిచ్చారు. ఫిబ్రవరిలోనే ఆ grant అయిపోయింది. ఈ విషయమై నేను మైనర్ యిర్రిగేషన్ మంత్రిగారికి, ఆర్థిక మంత్రిగారికి చెప్పాను. కడప జిల్లాను ఎందుకింత నిర్లక్ష్యం చేస్తున్నారు?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఇది ఉప ప్రశ్నగా ఉద్భవించదు. ప్రత్యేక ప్రశ్న. మైనర్ యిర్రిగేషన్ మంత్రిగారికి వేస్తే జవాబు వస్తుంది

Sri G. Siviah (Puttur) :—May I know whether the Hon'ble Minister is aware that he can very easily get all the figures from the District Treasury Officer as this pertains to the Third Plan, Sir ?

Sri J. V. Narasinga Rao :—Inspite of my efforts, I could not, Sir, because, payments are also made by Centre. As we are not maintaining the accounts separately, it is difficult for us to have the accounts.

Sri G. Siviah :—Under the rules, all the District Treasuries have to maintain accounts Perhaps the Ministers may not know about it Kindly try again and get the figures from the District Treasuries.

Sri J. V. Narasinga Rao :—I can give you figures as to how much was spent through District Treasuries if you put a separate question.

శ్రీ సి హెచ్. వెంగయ్య :— ప్రశ్నలో 'ఎ' కి, 'బి' కి మా వద్ద వివరాలు లేవు; మేము లెక్కలు తేల్చలేదు అంటున్నారు. అసలు రాయలసీమ రీజియన్‌ను ప్రభుత్వం గుర్తించిందా? అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. తెలంగాణ రీజియన్ అనేసరికి సులభంగా లెక్కలు తేల్చుతున్నారు. ఈ ప్రశ్న పంపించి రెండు మాసాలు అయినప్పటికీ—మావద్ద వివరాలు లేవు అని అంటే — అసలు ప్రభుత్వం రాయలసీమ రీజియన్‌ను గుర్తించిందా? దయచేసి యీ ప్రశ్నకు సమాధానం చెప్పండి.

శ్రీ జె. వి. నరసింగరావు :—రాయలసీమను రత్నాలసీమగా చేయాలనే యీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. మూడు, నాలుగు దినాలలో సమావేశం జరుగనున్నది. వారి సలహాల ప్రకారం ప్రణాళికలో కొంత డబ్బు ప్రత్యేకంగా కేటాయించాలని వున్నది. ఈ సంవత్సరం ప్రత్యేకంగా 14 కోట్లు ఖర్చు పెట్టాలని వున్నది

మిస్టర్ స్పీకర్ :—రాయలసీమను రత్నాలసీమగా చేయడానికి గతంలో ఏమైనా చేశారా? అని వారు అడుగుతున్నారు.

శ్రీ డి. వెంకటేశం :—మంత్రిగారి సమాధానంలో — 77 కోట్లలో, 14.5 కోట్లు యీ సంవత్సరం plan proportionలో చూపించాము అన్నారు. ఏ ప్రపోర్షన ప్రకారం రాయలసీమలో ప్రభుత్వం ఖర్చుపెడుతున్నది ? At what proportion they have arrived at this figure of Rs. 14.5 crores? According to the proportion, if it comes more than this, is the Government prepared to give surplus amount that is due to Rayalaseema ?

Sri J. V. Narasinga Rao :—We are anxious to give more than the proportion.

శ్రీ పి. సుబ్బయ్య :—మంత్రిగారి మాటలలో మాత్రం రత్నాలు కురిపించారు. కాని, వాస్తవంమాత్రం దానికి వ్యతిరేకంగా వున్నది. అసలు మూడవ ప్రణాళికలో రాయలసీమకు రావలసిన డబ్బు వెచ్చించారా ? ఆ వివరాలు మాకు యిస్తారా ? నేను చెబుతున్నాను — మైనర్ యిర్రిగేషన్‌పైన మాకు మూడుకోట్లు చిల్లర రావలసివుంటే దానిని మీరు ఖర్చుపెట్టలేదు. Itemwise గా మూడవ ప్రణాళికలో ఎంత ఖర్చు పెట్టారో ఆ వివరాలు మాకు యివ్వగలరా ?

శ్రీ. జె. వి. నరసింగరావు :—బోర్డులో యీ విషయాలన్ని ఆలోచించడానికి అవకాశం వుంటుంది మైనర్ యిర్రిగేషన్‌కి సంబంధించి ఆ బోగట్టా అంతా తెప్పించవలసి వుంటుంది. ఇప్పుడిదంతా చెప్పడం ఎట్లా సాధ్యం.

Mr. Speaker :—The question is very clear. What is the percentage of expenditure in Rayalaseema Region towards the allotment ?

Sri J. V. Narasinga Rao ;—I have answered that. It is not possible to say correctly at this stage because the accounts are not maintained by us separately. I could not get the specific figure

Mr. Speaker :—Works you have taken up during Third Plan period in Rayalaseema. Allotments and expenditure during that period i.e. howmuch actually how have spent in Rayalaseema during that period and how much expenditure you are likely to incur, etc. you give.

Sri J. V. Narasinga Rao :—I will get that information.

Mr. Speaker :—Please get that information and furnish the same within a fortnight.

Sri J. V. Narasinga Rao :—I will get that information and furnish, Sir.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—15 రోజులు అని bogus గా చెప్పడం కాకుండా ఒక date fix చేయాలి. On such and such date, the information must be placed on the table of the House ; and then the Members will have an opportunity to speak.

Mr. Speaker :—Within fifteen days. The information will be placed on the table of the House not later than 20th March and before 20th March, 1970.

శ్రీ ప్రగడ కోటయ్య: — ఆ information తో బాటుగా మరికొంత information కూడా పెడితే మేము ఏదయినా అడగడానికి అవకాశం వుంటుంది. Expenditure side అల్లా వుంచి, అసలు plan provisions కు క్రైటీరియా ఏమిటి? Government of India fix చేసిన క్రైటీరియా ఏమిటి? State లోని backwardness ను, population ను, drought ను, economic conditions ను వీటిని దృష్టిలో పెట్టుకుని distribute చేస్తున్నారా, లేదా, ఆ information కూడా కావాలి.

### FAMINE AFFECTED AREAS IN THE STATE

322—

*100 (2229) Q.—Sri N. Raghava Reddy :—Will the hon. Deputy Chief Minister be pleased to state :

(a) whether the particulars of the areas in the State which are declared as frequent famine affected areas by the Government will be placed on the table of the House ;

(b) what are the hard-core, soft-core and chronic areas therein ;

(c) the basis of the said classification;

(d) the nature of relief which the Government contemplate to render to each kind of areas under the said classification for the purpose of averting famine ; and

(e) the nature of practical measures taken for the permanent eradication of famine ?

Sri J. V. Narasinga Rao:—(a) & (b) Government have not declared any areas in the State frequent famine affected areas. However, Government have identified 74 Taluks in the State as chronically drought affected and have also delineated 33 Taluks out of them as the hard-core. A list of the chronically drought affected Taluks indicating the hard-core areas is placed on the Table of the House. There are no such classifications as soft-core or chronic areas.

(c) (i) As 30" Annual rainfall is the minimum required for sustenance of dry crops, all Taluks which had an annual average deficit of rainfall of 3" and more from this minimum for 10 years or an average deficit of 7" and more for 7 years between 1942-62 were considered for inclusion in the list of chronically drought affected areas.

(ii) Taluks which have an average annual deficit rainfall of 7.5" or more from the minimum of 30" for 8 years, between 1942-62 were delineated as 'hard-core' areas.

(d) It is proposed to make some special provision in the Plan for the development of these areas.

(e) The following measures were taken by the Government.

(i) With the assistance of the Central Government a pilot plan costing Rs. 30.31 lakhs covering Minor Irrigation and Soil Conservation scheme was sanctioned in 1968-69 for Anantapur district

alone, since only in that district all the Taluks have been identified as hard-core areas. Since Government of India sanction only a pilot scheme on an experimental basis, it was confined only to Anantapur district since in that district, all the taluks were hard-core taluks.

(ii) Heads of Departments were instructed to give special attention to the development of chronically drought affected areas in the annual Plan 1969-70 and to make as such provision as possible for such schemes from out of their departmental allocations in the Plan.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE IN CONNECTION WITH THE ANSWER TO

L. A. Q. No. 2229 (Starred) (* 322).

List of Chronically Drought Affected Taluks in Andhra Pradesh:

| Sl. No. | District/ Taluk | Sl. No. | District/ Taluk |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | ANANTAPUR | | |
| 1 | Anantapur* | 7 | Madakasira* |
| 2 | Tadpatri* | 8 | Hindupur* |
| 3 | Dharmavaram* | 9 | Kadiri* |
| 4 | Kalyandurg* | 10 | Gooty* |
| 5 | Rayadurg* | 11 | Uravakonda* |
| 6 | Penukonda* | | |
| 2. | CHITTOOR | | |
| 12 | Chittoor* | 16 | Punganur |
| 13 | Chandragiri | 17 | Palmaneer* |
| 14 | Madanapalli* | 18 | Kuppam |
| 15 | Voyalpad* | 19 | Puttur |
| 3. | CUDDAPAH | | |
| 20 | Cuddapah | 24 | Badvel* |
| 21 | Kamalapuram | 25 | Jammalamadugu |
| 22 | Rayachoti | 26 | Proddatur* |
| 23 | Rajampet* | 27 | Pulivendla |
| 4. | KURNOOL | | |
| 28 | Markapur | 35 | Koilkuntla* |
| 29 | Kurnool* | 36 | Banganapalli* |
| 30 | Dhone* | 37 | Arlagadda |
| 31 | Nandikotkur | 38 | Giddalore |
| 32 | Adoni* | 39 | Atmakur |
| 33 | Aluru* | 40 | Nandyal |
| 34 | Pattikonda | | |
| 5. | NELLORE | | |
| 41 | Udayagiri | 45 | Darsi* |
| 42 | Kandukur* | 46 | Atmakur* |
| 43 | Kanigiri | 47 | Kavali |
| 44 | Podili* | | |

| (1) | (2) | (1) | (2) |
|---|---|---|---|
| 6. GUNTUR | | | |
| 48 | Ongole | 50 | Vinukonda |
| 49 | Sattanapalli | 51 | Palnadu |
| 7. HYDERABAD | | | |
| 52 | Hyderabad (West) | 54 | Hyderabad (East) |
| 53 | Ibrahimpatnam | 55 | Chevella* (Shabad) |
| 8. MAHABUBNAGAR | | | |
| 56 | Kalwakurthy* | 61 | Shadnagar |
| 57 | Nagarkurnool | 62 | Achampet |
| 58 | Wanaparthi | 63 | Kollapur |
| 59 | Alampur | 64 | Gadwal |
| 60 | Makthal* | 65 | Atmakur |
| 9. NALGONDA | | | |
| 66 | Suryapet | 70 | Miryalguda |
| 67 | Bhongir | 71 | Ramannapet* |
| 68 | Huzurnagar | 72 | Nalgonda |
| 69 | Deverkonda | | |
| 10. WARANGAL | | | |
| 73. | Jangaon* | | |
| 11. MEDAK | | | |
| 74 | Narayankhed | | |

* These taluks represent ' hard-core '.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— 33 హార్డుకోర్ అని చెప్పారు. నివారణ చర్యలు ఏమిటంటే మామూలుగా చేసేది చేస్తున్నామన్నట్లుగా చెప్పారు. గవర్నమెంటు ఒక స్పెషల్ డ్రైవ్ తీసుకొని చేయదలచుకున్నది ఏమిటి? దీని కోసం పథకం రూపొందించి, కావలసిన మెటీరియల్ సప్లయి చేస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—పథకం తయారుచేసి యీ కార్యక్రమం చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము. క్రమేణా యీ కార్యక్రమమంతా జరుపుకోవచ్చు.

శ్రీ వెంకటరెడ్డి :— ఈ మధ్య ఒంగోలు జిల్లా బిల్లు కూడా యిక్కడ పాసయింది. ఈ హార్డుకోరు లిస్టులో ఒంగోలు జిల్లా అసలు చేయకపోవడానికి కారణం ఏమిటి ?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఒంగోలు జిల్లాలో దర్శి, పొదిలి, కందుకూరు యీ మూడు తాలూకాలూ ఉన్నాయి. ఇవి ఒంగోలు జిల్లాలోని తాలూకాలేగాని, యీ లిస్టు వచ్చేటప్పటికి యీ జిల్లా ఏర్పడలేదు కాబట్టి యిట్లా వేయకపోవడం జరిగింది.

శ్రీ టి. పాపారావు (నరసన్నపేట) :—శ్రీకాకుళం జిల్లాలో వెనుకబడిన తాలూకాలు—చీపురుపల్లి, టెక్కలి మున్నగువాటిని ఎందుకు చేర్చలేదు ?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఇంతకుముందు నేను చెప్పిన కొలతబద్ద ప్రకారం చూస్తే అవి రావేరు.

శ్రీ కె. గోవిందరావు .— వారి కొలతబద్ద ప్రకారం విశాఖపట్టణం జిల్లాలో ఒక్కటి కూడా రాలేదు. అసలు ఆ కొలతబద్ద సరిగా నిర్ణయించారో లేదో చూస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—గౌరవసభ్యులు ఏవైనా మంచి సూచనలు వుంటే యివ్వవచ్చు. ఇందులో హార్డు లైను అనేదేమీ లేదు. ఇది నిర్ణయం అయిన తరువాత కూడా 1942-1962 సంవత్సరాలమధ్య ఏడు సంవత్సరాలలో 7 అంగుళాలు, లేక అంతకంటే తక్కువ కొరత రెయిన్‌ఫాల్ వున్నవాటిని కూడా చేర్చుకున్నాము. సభ్యులు మంచి సలహాలుంటే చెప్పవచ్చు.

శ్రీ ఆర్. మహానంద :— క్రానికల్లీ డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో అనంతపురం చెప్పారు. మొత్తం రాష్ట్రంలో మిగతా క్రానికల్లీ ఎఫెక్టెడ్ తాలూకాలకు సంబంధించి కరువు పోగొట్టడానికి ప్లానులు వేస్తారా ? తర్వాత. వీటన్నిటికీ ఫామిన్ కోడ్ అంటున్నారు. అది పూర్వం ఎప్పుడో తయారు చేసినటువంటిది, దానిని మారిస్తే కొంత ఉపయోగం ఉంటుంది. దానిని మార్చ డానికి ఆలోచన ఉన్నదా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—భోగట్టా కోసం ప్రయత్నం చేస్తున్నాము. గౌండు వాటర్ కోసం స్పెషలు ఆఫీసరును వేసి విషయాలన్నీ పరిశీలన చేయిస్తున్నాము. భోగట్టా అంతా వచ్చిన తరువాత ఎంత డబ్బు వుంటుందో, ఎంత అవకాశం వుంటుందో అంతా అభివృద్ధి కార్యక్రమాలు ఆరంభించ బడతాయి.

శ్రీ జి. తిమ్మారెడ్డి (ఆళ్ళగడ్డ) :—కొలతబద్ద పెట్టాము, దాని ప్రకారం కొన్ని తాలూకాలు రాలేదు అంటున్నారు. నిజంగా డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్ యిందులోకి రావాలంటే ఆ కొలతబద్దను మారుస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—30 అంగుళాల యాన్యువల్ రెయిన్‌ఫాల్, మూడు అంగుళాలు తక్కువ వున్నచోట పది సంవత్సరాలలో యీ విధంగా వున్న ప్రదేశాలలో deficit of 7I' or more for 7 years between '42 and' 62. ఉన్నవి.

శ్రీ జి. సుబ్బరామిరెడ్డి (కాళహస్తి) :—డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్, క్రానికల్లీ ఎఫెక్టెడ్ ఏరియాస్ అంటే ఇవి ఏ విధంగా నిర్ణయించారు ?

శ్రీ జె. వి. నరసింగరావు :—మనం ఏదైనా ఒక పద్ధతి తీసుకొని చేయాలి. ఇప్పుడు తీసుకున్న పద్ధతి ప్రకారం యివి వచ్చాయి. ఈ పద్ధతి మార్చాలంటే గౌరవసభ్యులు తగు సలహాలిస్తే ఆలోచించవచ్చు.

శ్రీ డి. వెంకటేశం :— కొలతబద్ద ప్రకారం హార్డుకోర్, క్రానికల్లీ డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్ అని పెట్టారు. నెల్లూరు జిల్లాలో కందుకూరు, చిత్తూరులో మదనపల్లి, వాయిల్పాడు—యివన్నీ హార్డుకోర్ అనడంలో ఉద్దేశం అక్కడ మంత్రులున్నారనా? వీరు యిట్లా నిర్ణయించడంలో వున్న క్రైటీరియా సరైనది కాదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం దీనిని గురించి ప్రత్యేకంగా చర్య తీసుకుంటుందా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—సాంకేతిక దృష్ట్యా పరిశీలన జరపబడింది. ఇందులో రాజకీయాలకు ఏమీ తావులేదు. సాంకేతికంగా చేసినదాంట్లో పొరపాటు కనబడింది, వర్షపాతం హెచ్చు తగ్గులు వున్నాయంటే. సభ్యులు కూడా భోగట్టా చెబితే సవరణలు కూడా చేయడానికి ఆలోచించవచ్చు.

శ్రీ డి. వెంకటేశం :—కందుకూరు హార్డుకోర్ అన్నారు. చిత్తూరులో చంద్రగిరి వగైరాలు హార్డుకోర్ అని పెట్టి మెట్ట తాలూకాలను డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌గా పెట్టడంవల్ల అన్యాయం జరిగింది. దీనిని గుర్తించి ప్రత్యేకంగా ఆలోచిస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :— రికార్డులో వున్న ప్రకారం యిది జరపబడింది. అది తప్పు అయితే దానిని గురించి ప్రభుత్వ దృష్టికి తెస్తే, చూచి, అవసరమైతే తప్పకుండా సవరణ చేసుకోవచ్చు.

(Many Members rose)

Mr. Speaker :— I have got only 12 minutes more. I have still got 18 questions in the list. Now another 12 members want to put supplementaries. How is it possible for me to allow everybody.

Sri G. Sivaiah :— This is more important, Sir.

Mr. Speaker :— You must also realise. I have absolutely no objection. If you want to put supplementaries on this question only. You don't want other questions to be answered.

(Laughter).

How is that possible, tell me. I felt it really an important question. That is why I have allowed half a dozen supplementaries.

శ్రీ జి. శివయ్య :—గత 200 సంవత్సరాలనుంచి యావరేజిన నాలుగు సంవత్సరాల కొకసారి ఫామిన్ వచ్చే ప్రాంతంలో 1876 లో పది లక్షల మంది చనిపోయిన రాయలసీమలో, యీ ప్రభుత్వం వచ్చిన తరువాత రెండు సంవత్సరాలకొకసారి ఫామిన్ వచ్చే యీ ప్రాంతాన్ని ఏ క్లాసిఫికేషను క్రింద తీసుకుంటున్నారు ?

శ్రీ జె. వి. నరసింగరావు :—అదే మనవి చేశాను. క్రానికల్లీ డ్రాట్ ఎఫెక్టెడ్ ప్రాంతాలు యీ జిల్లాలలో వున్నాయని మనవి చేశాను. వీటిలో వున్న హార్డుకోర్ తాలూకాలుకూడా చెప్పాను.

శ్రీ ఎం. వెంకటనారాయణ (ఏలూరు) : — వారు టేబిల్ మీద పెట్టిన దాని ప్రకారం చూస్తే శ్రీకాకుళం జిల్లా నుంచి మొత్తం సర్కారు జిల్లాలన్నిటిలోనూ కూడ డ్రాట్ ఎఫెక్టెడ్ తాలూకాలు చాలా ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో చింతలపూడి, కొవ్వూరు తాలూకాలవంటివాటిని యిందులో యింక్లూడ్ చేయలేదు. ముఖ్యంగా సర్కారు జిల్లాలకు అన్యాయం జరిగింది. అసలు హార్డుషిప్ అనేది ఏ ప్రాతిపదికపై ఏర్పాటు చేస్తారు?

శ్రీ జె. వి. నరసింగరావు :— మేము వ్యయము చేసిన పద్ధతి ప్రకారం — బహు బాధ పడేవారికి ముందు రిలీఫ్ కావాలని — అందరికీ సమానమైన అవకాశాలు కల్పించడమే ధ్యేయం.

శ్రీ కె. కృష్ణమూర్తి (పాతపట్నం) : — ఇందులో శ్రీకాకుళం జిల్లాలో రెండు తాలూకాలు ఉన్నాయి విశాఖపట్టణం. శ్రీకాకుళం జిల్లాలలో గాలివానలు వచ్చి, కరువుతో బాధలు పడుతుంటే, అక్కడ కరువు లేదన్నట్లుగా చెప్పడంవల్ల చాలా అన్యాయం జరుగుతోంది. అసలు దీనిని ఏ బేసిస్ మీద చేశారు? అన్యాయం జరిగింది కాబట్టి పునఃపరిశీలన చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :— వారి సలహాలు ఏమైనా వుంటే ప్రభుత్వ దృష్టికి తీసుకురావచ్చు. ఇతరచోట్ల కూడా డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో కార్యక్రమాలు జరపబడుతున్నాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : — వర్షాధారం బట్టి లెక్క కడుతున్నాము అంటున్నారు

మిస్టర్ స్పీకర్ :— ఇంకా చాలా చెప్పారు. అది ఒక్కటే కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— రైన్ ఫాల్ గేజెస్ తాలూకా హెడ్ క్వార్టర్సులో మాత్రం ఉన్నాయి రైన్ ఫాల్ ఎగుగని పల్లె ప్రాంతాలు ఒక్కొక్క తాలూకాలో ఉన్నాయి. ప్రతి ఫిర్కాకు రైన్ గేజెస్ పెట్టడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు : — ప్రతి తాలూకాలో ఒక్కటి ఇప్పుడే ఉంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అది మాకు తెలుసు. ప్రతి ఫిర్కాలోను — తెలంగాణాలో గిర్దా అంటారట — పెడితే తాలూకా మొత్తం ఏ పరిస్థితిలో ఉందో అర్థం చేసుకోడానికి వీలుంటుంది.

శ్రీ జె. వి. నరసింగరావు :— తప్పకుండా ఆలోచిస్తాము.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్నం-2) : — శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలు కరువు ప్రాంతాలని ప్రభుత్వం చెబుతూ మూడు నాలుగు సంవత్సరాలుగా శిస్తు రిమిషను ఇస్తూ ఇందులో వేయలేదంటే మా జిల్లాలకు ప్రభుత్వం లేదని అనుకోవాలా? అధ్యక్షుల వారిని ప్రత్యేకంగా అడిగేది మరొకటి — మేము వెనుక బెంచీలలో ఉన్నాం. ఎప్పుడూ ముందు బెంచీలలో ఉన్న వారికే

అవకాశం దొరికి మా లాంటి వారికి అవకాశం దొరకకుండా పోతున్నది. ఎలవన్నుల కోసం ఇక్కడకు రమ్మంటారా? లేక ప్రజల విషయాలు చెప్పడానికి రావాలంటారా? తమరు చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఈ విధంగా సభ్యులందరూ కంప్లయిన్ చేస్తే ఎట్లా? అందరూ సహకరిస్తే తప్ప స్పీకరు ఒక్కడూ ఏమీ చేయగలిగేది లేదని చెబుతున్నాను. ఉండాలంటే ఉంటాను. లేకపోతే పోతాను అని కూడా చెప్పాను. దయచేసి ఇటువంటి అభిప్రాయంతో ఉండవలసిన పని లేదు. సాధ్యమైనంతవరకు మీ అందరి సహకారంతో అందరికి అవకాశం ఇవ్వాలనే నా అభిప్రాయం. మీకు ఇదివరకు అవకాశం ఇవ్వలేదు కాబట్టి పిలిచాను. సుబ్బయ్యగారికి నాలుగైదు సార్లు అవకాశం ఇచ్చినా మాకు అవకాశం ఇవ్వలేదు అంటూంటారు. వారు మీ పార్టీ వారే అనుకుంటాను. ఈ విధంగా ఆరోపణలు చేస్తే స్పీకరు ఏమి చేయాలో నాకు తెలియడం లేదు. ఏమైనా గైడ్ లైన్స్ చెబితే బాగుంటుంది. స్పీకరుపై ఆరోపణలు చేయడం చాలా సులభం. గంటల తరబడి ప్రశ్నలు నడుస్తుంటాయి. గంటల తరబడి జీరో అవర్ పోతుంది. డిస్కషనుకు ఒక గంటే మిగులుతున్నది. ప్రతి సభ్యునికి మాట్లాడడానికి అవకాశం కావాలంటారు. ఎట్లా సాధ్యపడుతుందో చెప్పండి. ఆరోపణలు చేయడం సులభం.

శ్రీ పి. సన్యాసిరావు :—మా ప్రత్యేక విజ్ఞప్తి ఏమిటంటే — మేము వెనుక బెంచీలలో ఉన్నాం. ముందు మీకు కనబడుతుంది. అవసరం ఉండడం వల్లనే చేతులు ఎత్తుతున్నాము. మీరు చేస్తున్న పద్ధతులలో మాకు ఒక అన్యాయం జరుగుతోంది. నా లాంటి వారు ఐదు సార్లు చేయి ఎత్తినా—

మిస్టర్ స్పీకర్ :—అస్తమానం అందరికి అవకాశం ఇవ్వాలనే నా అభిప్రాయం. కాని అస్తమానం అందరికి అవకాశం దొరకదు.

### R.W.S. SCHEMES IN SRIKAKULAM DISTRICT

323—

* 76 (1817) Q.—Sri T. Papa Rao :—Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) the number of Rural Water Supply Schemes that are under contemplation of Government in Srikakulam District ;

(b) the stage at which the Amadalavalasa Rural Water Supply Scheme stands at present ; and

(c) the estimated cost of the scheme and when the work will be taken up ?

The Minister for Panchayat Raj :—(a) 17 Protected Water Supply Schemes in Srikakulam district are under contemplation of the Government.

(b) Detailed plans and estimates were prepared for Amadalavalasa Protected Water Supply Scheme.

(c) Piped Water Supply Scheme, Amudalavalasa is likely to be taken up during the IV Five-Year Plan period. The estimated cost of the Scheme is Rs. 8.72 lakhs.

శ్రీ టి. పాపారావు:—17 స్కీములు అన్నారు. దయచేసి ఆ స్కీము లేవో చెబుతారా ?

శ్రీ టి. రామస్వామి:—శెక్కలి-ఎగ్జిక్యూషనులో ఉంది తక్కినవి పలాన, చీపురుపల్లి, అముదాలవలస, ఇచ్ఛాపురం, శంబవరం, రోరె, కళింగపట్నం, పొందూరు, ఇటికపాక, రామభద్రపురం, పాలకొండ, రాజాం, సోంపేట, బారువ.

Mr. Speaker :—Answers to other questions are placed on the Table of the House except 325, 329, 332, 335 and 337.

శ్రీ కె. రామనాథం:—ప్రతి రోజూ మూడు నాలుగు ప్రశ్నలు మాత్రం అవుతున్నాయి. మిగతావి పోతున్నాయి. మెంబర్సు రిస్ట్రిక్టు చేసుకోవటం కష్టం అవుతున్నది. తమరే రిస్ట్రిక్ట్ చేస్తే బాగుంటుంది. ప్రతి రోజు ఇట్లాగే అవుతున్నది.

మిస్టర్ స్పీకర్ :—సభ్యులు ప్రశ్నలను పంపారంటే జవాబు రావాలనే పంపుతారు కదా. లిస్టులో వేసిన తరువాత ప్రశ్నకు జవాబు రాకపోతే ఎట్లా ఉంటుంది. That is why I am trying to cover as many questions as possible. అందరికి అవకాశం ఇవ్వవలసిందే. కాని ఒకే ప్రశ్నకు అర్ధ గంట ఐతే ఎట్లా సాధ్యం అవుతుంది. ఏదైనా సరే, ఫర్టిలైజర్సువంటి ఇంపార్టెంటు ప్రశ్న అనుకోండి Certainly the House has got to devote attention. Easily half an hour discussion can be allowed. అర్థగంట చర్చకు కూడా అవకాశం ఇవ్వవచ్చును.

Naturally I woud like to give opportunity to everybody. There are members, for every question, they want to put supplementaries. How is it possible for me to oblige them. So, I will use my discretion. So, when I proceed to next question, don't question my fairness. From to-morrow I want to cover all the questions. I will try to do it. Five minutes this side or that side. I don't want that any question should take more than 10 minutes. If it is a very important question I will consider it and allow half-an-hour discussion. Otherwise, you can raise the same issue when the Demand is moved.

(Sri Kaza Ramanatham rose up)

Mr. Speaker :—I want you to co-operate with me because of that difficulty. From to-morrow, I will try to do my best.

శ్రీ అహమ్మద్ హుసేన్ (సీతారాంబాగ్) :—రోజూ 12 ప్రశ్నలు తీసుకుని ప్రశ్న ఐదు నిముషాలని ఫిక్స్ చేస్తే బాగుంటుంది.

Mr. Speaker:—My object is to complete all the questions. Kindly leave it to my discretion. I will try to do justice.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, రాజాం తాలూకాలో రోడ్ ఏమి అయినది అని ప్రశ్న తెస్తాము అనుకోండి. రాజాం తాలూకా పోతుంది. రోడ్ వస్తుంది. దానిలో సత్తెనపల్లి రోడ్ కూడ వస్తుంది. దానిని కనుక తమరు డిస్అలౌ చేస్తే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ :—విశాఖపట్టణము జిల్లాకు సంబంధించి ప్రశ్న వుంటే అనంతపురం జిల్లాగురించి అడిగితే ఎట్లా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—రాయలసీమ ఇస్యూ వచ్చినప్పుడు అన్ని విషయాలు వస్తాయి.

Mr. Speaker:—Members also should u-e that discretion when putting questions.

శ్రీ సి.హెచ్. వెంగయ్య :—అధ్యక్షా, నేను యీ సమావేశానికి సుమారు 30 ప్రశ్నలు పంపితే దాదాపు 25 ప్రశ్నలకు వీటిని డిమాండ్సుపైన చర్చలో పేర్కొనవచ్చును అని జవాబులు వచ్చినవి. ఈ రోజున వున్న 328 క్వశ్చను కూడ అడుగునపడిపోతున్నది. డిమాండ్సుపైన మాట్లాడాలి అంటే మేము ఇండిపెండెంటు మెంబర్లము. మాకు అవకాశము లేకపోయె. అటువంటివాటిల్లో అయినా అవకాశము యివ్వకపోతే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ :—మీరు షార్టునోటీస్ క్వశ్చను పంపించి వుంటారేమో ? There is no question of Speaker disallowing short notice q estions·

శ్రీ సి.హెచ్. వెంగయ్య :—3 నెలల క్రితమే ప్రశ్నలు అన్నీ పంపించినా వాటిని డిమాండ్సులో రెయిజ్ చేయవచ్చునని జవాబు వచ్చినది అధ్యక్షా. డిమాండ్సు వచ్చినప్పుడు మాకు అవకాశము దొరకదు.

మిస్టర్ స్పీకర్ :—ఈ విషయము నా దృష్టికి తీసుకొనివస్తే నేను తప్పకుండా అలో చేస్తాను.

శ్రీ సి.హెచ్. వెంగయ్య :—ఒక క్వశ్చను వుంటే అది అడుగుకి పోతోంది.

మిస్టర్ స్పీకర్ :—మీది ఒక్కటే కాదు చాలమంది ప్రశ్నలు మురిగి పోతున్నవి.

శ్రీ వి. సి. కేశవరావు :—అధ్యక్షా, డిమాండ్సుపైన మాట్లాడుమని డిస్అలౌ చేయడము న్యాయముకాదు, క్వశ్చను రూల్సుకు విరుద్ధముగా వుంటే డిస్అలౌ చేయవచ్చును. డిమాండ్సులో మాట్లాడండి అంటే అందరికీ ఛాన్సు రాదు. 1, 2 డిమాండ్సపైన తప్ప అందరికి ఛాన్సు రాదు. అందువల్ల తమరు పునరాలోచించి న్యాయము చేయాలి అని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—6, 7 వేలు క్వశ్చన్సు వస్తూవుంటాయి. మా డిస్క్రిషన్ యూజ్ చేసి కొన్నిటిని అడ్మిట్ చేస్తూ, కొన్నిటిని డిస్అలౌ చేస్తూపోతూవుంటాను. ఆ కారణాలవల్ల డిస్అలౌ చేయవద్దు, వేరే కారణాలవల్ల డిస్అలౌ చేయమంటారా, లేక అడ్మిట్ చేయమంటారా ? కారణాలు ఏమైనా వుండవచ్చును. అడ్మిట్ అయిన క్వశ్చన్సే హౌస్‌లో ఆన్సర్ చేయడములేదు. క్వశ్చన్సు డిస్అలౌ చేయడము సరియైనది కాదని అంటూవుంటే మేము ఏమిచేయాలో తెలియదు.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :—నిజమే అధ్యక్షా. బడ్జెటు చర్చలో పేర్కొనవచ్చునని డిస్అలౌ చేసినప్పుడు ఆ సభ్యునికి తప్పకుండా చర్చలోపాల్గొనడానికి అవకాశము యివ్వాలికదా.

మిస్టర్ స్పీకర్ :— నేను ఎప్పుడో ఆర్డరువేసి వుంటాను మరచిపోతాను. మీరు ఈ విధంగా డిస్అలౌ చేశారు, నాకు అవకాశముఇవ్వండి అని అడిగినప్పుడు నేను యివ్వకపోతే నాది పొరపాటు.

శ్రీ కె. రామనాథం :—అధ్యక్షా, బడ్జెటుటైములో రెయిజ్ చేయవచ్చును అని ప్రశ్నలను రిజెక్టు చేయుటము చాల తప్పు. బడ్జెటులో మాట్లాడిన వాటన్నింటికి సమాధానాలు రావు.

మిస్టర్ స్పీకర్ :—బడ్జెటులో అవకాశము ఇస్తాను అని ఎప్పుడూ క్వశ్చనును డిస్అలౌ చేయలేదు. రూలు 74 కి సంబంధించి కాని, అడ్జర్న మెంటు మోషనుకు సంబంధించికాని త్వరలో అవకాశము కావాలంటే వాటిని ప్రస్తావన చేసేదానికి ఆ గ్రౌండ్స్పైన డిస్అలౌ చేస్తాముతప్ప బడ్జెటులో డిమాండ్సుపైన డిస్కస్ చేయవచ్చును కాబట్టి యీ క్వశ్చను డిస్అలౌ చేస్తున్నాను అని నేను ఎప్పుడూ చేయలేదు. ఆ కారణముచేత డిస్అలౌ చేసినట్లు సభ్యులు ఎవరైనా నా దృష్టికి తీసుకొనివస్తే కరెక్టు చేసుకోడానికి సిద్ధముగా వున్నాను.

I am prepared to correct myself. I generally disallow motions under Rule 74 and adjournment motions on the ground that the Member has got an opportunity f r raising then shortly in the course of discussion on the Demands. It is not so in the case of questions.

శ్రీ వై. వెంకటరావు :—ముఖ్యమైన ప్రశ్నలు వుంటున్నవి కాబట్టి ఇంకొక అరగంట పెంచితే ప్రతి మెంబరుకు అవకాశము ఇవ్వడానికి అవకాశము వుంటుంది.

శ్రీ టి. పాపారావు :—అధ్యక్షా, నేను పంపిన క్వశ్చన్సు 4, 5 వంశధారకు సంబంధించి చాల ముఖ్యమైనది. ఎప్పటినుంచో బాధపడుతున్నాము. వారు ఏమి సమాధానము చెబుతారో తెలుసుకోవాలని వుంటుంది. ఆమాత్రము అవకాశము యిప్పించాలని కోరుచున్నాను.

మిస్టర్ స్పీకర్ :—క్వశ్చను అడ్మిట్ చేసేటప్పుడు కాని, డిస్అలౌ చేసేటప్పుడుకాని మెంబరు పేరు చూసి చేయడము జరగదు. మెంబరు పేరు మూసిపెట్టి ఆర్డరు వేస్తున్నాము. పేరును చూసి అడ్మిట్ చేయడముకాని డిస్అలౌ చేయడముకాని చేయడములేదు.

శ్రీ టి. పాపారావు :—ఆవిధంగా ఆరోపణ చేయలేదు సర్, ముఖ్యమైన విషయము గమనించాలని నా ప్రార్థన.

### FORMATION OF ROADS IN KUPPAM P. S.

325—

* 68 (1803) Q.—Sri D. Venkatesam :—Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that a sum of rupees one lakh has been allotted to Kuppam Panchayat Samithi, Chittoor District for the formation of a Road to the villages transferred to Andhra Pradesh from Madras State under Pataskar award ;

(b) if so, whether the Zilla Parishad Chittoor has executed the work ; and

(c) what is the further action taken to complete the work ?

Sri T. Ramaswamy :—(a) Yes Sir,

(b) The Zilla Parishad, Chittoor executed the works partly, and the contract was closed due to permanent injunction orders issuead by the District Munsiff's Court, Kuppam with regard to land trouble at some places.

(c) The revised estimate is under preparation with new alignment of formation where there is no land trouble.

Sri D. Venkatesam :—When was the allotment made and when was the work stopped ? Is it not the duty of the Executiv Engineer to obtain the opinion of the pattadars and then execute the work ?

Sri T. Ramaswami :—The works were sanctioned on 26-9-1951. The work was stopped in 1967.

Sri D. Venkatesam :—When was the allotment made ? When was the work assigned ?

Sri T. Ramaswami :—The works were sanctioned in G. O. No. 1318 dated 26-9-1961. The technical sanction of the estimate was given by the Superintending Engineer for Rs. 1,08,000.

Mr. Speaker :—Has work been started ?

Sri T. Ramaswami :—Started and partly done, Sir. But, due to obstruction it was stopped. There was a court injunction.

Sri D. Venkatesam :—These villages were transferred from Madras to Andhra. The Government has asked the Zilla Parishad long back, but the work was not taken up at all.

Sri T. Ramaswami :—There are no road facilities to the village. The first portion, i. e. improvement to the existing road from Kuppam to Gundlanayanipalli for Rs. 24,000 was completed.

Mr. Speaker :—Please see that the work is completed as early as possible.

DEFICIT OF STOCKS IN AGRICULTURAL DEPOTS OF KURNOOL DISTRICT

328—

* 638 (2028) Q. Sri Ch. Vengaiah :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact that large deficit of stocks in Agricultural Depots of Kurnool district were detected ;

(b) if so, which are the depots and the dates of detection ;

(c) the amounts involved in each case ; and

(d) the action so far taken by the Government in this regard ?

Sri Kakani Venkataratnam :—Yes Sir,

The answer is placed on the table of the House.

అధ్యక్షా, (ఎ) అవును, (బి, సి, డి) సమాధానము సభా సమక్షములో వుంచబడింది.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

with reference to parts (b) & (c) of the L.A.Q.No. 2028 starred (*328)

The names of the Depots in which the deficits in stock were noticed, the dates on which the deficits were noticed and the respective amounts involved are given below :—

| Name of the Depot | Date of Detection | Amount Involved |
|---|---|---|
| 1. Kodumur Depot | .. 6-3-1964 | Rs. 2 205-80 |
| 2. Adoni Depot | .. 15-1-1969 | 1,608-00 |
| 3. Kosigi Depot | .. 24-1-1969 | 16,801-00 |
| 4. Giddalur Depot | .. 5-5-1968 | 6,620-61 |
| 5. Banganapalli Depot | .. 8-10-1968 | 38,572-95 |

(d) Action taken by the Department :

(1) Kodumur Depot : The entire amount except Rs. 120.18 was recovered. Recovery of the balance is in progress.

(2) & (3) Adoni & Kosigi Depots : The entirs amount except Rs. 5-00 was recovered from the concerned Depot Clerk who is incharge of the two Depots and he was placed under suspension. The Audit is in progreces After completion of the audit the exact loss would be assessed and enquiry would be taken up.

(4) Giddalur Depot : The Depot Clerk is under suspension. Specific charges have been framed against the Accused Officer and a show cause notice was issued. Explanation to the show cause notice is awaited.

(5) Banganapalli Depot : The Depot Clerk was suepended on 10-10-1968. A Police complaint was lodged on 30-10-68 and a criminal case was filed on 15-3-1969. The court convicted the Accused Officer and consequently orders of dismissal from service were served on the Accused Officer.

శ్రీ సి. వెంగయ్య :—అధ్యక్షా, కర్నూలుజిల్లాలో అగ్రికల్చరు డిపోలలో స్టాకు డెఫిసిట్ అనేది ప్రశ్న. ఒక డిపోలో 38 వేలు, ఒక డిపోలో 16 వేలు మొత్తము ఇన్‌వాల్వ్ అయినట్లు వున్నది. దీనిలో కొన్నింటికి సమాధానమిస్తూ కొంతమంది గుమాస్తాలను సస్పెన్షన్‌లో పెట్టామన్నారు. దానికి బాధ్యులు డిమాన్‌స్ట్రేటర్సు. వారి స్వాధీనములో వున్నప్పుడే తగ్గిపోతున్నవి. బంగనపల్లి విషయములో ఎంక్వయిరీలో వుంది, తేలలేదని అంటున్నారు. 38 వేల రూపాయల మొత్తము ఇన్‌వాల్వ్ అయినది. దీనివిషయము పునరాలోచిస్తారా? ఇన్‌ఛార్జ్ ఆఫ్ ది డిపోస్ వున్న డిమాన్‌స్ట్రేటర్సుపైని చర్య తీసుకొనడానికి ఆలోచిస్తారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఇది అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు సంబంధించినది. రెండు అకౌంట్స్ వుంటాయి. ఏ డిపోలో ఏ విధంగా కేపిటల్ క్రింద ఖర్చుపెట్టబడింది. ఇంక దేనిక్రింద ఖర్చుపెట్టబడ్డదీ ఆడిట్ డిపార్టుమెంటు ముందుగా ఆడిట్ చేస్తారు ఆడిట్ కూడ చేశారు. కొడముూరు డిపోలో బాకీ అంతా వసూలు చేశారు. కోసిగి డిపోలో 16 వేలు వసూలు చేశారు. ఆదోని డిపోలో రూ. 1603 లు వున్నవి గిద్దలూరు డిపోలో రూ. 4,214 లు రావలసివున్నది. దానినికూడ వసూలుచేస్తారు. బంగనపల్లిడిపో క్లర్కుకి 2 సంవత్సరాల శిక్షను కోర్టువారు వేశారు. రూ. 1000 లు జరిమానా వేశారు. అయినప్పటికి ఆయనకు ఆస్థి వున్నదేమో తహశీల్దారుద్వారా ప్రయత్నము చేసి ఆయన ఆస్థిని వేలము వేయాలని అనుకొంటున్నారు. ఇది ఎవరివల్ల జరిగినదో చూసి వారినుంచికూడ వసూలుచేస్తున్నారు. డిపార్టుమెంటులో ఆడిట్ బృందం వెళ్ళి ముందు ఎంక్వయిరీచేసి ఎవరివల్ల లోటు వచ్చినదో చూసి వారినుంచి వసూలుచేస్తామని అన్నారు. అదికూడ వసూలుచేస్తారు. ఏ పరిస్థితులలోనూ పోదు.

బంగనపల్లి డిపోగురించి చెప్పారు. ఆయనకు 15-11-69 న శిక్షవేశారు. రెండు సంవత్సరాలు వేశారు, వేయి రూపాయలు జరిమానావేశారు. ఆయనకు ఏమి ఆస్థి వున్నదో తహశీల్దారుద్వారా తెలుసుకొని దానిని వేలం వేయాలనుకున్నారు. దానికి జవాబుదారి ఎవరో ఏ సూపర్‌వైజర్ టైమ్‌లో, ఏ డి. వో. టైమ్‌లో జరిగిందో వారినుండి కూడా వసూలుచేస్తున్నారు. ఎవరి లోటువల్ల జరిగితే వారినుండి వసూలు చేస్తారు. ఏ పరిస్థితిలోనూ డబ్బు పోదు.

శ్రీ కె. రామనాథం :—(ఎ) కు సమాధానం చెబుతూ ఆదోని డిపోలో 16 వందల చిల్లర కోసిగి డిపోలో 16 వేల చిల్లర ఇన్‌వాల్వ్ అయినట్లు చెప్పారు. (బి) కి సమాధానం చెబుతూ—'The entire amount except Rs. 5 was recovered from the concerned depot clerk who is in charge of the 2 depots and he was placed under suspension' అని చెబుతూనే 'the audit is in progress and after completion of the audit, the exact losses would be assessed and enquiry would be taken up' అన్నారు. అంటే ఆడిట్ అయిన తరువాత కాని లాస్ ఎంతో తెలియదు అన్నారు. ఈ రెంటిలో ఏది రైటు?

శ్రీ కాకాని వెంకటరత్నం :—రెండూ రైటే. డబ్బు ఎవరిదగ్గనుండి పోయిందో వారినుండి వసూలుచేస్తారు. ఈ ఆస్తులు పోవటానికి ఎవరు కారకులో వారిని సస్పెన్షన్‌లో పెడతారు. ఇది ఆడిట్ డిపార్టుమెంటుకు, ఎగ్రికల్చరల్ డిపార్టుమెంటుకు సంబంధించింది. ఆడిట్ డిపార్టుమెంటువారు ముందు ఇది పోయింది అన్నప్పుడు వారికి నోటీసు ఇస్తారు. సంజాయిషి అడుగుతారు. ఎవరివల్ల ఇది జరిగిందో వారినుండివసూలుచేయుటానికిప్రయత్నిస్తారు. బంగనపల్లిలో 28 వేల చిల్లర ఇన్‌వాల్వ్ అయిన సందర్భంలో ఆయనకు 2 సంవత్సరాల శిక్ష వేశారు, వేయి రూపాయల జరిమానా వేశారు. తప్పించుకోటానికి కారకులు సూపర్‌వైజర్ కాని, డి. వో. కాని ఎవరు అయినా వారిని సస్పెన్షన్‌లో ఉంచుతారు. వారినుండికూడా వసూలుచేస్తారు.

శ్రీ కె. రామనాథం :— మొదట ఇంత మిస్ ఎప్రోప్రియేషన్ జరిగింది, అది వసూలుచేస్తున్నాం అని అన్నారు. తరువాత ఇంకా ఆడిట్ కాలేదు, ఆడిట్ అయిన తరువాత ఎంత మొత్తమో తెలుస్తుందని అన్నారు. ఆడిట్ కాకుండా ఇంత మొత్తం అని పైన ఎలా చెప్పారు ?

Mr. Speaker :—What the Minister said was that as soon as the deficits were found out, they issued notice for recovery of the shortage డెఫిసిట్ వెంటనే కనుక్కొన్నారు. ఆడిట్ అయిన తరువాత ఇవన్నీ తెలిశాయంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—ప్రతి డిపోకు పీరియాడికల్ ఇన్స్పెక్షన్ వుంటుందా ? వుంటే ఇది ఎప్పుడు తెలుసుకోగలరు? ఒకవేళ పీరియాడికల్ ఇన్స్పెక్షన్ జరగకపోతే దానికి సంబంధించిన ఆఫీసర్స్‌పై చర్య తీసుకొన్నారా?

శ్రీ కాకాని వెంకటరత్నం :— ఎగ్రికల్చర్ డిపార్టుమెంటుకు సంబంధించిన డిపోలు వేరు, మిగిలిన డిపోలు వేరు. ఎగ్రికల్చర్ డిపార్టుమెంటుకు సంబంధించిన డిపోలను సడెన్‌గా అక్కడ వున్న డివో వెళ్లి చెక్ చేస్తూ వుంటారు. ఎక్కడైనా అనుమానం కల్గితే ఆడిట్ డిపార్టుమెంటునుకూడా పంపిస్తారు పోయిన దానిని ముందు రాబట్టటానికి ప్రయత్నిస్తారు. లేకపోతే బాధ్యత కలవారినుండి వసూలు చేయటానికి ప్రయత్నిస్తారు.

శ్రీ జి. లచ్చన్న :— అంటే ఎగ్రికల్చరల్ డిపార్టుమెంటుకు సంబంధించిన డిపోలకు పీరియాడికల్ ఇన్స్పెక్షన్ లేదని మేము అర్థం చేసుకోవచ్చునా ?

శ్రీ కాకాని వెంకటరత్నం .— ఎప్పుడూ వుంటుంది.

శ్రీ జి. లచ్చన్న :—అయితే చేసినవారు సక్రమంగా చేశారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—గవర్నమెంటు ఆడిట్ బృందం వుంది.

## MISSING OF FERTILISERS FROM THE GODOWNS OF RENTACHINTALA AND GURAJALA

329 –

* 694 (2266) Q.—Sri S. Vemayya : –Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that fertilisers worth about one and half lakh rupees are missing from the Godowns of Rentachintala and Gurajala, Palnad Taluk, Guntur District; and

(b) if so, the action taken thereon ?

Sri K. Venkataratnam :—(a) Yes Sir. Fertilisers worth Rs. 1,33,621–17 Ps. have been found missing from the godowns of Rentachintala and Gurajala, Palanadu Taluk of Guntur District.

(b) Sri T. Pitchi Reddy, the then Godown Keeper was found responsible for the misappropriation of the stocks of fertilisers. He was already placed under suspension by the President, District

Co-op. Marketing Society, Guntur. Enquiry conducted under Section 51 of the Co-op. Act, 1964 revealed that Sri Pitchi Reddy is responsible for the misappropriation. Police complaint was also made and action is being pursued by the Collector to see that the investigation is completed by the police. In order to recover the amount misappropriated, the joint family properties of Ac. 3-30 cents of Wet land and a tiled house at Thummaluru of the godown keeper were conditoinally attached.

(ఎ) :—అవును. లక్షా 33 వేల 621 రూపాయల 17 పైసల విలువగల ఎరువులు గుంటూరు జిల్లాలో పలనాడు తాలూకాలోని రెంటచింతల, గురజాల గోడౌన్స్‌లో కన్పించకపోవడం వాస్తవము.

(బి) :—అప్పుడు గోడౌన్ కీపరుగా వున్న టి. పిచ్చిరెడ్డి అనే ఆయన ఎరువుల అపహరణకు భాద్యుడు అని తెలిసింది. అతను గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటి అధ్యక్షునిచే సస్పెన్షన్‌లో వుంచబడినాడు. కోపరేటివ్ యాక్టు సెక్షన్ 51 క్రింద జరిగిన విచారణలో పిచ్చిరెడ్డి ఎరువుల అపహరణకు భాద్యుడని తెలిసి పోలీసువారికి రిపోర్టు ఇవ్వబడింది. పోలీసులు త్వరగా విచారణ ముగించుటకు జిల్లా కలెక్టరు ప్రయత్నం చేస్తున్నారు. అపహరించిన మొత్తమును రాబట్టుకోటానికి ఆ గోడౌన్ కీపర్ యొక్క ఉమ్మడి కుటుంబమునకు సంబంధించిన మూడు ఎకరములు 30 సెంట్లు మాగాణి, తుమ్మలూరు గ్రామంలో వున్న పెంకుటిల్లు జప్తు చేయబడినవి.

శ్రీ ఎస్. వేమయ్య :—దీనికి యింకెవరూ భాద్యులు లేరా? ఎంత కాలంలోపు పైనల్‌గా ప్రాసిక్యూట్ చేయడం జరుగుతుంది? అసలెప్పుడు చర్య తీసుకోవడం ప్రారంభించారు? తప్పించుకుపోయినవారెవరైనా వున్నారా?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఎవరెవరు భాద్యులో కలెక్టరుగారు విచారణ చేస్తున్నారు. ముందు పిచ్చిరెడ్డి దొరికాడు. అతనిమీద చార్జిషీటు పెట్టారు, ఇంకా ఎవరెవరు భాద్యులో కలెక్టరు విచారణ చేస్తున్నారు.

శ్రీ వై. వెంకట్రావు (వేమూరు) :—చిన్న గోడౌన్స్‌లో లక్షా పై చిల్లర సరుకు పోయిందంటే ఇంకా ఎవరి భాద్యతా లేకుండా పోతుందా? స్టాక్స్ ఫిజికల్ వెరిఫికేషన్ జరిగిందా? జరుగకపోతే దానికి కారణం ఏమిటి?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఇది రెండు చోట్ల గురజాలలోనూ, రెంటచింతలలోనూ జరిగింది.

శ్రీ వై. వెంకట్రావు :—ఫిజికల్ వెరిఫికేషను జరిగిందా?

శ్రీ కాకాని వెంకటరత్నం :—డిప్యూటి రిజిస్ట్రారుకు పంపించారు. ఆయన ఎంక్వయిరి చేశారు.

శ్రీ వై. వెంకట్రావు :—ఇది జరగకముందు అప్పుడప్పుడు వెరిఫికేషను జరిగేదా? జరిగితే ఎప్పుడు జరిగింది?

శ్రీ కాకాని వెంకటరత్నం :—అంతకుముందు తెలిస్తే యీ పనిచేశారు చేస్తే అది బయటపడింది.

శ్రీ వై వెంకట్రావు :— దొంగలుపడిన ఆరు నెలలకు అక్కడ్లు చర్య తీసుకోలేదా ?

శ్రీ జి. లచ్చన్న :—దొంగతనం జరిగిన వెరిఫికేషను డేటుకు ముందుగా ఏ తేదీన వెరిఫికేషను జరిగింది ? దొంగతనం ఎప్పుడు జరిగింది ? ఆ పిరియడ్ ఎంత ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఆ డేట్ లేదు కాని 17-9-69 నుంచి 19-9-69 వరకు సబ్ రిజిస్ట్రార్, డిప్యూటి రిజిస్ట్రార్ మార్కెటింగు ఆఫీసరు సమక్షంలో యీ ఎంక్వయిరి జరిగితే 55,298-76 రూ.లు విలువగల ఎరువులు యీ పిచ్చిరెడ్డి అపహరించాడని గురజాల బ్రాంచి రిపోర్టు.

మిస్టర్ స్పీకర్ :—వారు చెప్పేది యీ పిరియాడికల్ ఇన్స్పెక్షను సక్రమంగా జరుగుతున్నదా ? అలా అపహరించే వారున్నప్పటికి పిరియాడికల్ ఇన్స్పెక్షను ఉంటే లక్షలకొద్ది అపహరించడానికి వీలుండదని వారి అభిప్రాయం.

శ్రీ కాకాని వెంకటరత్నం :—పిరియాడికల్ ఇన్స్పెక్షనుకు సంబంధించిన ఇన్ఫర్మేషను లేదు. వారు ఎంక్వయిరి చేశారు.

శ్రీ జి. లచ్చన్న :—వెరిఫికేషను ఎప్పుడు జరిగింది ? యీ దొంగతనం బయటపడ్డ తరువాతా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :— ఎంక్వయిరి రెండు రోజులలో పూర్తి చేశారు.

శ్రీ జి. లచ్చన్న : —ఎన్ని రోజుల తరువాత యీ దొంగతనం బయటబడింది.

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఆ ఇన్ఫర్మేషను లేదు.

శ్రీ జి లచ్చన్న :—ఆ ఇన్ఫర్మేషనులేదు కాబట్టి తరువాత చెప్పండి.

శ్రీ కాకాని వెంకటరత్నం :—దానికి సంబంధించిన రికార్డు వ్రాసి తెప్పిస్తాను.

శ్రీ వి. సి. కేశవరావు ;—దొంగతనం గొడవునులో జరిగింది. ఇందులో డైరక్టరులకు ఏమయినా సంబంధం ఉందా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—సభ్యులు డైరక్టర్ల మీద నింద వేయడం బాగా లేదు.

DETENTION OF LORRIES BY MADRAS POLICE AT RAMAPURAM IN SULLURPET TALUK

332—

* 5' (1780) Q.—Sri A. Madhava Rao :—Will the hon. Minister of Transport be pleased to state :

(a) whether the Government is aware that for proceeding to Ramapuram, in Sullurpet taluk, Nellore district, the lorries have to pass through Arambakam which is in Madras State ;

(b) whether the Government is also aware that the lorries with Andhra permit going to Ramapuram (Andhra State) are being detained by Madras Police and are being fined for entering Madras State without a permit ;

(c) whether the Government is further aware that the Madras Vehicles are freely coming to Arambakam, through Ramapuram without any restriction ; and

(d) if so, how the Government propose to remedy the situation ?

The Minister for Transport ( Dr. M. N. Lakshminarasiah ) :—

(a) Yes, Sir.

(b) and (c) if the Transport Vehicles of both the States are found plying without counter-signatures, they are liable for detention.

(d) The Government propose to enter into reciprocal agreement with the Tamil Nadu State to exempt enclaves of less than 10 miles from obtaining counter-signatures of permit.

శ్రీ ఎ. మాధవరావు :—ప్రతిచోట మూడు నాలుగు వేలు నిలపెట్టి వసూలు చేస్తున్నారు. మద్రాసు గవర్నమెంటుతో అగ్రిమెంటు ఎప్పుడు ఎంటర్ అవుతారు ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మినర్సయ్య :— మద్రాసు గవర్నమెంటుకు వ్రాశాము. మైసూరుతో మొన్ననే అగ్రిమెంటు అయింది.

శ్రీ ఎ. మాధవరావు :—ఆ అగ్రిమెంటు ఎప్పుడు అమలులోకి వస్తుంది ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మినర్సయ్య :— శీఘ్రంగా చేయడానికి ప్రయత్నిస్తాము.

## VAMSADARA RESERVOIR

335—

* 291 (1875) Q —Sarvasri T. Papa Rao and Vavilala Gopalakrishnayya :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether it is a fact that an administrative sanction for Vamsadara Reservoir has been accorded by Government ;

(b) if so, what is the estimated cost :

(c) whether it has been included in the IV Five-Year Plan ; if so, when the work will be taken up ; and

(d) if not, the reasons therefor ?

The Minister for Medium Irrigation (Sri R. Narapa Reddy) :—

(a) No, Sir.

(b) The estimated cost of Gotta Barrage and Gotta left low level canal is Rs. 813.43 lakhs. The tentative cost of the 2nd phase of the project is about 13.00 Crores.

(c) & (d) The Vamsadara Project is included in the draft IVth Five Year Plan and will be taken up after the project is cleared by the Government of India.

శ్రీ టి. పాపారావు :— యీ ప్రాజెక్టును రెండవ దశకు ఎప్పుడు పంపిస్తారు ? ఫౌండేషను స్టోను వేయడానికి నిర్ణయాలు ఏమయినా జరిగినాయా?

శ్రీ ఆర్. నారపరెడ్డి :— సెకండు స్టేజ్ ఎస్టిమేట్స్ తయారవుతున్నాయి. త్వరలో సెంట్రల్ వాటర్ పవరు కమిషనుకు పంపిస్తారు మొదటి దశకు సంబంధించి ఢిల్లీలో పాపారావుగారు అచ్చన్నగారు మేము కె. యల్. రావుగారిని కలిసి త్వరగా క్లియరెన్సు యిమ్మని కోరినాము. త్వరలో క్లియరెన్సు వస్తుంది. వీలయితే వంశధారకు ఒకటి రెండు మాసాలలో పునాది రాయి వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి ముఖ్యమంత్రిగారు నిన్ననే కాంటాక్టు చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఫస్టు ఫేజు డిటెయిల్సు సెకండు ఫేజు డిటెయిల్సు చెప్పగలరా ? ఇదివరకున్న స్కీము మారింది. ఇప్పుడు బారేజి ఎక్కడ కడతారు? రిజర్వాయరు ఎక్కడ కడతారు ? సెకండు ఫేజిలో ఏ ఏరియాకు వస్తుందని అనుకుంటున్నారు ?

శ్రీ ఆర్. నారపరెడ్డి :— ఫస్టు ఫేజిలో బారేజి ఎట్ గొట్టా ఏర్పడుతుంది లెఫ్ట్ కెనాలు దానివలన 1,48,000 ఎకరాలు సాగుకి వస్తుంది. సెకండ్ ఫేజ్ బారేజ్ ఎట్ మేడడి ఏర్పడుతుంది దానివలన 1,06,000 వస్తుంది. ఆయకట్టుకు తేడాలేదు. రిజర్వాయరు ఏర్పాటు చేయడంవలన కాస్ట్లి లాండ్స్ సబ్ మెర్జి అవుతాయని రిజర్వాయరు ఏర్పాటు చేయకుండా బారేజెస్ ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇప్పుడు మొత్తం మేజరు చేంజి జరిగి ఇప్పుడు గొట్టా దగ్గరున్నది కాకుండా పయిన నీరడి దగ్గరనుంచి వచ్చిన దానినే వాటర్ డైవర్షను ఇచ్చి చేద్దామనుకున్నారు. ఇప్పుడు కాస్ట్లి లాండ్స్ పోతాయనుకునేసరికి అది ఎవాయిడ్ చేస్తాం అంటున్నారు. అయితే అది ఒరిజినల్ ప్లాను అవుతుంది. ఆ తేడాకు జవాబు చెప్పాలి.

శ్రీ ఆర్. నారపరెడ్డి :— మొదట రిజర్వాయరు ఏర్పాటు చేయాలని ఒరిస్సా గవర్నమెంటుకు మన గవర్నమెంటుకు ఒక అగ్రిమెంటు రాలేకపోవడం జరిగింది. తరువాత కె. యల్. రావుగారు 28-12-69న ఆ ప్రాంతానికిపోయి ఒరిస్సా గవర్నమెంటుకు, మన గవర్నమెంటుకు అభ్యంతరం లేని విధంగా ఆయకట్టవల్ల వచ్చే ఫలితం ఏ విధంగాను నష్టపడకుండా సవరించారు.

POWER FAMINE

3: 6—

* 463 Q.—Sarvasri B. Niranjana Rao (Malleswaram) and S. Vemayya :—Will the hon. Minister for Power be pleased to state

(a) whether it is a fact that there will be a "power famine" in the State by the middle of Fourth Plan to the tune of 300 MW: and

(b) if so, the steps taken by the State to over come this "power famine"?

The Minister for Power (Sri V. Krishna Murthy Naidu) :—The matter relates to the Andhra Pradesh State Electricity Board.

(a) Yes, Sir. A power shortage to the tune of 300 MW is expected by the middle of the IV Plan period.

(b) The steps taken by Andhra Pradesh State Electricity Board to over come the power shortage are :—

(i) During the IV Plan-period, the Andhra Pradesh State electricity Board has taken up Lower Sileru (200 MW) and Kothagudem(220 MW)iii stage for execution besides completing Ramagundam 'B' station (62.5 MW) Ramagundam 'B' Station is expected to be commissioned is 1970--71 and the Kothagudam and the Lower Sileru units between the years 1972 and 1974.

(ii) It is proposed to purchase from the Mysore State Electricity Board, power to the extent of 50 MW and from the Tamil Nadu State Electricity Board to the extent of 50 to 100 MW.

(iii) The State Government are also under correspondence with the Centre with regard to supply of power from Neyveli thermal station and Kalpakkam atomic station both of which are in Tamil Nadu State.

(iv) The Centre is being pressed for the establishment of a nuclear power station in this State.

### SHARING OF ELECTRICITY FROM THE ATOMIC POWER PLANT AT KALPAKKAM

337—

* 473 Q.- Sri T.S. Murthy (Warangal): - Will the hon. Minister for Power be pleased to state :

(a) whether the Government of Andhra Pradesh has any share in the Electricity generated at the Atomic Power Plant at Kalpakkam; and

(b) if not, will the Government press for such a share on the lines of division of atomic power between Maharastra and Gujarat, in view of the short fall in power generation expected at the end of the 4th Plan in Andhra Pradesh ?

Sri V. Krishna Murthy Naidu :-(a) No, Sir.

(b) the State Government has already taken up the matter with the Government of India and have requested for allocation of a substantial share of the power that will be produced in Kalpakkam to Andhra Pradesh. The matter now rests with the Government of India from whom a reply is awaited.

శ్రీ బి. నిరంజనరావు :— అధ్యక్షా, ఈ పవర్ షార్టేజెస్ ఎదుర్కోడానికి బోర్డు వారు కొన్ని స్టెప్స్ తీసుకొన్నారని చెప్పారు. ఇందులో సెంట్రల్

వర్కింగ్ గ్రూప్ రెకమెండు చేయాలంటున్నారు. కొన్ని స్కీమ్సు మీరు చెప్పిన రామగుండం, కొత్తగూడెం, నాగార్జునసాగర్ పంపింగ్ స్కీము, వీటికి సెంట్రల్ గవర్నమెంట్ క్లియరెన్స్ ఇవ్వలేదన్నమాట వాస్తవమేనా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :— రామగుండము ఎ. స్టేషను కమీషన్ చేశారండి. బి స్టేషనుకమీషన్ చేయబోతున్నారు. సి స్టేషన్ విషయములో మాత్రము రాలేదు. ఇప్పుడు సెంట్రల్ గవర్నమెంటు క్లియరెన్స్ రావలసింది ఒక్క నాగార్జునసాగర్ పంపింగ్ స్కీముకే. దాని విషయము గురించి కరస్పాండెన్సు చేస్తున్నాము ఇప్పుడు ఉన్నటువంటి అవెయిలబుల్ క్వాంటమ్ ఆఫ్ వాటర్‌తోటి కొన్ని స్కీమ్సు స్టార్టు చేయవచ్చునని. ఈ వాటర్ డిస్ప్యూట్ దానికి అడ్డము రాదని కూడా వ్రాయడము జరిగింది. వస్తుందని ఆశిస్తున్నాము.

శ్రీ ఎస్. వేమయ్య :— టెమిల్‌నాడు గవర్నమెంటు తోటి. మైసూరు గవర్నమెంటుతోటి సంప్రతింపులు జరుపుతున్నట్లు చెప్పుతున్నారు. ఎవైనా టరమ్స్ గాని, అగ్రిమెంట్సు గాని ఎంటర్ అయ్యేదానికి ప్రయత్నం చేస్తారా ? లేకపోతే ఆల్‌రెడీ ఎంటర్ అయ్యారా ? అయి ఉంటే మనకు వివరాలు ఏమైనా చెప్పుతారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— ఇప్పుడు ఆ డిమాండు సందర్భంలో అన్ని విషయాలు మనవి చేస్తాను. అన్నిటికి సమాధానము ఇస్తాను అని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. ఎస్. మూర్తి :— ఇప్పుడు 800 మెగావాట్లు నాల్గవ ప్లాన్‌లో షార్టుఫాల్ అని వారు ఒప్పుకొన్నారు. అందులో 50 మెగావాట్లు మైసూరు నుంచి, టెమిల్‌నాడు నుంచి కొంటామని చెప్పినారు. అసలు ఈ కల్పకము ప్లాంట్ అనేది మొదట పెట్టినప్పుడే ఎప్పటికీ కరస్పాండెన్సు, కరస్పాండెన్సు అనడమేగాని, ఇప్పుడు బాంబేలో పెట్టినటువంటిదానికి, గుజరాత్ గవర్నమెంటుకు మహారాష్ట్రలో పెట్టినప్పటికీ కూడా గుజరాత్ గవర్నమెంటుకు అందులో షేర్ ఇచ్చారు. అదే విధంగా కల్పకము ఆల్‌మోస్ట్ బార్డరులో ఉన్నటువంటి దానిని మనకు షేర్ ఇవ్వడం విషయంలో మొదట నిద్రపోయి ఇప్పుడు మేల్కొని 1974కు అది పూర్తి అవుతుందని అంటున్నారు. అప్పటికి నాల్గవ ప్లాన్ కూడా పూర్తి అవుతుంది. అసలు మన షార్టుఫాల్ ఎప్పటికి తెగుతుంది, ఇప్పుడు 300 అంటున్నాము, రేపు ప్రొద్దున కొన్ని ఇండస్ట్రీస్ పెరిగితే 600 కావచ్చు. ఈ విధంగా ఒకరికి ఇచ్చినచోట డిస్క్రిమినేషన్ చూపిస్తూ ఉంటే, కరస్పాండెన్సులో మనము ఉన్నాము, వాళ్ళ కాళ్ళు పట్టుకొంటున్నాము, మన రైట్స్‌ను మనము గట్టిగా అస్సర్టు చేసుకోకుండా.

శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు :— అదంతా నేను డిమాండు మీద చెప్పుతాను. ఇప్పుడు చెప్పమంటే చెప్పుతాను.

మిస్టర్ స్పీకర్ : క్లుప్తంగా చెప్పండి.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—ప్రస్తుతము కల్పకము న్యూక్లియర్ పవర్ స్టేషన్ 200 మెగావాట్సు 70-71 నుంచి 73-74కు కమీషన్ చేస్తారు. తరువాతేమో 200 మెగావాట్సు 73-74 నుంచి 75-76 వరకు చేస్తారు.

The power station situated in Madr s is only 70 miles from Andhra-Tamil Nadu border and it will be very convenient to supply power from that station to this State. But the Government of India, Department of Atomic Energy, was addressed for sharing of power from Kalpakkam atomic power station, Tamil Nadu, in December 1968. They have stated that as the Tamil Nadu Government has given land and other facilities free of every cost, the Government of India reached an agreement with the Government of Tamil Nadu that all 400 megawatts of power proposed to be generated at Kalpakkam Nuclear power Station, less what might be required to meet the needs of the atomic station established in that area, | would be sold to the Government of Tamil Nadu or their nominee. They suggested then that if the Government of Andhra Pradesh has any agreement with ......

Mr. Speaker :—Next question.

Dr. T. S. Murti :—Mr. Speaker, Sir,

Mr. Speaker :—I am extremely sorry.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### RECOGNITION OF G. C. I. M. OF MYSORE

S. No. 340-A

S. N. Q. No. 1414-P :—Sri K. Appala Naidu (Srungavarapukota) :—Will the hon. Minister for Health & Medical be pleased to state:

(a) whether our Government have recognised on mutual basis the medical graduate course of G. C. I. M. of Madras;

(b) if so, whether the medical graduate course of G. C. I. M. of Mysore will be recognised ; and

(c) if not, what would be the avenues of employment for the Andhra Students, who have passed the G.C.I.M. course in Mysore ?

The Minister for Health and Medical (Sri Mohd. Ibrahim Ali Ansari) :—(a) The qualification of G. C. I. M. (Madras) is one of the recognised qualifications included in Schedule II of the Andhra Ayurvedic and Homeopathic Medical Practitioners' Act 1956. There is no mutual recognition.

(b) This is und r consideration is c nsultation with the Government of Mysore.

(c) Unless the qualifications G.C.I.M. of Mysore and G.C.I.M. of Andhra Pradesh are recognised on a mutual basis, there would be no avenues of employment in this State for the Andhra students with G. C. I. M. (Mysore) qualification.

Dr. T. S. Murti :- Is the hon. Minister aware that G. C. I. M. is considered to be 'A' Class and that B' Class clertificate-holders are posted instead of 'A' Class certificate-holders?

Sri Mohamed Ibrahim Ali Ansari :— Only when 'A' Class registered practitioners are not available, 'B' Class practitioners are posted.

Dr. T. S. Murti :—I am bringing to the notice of the hon. Minister that although 'A' Class persons are available, only 'B' Class persons are appointed and 'A' Class persons are not taken?

Sri Mohamed Ibrahim Ali Ansari : - I take the information and will look into it.

SALARIES OF THE STAFF AT VATTIGEDDA RESERVOIR

S. No. 340-B

S. N. Q. No. 1443-Q.—Sri M. B. Parankusam (Venukonda):— Will the hon. Minister for Medium Irrigation & Flood Control be pleased to state:

(a) the total amount payable per month towards salaries of the staff working at Vattigedda Reservoir in Srikakulam district ;

(b) the reasons why salaries for a period of four months from 1-10-1969 have not been paid to the staff ; and

(c) whether steps will be taken to pay salaries to them immediately?

Sri R. Narapa Reddy :—(a) An amount of about Rs. 7485.27 per month is payable towards the salaries of the staff of Vottigedda Project.

(b) & (c) As the proposals received for further continuance of the staff beyond 31-3-1969 had to be examined with reference to workload based on the budget provision for the scheme some time was taken in correspondence with the Chief Engineer (Medium Irrigation) and the Finance Department. Orders have since been issued to continue the staff and salaries will be paid to them immediately.

DRAINAGE SCHEMES IN KRISHNA AND GODAVARI DELTA AREAS

S. No. 340-C

S.N.Q.No. 1442-X.-Sri R. Satyanarayana Raju (Narasapur):— Will the hon. Minister for Medium Irrigation & Flood Control be pleased to state :

(a) the amounts allotted for the drainage schemes in Krishna and Godavari delta areas for the year 1969-70 ;

(b) the names of the drainage schemes to be taken up and the places which will be benefited by these schemes ; and

(c) the number of dredgers received for the implementation o the said schemes ?

Sri R. Narapa Reddy :—(a), (b) and (c) The answer is placed on the Table of the House.

ANSWER TO THE SHORT NOTICE QUESTION No. 1442-X (S. No. 340-c)

PLACED ON THE TABLE OF THE HOUSE

(a) An amount of Rs. 3.00 crores has been provided in the Revised Budget for 1969-70, for the drainage schemes in the Krishna and Godavari Deltas·

(b) The details of the drainage schemes taken up during 1969-'70 and the places benefitted are furnished in the statement enclosed.

(c) Five.

ANNEXURE-I

STATEMHNT SHOWING THE LIST OF DRAINS PROPOSED TO BE IMPROVED DURING 1969-'70 IN KRISHNA DISTRICT

| Sl. No. | Name of the drain |
|---|---|
| (1) | (2) |

1. *Krishna Eastern Delta*:

Diverting Enugulacodu drain to fall into Gunderu at Mopidev surplus weir.

2. *Sivaganga Drain and its feeder drains:*

(a) Main drain

(b) feeder drains

(i) Lankapalli drain

(ii) Surdayapeta drain

(iii) Arisepalli drain

(iv) Gollapalem drain

(v) Bobbilivagu drain

3. *Lazzabanda Drain and all its Feeder Drains* :

(a) Main drain

(b) Feeder Drains

(i) Vadlamannadu drain

(ii) Isukaparru drain

(iii) Lankalakalvagunta drain

(iv) Arthamur drain

(v) Ventaramalli drain

(vi) Munjuluru drain

(vii) Kappaladoddi drain

(viii) Pesaramilli drain

(1) (2)

4. *L. S. Drain of Neharalli Channel*:

(a) Main drain

(b) Feeder drains

(i) Kundaravalli drain

(ii) Tummalapalli drain

5. *Pedalanka Drain and Feeder Drains* :

6 *Chandraiah Drain*:

(a) From Mile 0/0 to 3/5 to 520

(b) From Mile 0/0 to 1/3

(c) Forming flood bank from right bank of Budameru and left bank Chandraiah drain in Collair Bed.

7. *Peda Commileru Drain*

8. *China Commileru Drain*

## ANNEXURE-II

LIST OF DRAINS PROPOSED TO BE TAKEN UP FOR IMPROVEMENTS DURING 1969-'70 IN KRISHNA WESTERN DELTA IN GUNTUR DISTRICT

I. *Straight Cuts* :

1. Vetapalem straight cut
2. Epurupalem straight cut
3. Yazali straight cut

II. *Romperu Basin*

1. Romperu left and right arms
2. Aleru drain
3. Apperu drain
4. Emileru drain
5. Kunderu drain
6. Murukondapadu drain
7. Murukondapadu south drain
8. Cherukuru tank drain
9. Bapatla West Tank drain
10. Narasayapalem drain
11. Bapatla West Swamp drain

| (1) | (2) |
|---|---|
| *II. Romperu Basin* :-(contd) | |
| | 12. Lambadi drain (for T. P. Scheme ayacut) |
| | 13. No. 1 drain (Chirala Perala Block) |
| | 14. No. 2 drain (Chirala Perala Block) |
| *III. Nallamada Basin* :- | |
| | 1. Bapatla Easl Tank drain |
| | 2. Bapatla East Swamp drain |
| | 3. Appikatla drain |
| *IV. Tungabhadra Basin* :- | |
| | 1. Tungabhadra drain from 0/0 to 20/2 |
| | 2. Konderu drain |
| | 3. Yeddapalli affluent |
| | 4. Kopalli drain |
| | 5. Yazali drain |
| | 6. Drain along right bank of Commamur Canal from Mile 13/4 to 21/0 |
| | 7. Tenali drain |
| | 8. Peparru affluent |
| | 9. Mopparru affluent |
| | 10. Mantheru drain |
| | 11. Nallavada East affluent |
| | 12. Pedapalli drain |
| | 13. Pandikodu drain No. I and II drains |
| | 14. Polakaluru drain |
| *V. Repalli main Drain Basin* :- | |
| | 1. Kavuru affluent |
| | 2. Konda Venkatappayya drain |
| | 3. Penukalva drain |
| | 4. Pedamatilapudi drain |
| *VI. Bhattiprolu Drain Basin* :- | |
| | 1. Revikampadu affluent |
| | 2. Chinapuliverru affluent |
| | 3. Pullikona affluent |
| | 4. Jagajjern affluent |
| | 5. Penumudi drain |

| (1) | (2) |
|---|---|

*VI. Bhattiprolu Drain Basin* :–(contd.)

6. Jennakalva and Tungakalva drain
7. Singupalem drain
8. Badekalva drain
9. Pakalagadi drain
10. Kollipara drain
11. Uppudi drain
12. Nalluripalem drain
13. Visweswaram drain

*VII. Kollimerla Basin*:

1. Nakkavagu Upper Arm
2. Gallavagu No. 1 of Appapuram channel system.

ANNEXURE–III

STATEMENT SHOWING THE LIST OF DRAINS PROPOSED TO BE IMPROVED DURING 1969–'70 IN WEST GODAVARI DISTRICT

*Major Drains*:

1. Ramileru drain
2. Pedapadu drain
3. Vatluru drain
4. Thokalapalli drain
5. Buckleys drain
6. Gonteru drain
7. Gunipadu south drain

*Medium Drains* :

8. Polimeratippa straight cut
9. Rajucodu drain
10. Neelacodu drain
11. Chinakapavaram drain
12. Mortha drain

*Minor Drains* :

13. Abbirajupalem drain
14. Poduru drain
15. Kummarapalem drain

| (1) | (2) |
|---|---|

*Minor Drains* :-(contd)

16. No 3 escape drain
17. Madugu drain
18. Kovalli drain
19. Mandachedu drain
20. Burugubanda dratn
21. Mondecodu drain
22. Mogalthur drain
23. Bondada drain
24. Rudrajakodu drain
25. Samistrigudem drain

ANNEXURE-IV

STATEMENT SHOWING THE LIST OF DRAINS PROPOSED TO BE IMPROVED DURING 1969-'70 IN EAST GODAVARI DISTRICT

*Major Drians* :

1. Biccavolu drain (G. E. Delta)
2. Panchanadi drain (G. C. Delta)
3. Lower Kowsika drain (G. C. Delta)

*Medium Drains* :

4. Vepachettu drain (G. C.)
5. Rameswaram drain (G. R.)
6. (a) Bendamuru lanka North drain (G. C.)
   (1) Venturu suplus weir drain (G. E.)
   (2) Kaleru drain (G. E.)
   (3) Muclava drain (G. E.)
   (4) Yendamuru drain (G. E.)
   (5) Kurada drain (C. E.)
   (6) Gangavaram drain (G. E.)
   (7) Nalluru drain (G. E.)
   (8) Kanakalakodu (G. E)

*Minor Drains* :-

6. Dabbandala (G. C.)
7. Polimeracodu (G. C.)
8. Thaticalva Rallacalva (G. C.)
9. Old Anapalamma drain (G. E.)
10. Kunduru drain (G. E.)
11. Machavaram drain (G. E.)
12. Vadlamuru drain (G. E.)

| (1) | (2) |
|---|---|
| *Miner Drains* :-(contd.) | |
| 13. | Utrumilli drain (G. E.) |
| 14. | Venkatayyapalem drain(G. E.) |
| 15. | Muchumilli drain (G. E.) |
| 16. | Draksharam drain (G. E.) |
| 17. | Raju drain (G. E.) |
| 18. | Kandulapalem drain (G. E.) |
| 19. | Pasalapudi drain (G. E.) |
| 20. | Bhimakrosupalem drain (G. E.) |
| 21. | Hasanabadava drain (G. E.) |
| 22. | Deddampeta drain (G. E.) |
| 23. | Sarlapudi drain (G. E.) |
| 24. | Pillanka north drain (G. E.) |
| 25. | Kapileswarapuram drain (G. E.) |
| 26. | Kondayya drain (G. E.) |
| 27. | Atreya drain (G. E.) |
| 28. | Alamur drain (G. E.) |
| 29. | Raju surplus weir drain (G. E.) |
| 30. | Jillevani No. 1. drain (G. E.) |
| 31 | Jillevani No. 2 drain (G. E.) |
| 32. | Uppangala drain (G. E.) |
| 33. | Injaram drain (G. E.) |
| 34. | Sahapuram drain (G. E ) |
| 35. | Bhavaram drain (G. E.) |
| 36. | Karapa drain (G. E.) |
| 37. | Rachabadava drain (G. E.) |
| 38. | Dwarapudi drain (G. E.) |
| 39. | Old Vulapalli drain (G. E.) |
| 40. | Anaparti drain (G. E.) |
| 41. | Chintapalli drain (G. E.) |
| 42. | Pilligunta drain (G. E.) |
| 43. | Somapalli drain (G. C.) |
| 44. | Nagamaiah No. 2 drain (G. C.) |

| (1) | (2) |
|---|---|
| 45. | Perumalacalva drain (G. C.) |
| 46. | Nerallachedu drain (G. C.) |
| 47. | Ramarajulanka drain (G. C.) |
| 48. | Rachedodu drain (G. C.) |
| 49. | Sirigatlapalli drain (G. C.) |
| 50. | Devaguptam drain (G. C.) |
| 51. | Allavaram drain (G. C.) |
| 52. | Samanthakuru drain (G. C.) |
| 53. | Chunchula drain (G. C.) |

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— అధ్యక్షా, మూడు కోట్లు కేటాయించామని అన్నారు. ఇప్పటికు ఇందులో ఇదివరకు ఏమైనా ఖర్చు పెట్టారా? ఖర్చు పెడితే ఎక్కడ ఖర్చు పెట్టారు? తరువాత ఈ డ్రెడ్జర్సు అన్నారు. ఇవి ఎక్కడెక్కడ పని చేస్తున్నాయి?

శ్రీ ఆర్. నారపరెడ్డి :— ఈస్ట్ గోదావరిలో ఒక డ్రెయిన్‌లో ఒక డ్రెడ్జర్ పనిచేస్తున్నదండి. వెస్ట్ గోదావరిలో గుడిపూడి సౌత్ డ్రెయిన్‌లో ఒక డ్రెడ్జర్ పనిచేస్తున్నది. కృష్ణా జిల్లాలో గుండేరు అండ్ శివగంగ డ్రెయిన్‌లో రెండు డ్రెడ్జర్సు పనిచేస్తున్నాయి, గుంటూరు జిల్లాలో గుండేసు డ్రెయిన్‌లో ఒక డ్రెడ్జర్ పనిచేస్తున్నది.

శ్రీ ఆర్. సత్యనారాయణ రాజు :—ఎంత ఖర్చు పెట్టారు అనే దానికి సమాధానం రాలేదు.

శ్రీ ఆర్. నారపరెడ్డి :—దాదాపు ఒక కోటి రూపాయలు పైగా అప్పుడే ఖర్చుపెట్టడం జరిగింది. మొత్తము మూడు కోట్ల రూపాయలు మార్చి ఆఖరు లోపల ఖర్చుపెట్టడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

శ్రీ కె. రామనాథం :—క్రిష్ణా ఈస్టర్న్ డెల్టాలో పెద్దలంకా డ్రెయిన్. పెద్ద కుముదేరు డ్రెయిన్, చిన్న కుముదేరు డ్రెయిన్ 69-70లో తీసుకోనేదానికి ప్రపోజల్స్ ఉన్నట్లు ఉందండి, అది కరెక్టా?

శ్రీ ఆర్. నారపరెడ్డి :—ఇవన్నీ తీసుకోవడం జరిగిందండి, అందులో కొంత రెండవపంట నీరు ఇచ్చినందువలన, నీరు ఉండి పని చేయడానికి అవకాశము లేకపోతే కొంచెము ఆలస్యము జరిగి ఉండవచ్చు, తప్పకుండా ఆ పనులన్నీ జరగుతాయి.

డా. టి. వి. ఎస్. చలపతిరావు: —బుడమేరువంటి పెద్ద వాగు వల్ల డ్రయినేజ్ ప్రమాదం ఎక్కువగా వస్తుంది. ఈ చిన్న డ్రయిన్స్ కు మీరు ఖర్చుచేసినా పెద్దవి అట్లాగే ఉంచితే ఈచిన్నవి చేసిన ఫలితం ఏమీ కనబడదు.

అందుచేత ఈబుడమేరు ముంపు నివారించడానికి ప్రయారిటీఇచ్చి ఎందుకు ఖర్చు చేయకూడదు ? ఇలా ఎందుకుచేస్తున్నారు ?

శ్రీ ఆర్. నారపరెడ్డి: —డ్రయిన్స్‌కు సంబంధించి, మేజర్ డ్రయిన్స్, మీడియమ్ డ్రయిన్స్ ముఖ్యమైన రిజర్వాయర్స్ చేయుటమే ప్రభుత్వధ్యేయము. ఎస్టిమేట్స్ సిద్ధంగా ఉన్నవాటిని ముందుచేస్తున్నాము. ముఖ్యంగా రైతులకు ముఖ్యమైనవి ఇమీడియట్ రిలీఫ్ ఉండేవాటికి ప్రయారిటీ ఇచ్చి చేస్తున్నాము. ఏదో ప్రత్యేకంగా ఒకపనిచేయాలి, ఒకపని చేయకూడదు అనే ధోరణిలో పనులు జరగటంలేదు.

డా. టి. వి. ఎస్. చలపతిరావు: —బుడమేరును అట్లాగేఉంచి, ఈచిన్నవి మీరుచేస్తే ఈచిన్నవాటిపై పెట్టినడబ్బుఅంతా దండగ అవుతుంది. బుడమేరులో కొట్టుకుపోతుంది, అందువల్ల దానికి ఎందుకు ప్రయారిటీ ఇవ్వలేదని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. నారపరెడ్డి: —కృష్ణాజిల్లాలో రైతుల సమావేశం ఏర్పాటుచేసి వారి భావాలు తెలుసుకొని, అక్కడ ఉపయోగాలు తెలుసుకొని ప్లానులు తీసుకొన్నాము. బెజవాడలో వారు కూర్చుని, వ్యవసాయసమస్యలు తెలుసుకోకుండా మాట్లాడితే ప్రయోజనంలేదు.

## WRITEN ANSWES TO QUESTIONS.

### COMPLETION OF ROAD AT AMANAGALLU

324—

*94 (2207) Q.—Sri N. Raghava Reddy :—Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) the reasons for not completing a distance of 1½ mile road at the suburs of Amangallu on the road from Miryalaguda to Tekumatla bridge in Nalgonda district (being cons ructed from T. R. C. funds) after completing a distance of sixteen miles on either side ; and

(b) whether the Government are aware of the fact that there is no alternative road to all the concerned villages since the formation of the ayacut of musi project ?

A :—

(a) Due to land disputes.

(b) Yes, Sir.

### SEPARATE UNIVERSITY FOR TELANGANA DISTRICTS

326—

*525 (2557) Q.—Sarvasri G. Sivaiah and P. O. Satyanarayana Raju :— Will the hon. Minister for education be pleased to state ;

(a) whether the Government of Andhra Pradesh propose to start separate University for Telangana Districts in the name of Kakateeya University which may be established either at Warangal or at any other place in Telangana ; and

(b) if so, when ?

A :—

(a) There is no such proposal at present, Sir.

(b) Does not arise.

STARTING OF A CENTRAL UNIVERSITY AT HYDERABAD

327—

* 696 Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether there is any representation to the Government for starting a Central University at Hyderabad to cater to the educational needs of people of all regions of the State and also of other States ; and

(b) if so, the action taken ?

A :—

(a) No Sir.

(b) Does not arise.

INTER-STATE ROUTES

330 —

*45 (1767) Q.—Sri P. O. Satyanarayana Raju :—Will the hon. Minister for Transport be pleased to state :

(a) the number of inter-State routes granted in our State during tho year 1968-69,

(b) number of such routes granted to private fleet owners; and

(c) whether the Government would make it a policy to take over the inter-State routes?

A :—

(a) Thirteen.

(b) Five permits were granted to private fleet owners ; six to non-fleet owners and two to the Andhra Pradesh State Road Transport Corporation.

(c) No, Sir.

PLYING OF BUSES FROM CHITTOOR TO MADRAS

331—

* 1004 Q—Sri V. Muniswamappa:—Will the hon. Minister for Transport be pleased to state :

(a) whether there is any agreement between Madras Government and Andhra Pradesh Government so that each of the Governments may ply two buses from Chittoor to Madras :

(b) whether the Government are aware that the delay so far caused in plying the buses has resulted in severe inconvenience to the business people and others :

(c) whether the Government are also aware of the fact that some persons have monopolised this route and are plying vehicle on this road ; and

(d) if so, whether the Government will taken steps to ply the Road Transport Corporation buses immediately ?

A :—

(a) and (b) Yes, Sir.

(c) No, Sir.

(d) The approval of the scheme published by the Andhra Pradesh State Road Transport Corporation in respect of route Chittoor to Madras is pending with the Government of Tamil Nadu.

### SECOND GHAT ROAD

333—

* 55 (1783) Q.—Sri Agarala Eswara Reddy :—Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether the work on the Second Ghat Road was stopped as a sequel to the directions of the T. T. Devasthanams Board ;

(b) if so, the reasons therefor ; and

(c) the amount spent so far on it and the work turned out ?

A :—

(a) The construction work was temporarily stayed by Government, and not by the T. T. Devasthanams Board, in May 1969 and stay orders were vacated in August 1969.

(b) It was decided that the merits of laying the Second Ghat Road and widening the existing Ghat Road should be studied and the work relating to the former should be stayed till the study is completed.

(c) The work of formation of the Second Ghat Road from miles 0/0 to 5/0 and 9/0 to 10/4 is in progress and the value of work turned out till the end of November 1969 in Rs. 6 lakhs.

### RENOVATION COMMITTEE FOR BHADRACHALAM TEMPLE

334—

* 156 Q.—Sri P. O. Satyanarayana Raju :—Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether the Renovation Committee of Bhadrachalam Sri Rama Temple has been reconstituted ;

(b) if so, the names of members of the new Committee; and

(c) the progress of the work of renovation made so for?

A :--

(a) and (b): Sri Bhadrachala Seetaramalaya Uddharana Sangham was reconstituted in G.O. Ms. No. 161, Home, dated 27-1-1965 with the following members:—

(1) Sri L. Narasayya, District Congress Committee, Khammam, Chairman of the Renevation Committee.

(2) Sri M. Anandam, Ex - M. L. C.

(3) Sri Neelam Raju Venkata Seesayya, Former Editor, Andhra Prabha, Vijayawada.

(4) Sri T. V. Raghavulu, M. L. A.

(5) Sri Tellakula Jalayya, Guntur.

(6) Sri Jalagam Kondala Rao, Khammam.

(7) Sri M. Dayananda Saraswathi Rao, B.A., B.L., Bhadrachalam.

(8) Sri Tarka Vidyalankara Sri Anumula Ramanadhar Sastry, Lingampally, Hyderabad.

(9) Sri Pinnamaneni Koteswara Rao, Krishna district.

(c) The reconstituted Renovation Committee could not show any appreciable progress as it did not collect any amounts on their own. The renovation programme which was started earlier has almost been completed except the construction of Ramadas Dhyana Mandiram and the present Committee has only been attending to this work, which is in progress. Due to paucity of funds, this work also could not be completed so far.

ASSIGNMENT OF LAND TO HARIJANS OF VELLANTI VILLAGE, NELLORE DISTCICT

388—

* 1389 Q.—Sri S. Vemayya:—Will the hon. Minister for Forests be pleased to state:

(a) whether Government are in receipt of a representation from Sri S. Vemayya, M.L.A.; dated 2-10-1969 regarding assignment of S. No. 361-C (measuring 50 acres) to the Harijans of Vellanti village, Nellore district (*vide* Government letter No. 4109/Forest. I /69-2, dated 13-11-1969); and

(b) if so, the action taken thereon?

A :—

(a) Yes, Sir.

(b) The matter is under the consideration of the Government.

## MOTUKONDALA RESERVOIR

339—

* 867 (1727-R) Q.—Sri Dhanenkula Narasimham :—Will the hon. Minister for Minor Irrigation be pleased to state :

(a) whether it has come to the notice of the Government that the work of Motukondala Reservoir being constructed across Marrivutlavagu in Udayagiri Taluk, Nellore District has been discontinued;

(b) if so, why ; and

(c) when the work is likely to be taken up again ?

A :—

(a) Yes, Sir.

(b) The work was stopped due to paucity of funds.

(c) The revised estimate is under consideration and the work will be resumed soon aft r clearance is give to the Revised Estimate.

## TULARAM PROJECT

340—

* 413 (2426) Q.— Sri Teegala Satyanarayana Rao:— Will the Hon. Minister for Minor Irrigation be pleased to state:

(a) whether a Memorandum has been submitted by Sri B.N. Gupta to the honourable Minister for Irrigation on 19-10-1968, for the restoration of Tularam tank belonging to the period of Kakathiya dynasty in Yellandu Taluk, Khammam District ;

(b) whether it is a fact that either the Nizam's Government or the Andhra Pradesh Government have sanctioned a sum of Rs. 8,55,000 for the abovework; and

(c) if so, when the work will be taken up?

A:—

(a) Yes, Sir.

(b) No, Sir.

(c) The scheme contemplated in 1950 for Rs.8 55 lakhs was found not feasible since a major portion of the ayacut would fall in reserved forest area. Subsequently, proposals framed for Rs. 19.00 lakhs to irrigate 1000 acres were found to be unremunerative. The feasibility of taking up a diversion scheme about one mile below the Tularam Project site is being examined. Hence it is too early to state when the scheme will be taken up.

## POINTS OF INFORMATION

### *re:* CHANGE IN PARTY POSITION

Mr. Speaker:—I have received the following letter from Sri J. Thippaswami, addressed to the hon'ble Speaker, Legislative Assembly, Hyderabad.

"Respected Sir,

I am deeply disappointed at the attitude of the Swatantra Party towards the Preventive Detention Bill and I feel convinced that the preventive detention of persons who are engaged in creating law and order problems, is essential for the safety of the people of the State I am also surprised at the Swatantra Party supporting a separate Telangana Movement which is against the wishes of all the people of Andhra Pradesh. I therefore resign my membership of the Swatantra Party.

Yours faithfully,

J. THIPPA SWAMI, M.L.A.

శ్రీ జి లచ్చన్న (సోంపేట):—అధ్యక్షా, ఇపుడు మీరు ఎనౌన్స్ చేస్తున్నది. 15 రోజులక్రిందటనే పత్రికలలో వచ్చింది. ఇప్పుడు కొత్తగా చెబితే—మరొక తిప్పస్వామి వచ్చారేమోనని అనుకొంటాము.

డా. టి.వి.ఎస్. చలపతిరావు:—అధ్యక్షా, కాన్‌స్టిట్యూషనల్ మేటర్ సంబంధించి ఒకటి రెయిజ్ చేయదలచుకొన్నాను. డిప్యూటీ స్పీకర్‌గారు ఉన్నప్పుడు చెప్పాను. వారు ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు రెయిజ్ చేయమన్నారు. తమరు అనుమతి ఇస్తే చెబుతాను.

మిస్టర్ స్పీకర్:—అది ఏమిటి?

### *re:* BHARGAVA COMMITTEE REPORT

Dr. T.V.S. Chalpathi Rao:-Sir, the administration of the State is carried on by the Governor assisted by the Council of Ministers headed by the Chief Minister. As you know, Sir, the Governor addresses every year both the Houses of the Legislature under Article 176 of the Constitution. Therefore, his address is a very important and sanctified document. It is not something like a file of the Government or any other statement of a Minister made elsewhere, other than this House. That Address of November 1968 has made a mention about the surpluses that have accumulated during the third plan period in favour of Telangana. Now, Sir, the finding of the Bhargava Committee disclosed quite a different matter. While the Governor mentioned that the surpluses were about Rs. 30 crores, the Bhargava Committee did not say that. If you permit me to read that portion of the Governor's Address, I will do so.

Mr. Speaker:—Not necessary.

Dr. T.V.S. Chalapathi Rao:—They said that Rs. 30 54 Crores have accumulated during the thrid plan period; for the same corresponding period Mr. Bhargava Committee said that it was only Rs. 16 crores and odd.

Mr. Speaker :—What is the point you are driving at ?

Dr. T.V.S. Chalapathi Rao :—The point I am driving at is, the Government have misled the Governor and through him misled both the Houses of the Legislature, and it means misleading the House. And that too, when the Head of the State is the Governor, it is not an ordinary contempt of the House; it is, in fact, contempt, of the House, contempt of the Governor and contempt of the Constitution, and the cumulative effect of all this makes them forfeit their right to continue in office. So, this is a very gross misdeed. There is another important point. The other day, I requested the Chief Minister in the form of a supplementary question what was the finding of the Bhargava Committee and whether the Government .

Mr. Speaker :- In all these things the *Mens Rea*, the guilty mind, the intention behind, is important.

Dr. T. V. S. Chalapathi Rao :—When the Governor has committed himself that the surpluses during the third plan period are Rs.30 crores and when the High Power Committee was appointed by the Government of India, the Government has not taken any pains to establish their case before the Bhargava Committee.

Mr. Speaker :—I cannot express an opinion. I am only saying that there is going to be discussion on the Bhargava Committee Report and when the discussion is taken up, you can certainly raise this point.

Dr. T. V. S. Chalapathi Rao :—This cannot wait till then.

Mr. Speaker :—Why not? You can raise the constitutional issue.

శ్రీ జి. లచ్చన్న:— భార్గవా కమిటీ చెప్పిన ఫిగర్స్ కరెక్టా, కాదా, అన్నది, ఆ మెరిట్స్ డిమెరిట్స్ ఆ రిపోర్టుపై చర్చ సందర్భంలో డిస్కస్ చేయవచ్చును కాని-ఇపుడు చలపతిరావుగారు లేవదీసిన సమస్య వేరు. మంత్రిగారు కావాలని గవర్నమెంట్‌ను మిస్‌లీడ్ చేసి హౌస్‌కు మిస్‌లీడింగ్ ఇన్‌ఫర్మేషన్ ఇవ్వటం తప్పు అవునా, కాదా అన్న పాయింట్ మీదవారు మాట్లాడుతున్నారు. భార్గవా కమిటీ చెప్పింది కరెక్టా, కాదా అన్నది ఆ రిపోర్టుపై చర్చ సందర్భంలో చెప్పవచ్చును.

Mr. Speaker :- The Bhargava Committee Report is going to be discussed on a particular date to be fixed in consultation with the Leaders of Parties. At that time, you can certainly raise this point.

Dr. T. V. S. Chalapathi Rao :—This cannot brook any delay. Here is a reference from May's parliamentary practice. Please permit me to read from it You cannot dismiss peremptorily and this cannot wait for the date.

Mr. Speaker : – Who told you that there is no constitutional point. Why do you presume things which I have not said. I am not presuming. Did I ever say that there is no constitutional point ?

Dr. T. V. S. Chalapathi Rao :—There is a constitutional point.

Mr. Speaker :—There might be a constitutional point. I want you to raise it at the Proper time.

Dr. T.V.S. Chalapathi Rao :—The Government is guilty of the Constitution, the Governor and the House. Can we wait till the debate takes place ? Supposing the debate is postponed should it go scot-free? Please permit me to read from May's Parliamentary Practice.

Mr. Speaker :—In my opinion, all that can be said on the point raised by you is that the Government through the Governor is misleading the House and it amounts to a contempt of the House. Am I right ?

Dr. T.V.S. Chalapathi Rao :—Correctly.

Mr. Speaker :—Whether the Government has deliberately done it or based on the information furnished to them they have done it, that is a matter which has got to be gone into.

Dr T.V.S. Chalapathi Rao :—It was done delibrerately. Please Permit me to dilate on this a little further. The custodian of the monies of this State is the Accountant General and he issues every year certified accounts.

Mr. Speaker :—Kindly give notice for contempt of the House; I will consider it.

Dr. T.V.S. Chalapathi Rao :—Under what rule ?

Mr. Speaker :—Breach of privilege or contempt of the House, both come under the same thing.

Dr. T.V.S. Chalapathi Rao :—You want me to give notice ?

Mr. Speaker :—Yes.

Dr. T.V.S. Chalapathi Rao :—Thank you, Sir.

*re:*—NON-PAYMENT OF SALARIES TO TEACHERS BY THE B.D.O., KUPPAM.

Sri D. Venkatesam :—Sir, with your permission I want to raise one important matter regarding non-paymement of salaries to teachers by Kuppam Block Development Officer. The teachrs have to enjoy their Sivarathri festival tomarrow. The Headmasters were given a circular by the B.D.O. The teachers are directed to give particulars of Family Planning cases registered and operations so far conducted immediately.

"They are directed to submit the particulars of the Family Planning cases registered and operated so far in the form prescribed immediately, to this office. They have been directed in this office Roc. F/91/70 dated 3-2-70 to submit the daily reports on the achievement, daily. But none of the Headmasters are submitting the reports called for to this office so far. Hence they are directed to submit the daily reports about the achievement of the Family Planning cases, daily to this office, failing which drastic suitable action will be taken against the defaulters." అని ఇస్తూ కనీసం వారికి శాలరీస్ పే చేయకుండా ఉన్నందు వల్ల టీచర్స్ బాధపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే ఆదేశాలు పంపించి వారికి శాలరీస్ ఇప్పించండి.

అసైన్‌మెంట్ తాసిల్దార్లు రైతులకు భూములు యిస్తాము, మీకు అసైన్‌మెంట్ యిస్తాము అని 40 ఏండ్లు, 50 ఏండ్లు అయిన వారిని తీసుకవచ్చి ఆపరేట్ చేయడం, తరువాత వారికి న్యుమోనియా వగైరా రావడం వాళ్లు హాస్పటల్‌లో ఉండడం జరుగుతున్నాయి. కంపల్సరీగా టీచర్స్ చేయలేదని చెప్పి వాళ్ల శాలరీస్ యివ్వకపోవడం చాల అవమానకరంగా యున్నది. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొని బి.డి.ఒ. గారికి శాలరీస్ డిస్ట్రిబ్యూట్ చేసే దానికి ఏదైనా సందేశాలు పంపుతుందా అని అడుగుతున్నాను. ఫ్యామిలి ప్లానింగ్ ఆపరేషన్ కేసులు తేలేదని జీతాలు యివ్వనటువంటి దురవస్థ ఎందుకు వచ్చింది అంటున్నాను. I do not know what business the Block Development Officer has to give instructions to teachers to bring 5 cases atleast. I want reply from the Government.

Mr. Speaker : – There is one Call Attention Notice by Sri D. Venkatesam regarding the raid by Mysore State Police on certain villages in Kuppam taluk

Sri D. Venkatesam :—I want an answer from the Government.

Mr. Speaker :-Kinly give notice and I will ask the hon. Minister to make a statement. There is no time and I will ask the Deputy Chief Minister to make a statement in this regard. I am extremely sorry...... . . .I do not know who is the concerned Minister with regard to making arrangements for tomorrow's trip.

Sri J. Vengal Rao :—I am not concerned with it.

డా. టి. ఎస్. మూర్తి :—ఫ్యామిలి ప్లానింగ్ ఆపరేషన్ చేసుకుంటారా? లేకపోతే మీ జీతాలు యివ్వము అని అంటున్నారు.

Mr. Speaker :—Kindly raise this issue by way of a short notice question. I will ask the Minister to answer tomorrow.

శ్రీ డి. వెంకటేశం :—6, 7 తారీఖులు శెలవులు. 9 వ తారీఖు వస్తుంది. జీతాలు యివ్వకుండా ఉంటే ఎట్లా? పండుగ రోజులు వస్తున్నాయి. కాల్ అటెన్షన్ నోటీసు యివ్వమంటే ఎట్లా ?

Mr. Speaker : –What were you doing yesterday and day before? You could have raised this yesterday.

(At this stage, many members were seen standing)

## BUSINESS OF THE HOUSE

శ్రీ పి. సుబ్బయ్య :—పోయిన శాసనసభలో చీఫ్ సెక్రటరి ఎమ్. టి. రాజుగారిపైన తమరికి ఒక పెటిషన్ అందజేశాము. దానికి ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే—

Mr. Speaker :—I request you all to resume your seats. It is now 10.25 a.m.

(At this stage, hon. Members Sri D. Venkatesam, Sri N. Raghava Reddy and Sri P. Subbaiah were seen standing)

Mr. Speaker :—I am extremely sorry.

శ్రీ పి. సుబ్బయ్య :—మాకు కార్డులు పంపించారు. విచారణకుగాను అసెంబ్లి జరిగే రోజులలో మేము అవైలబుల్ గా ఉంటాము. మాదగ్గర మెటీరియల్ కూడ ఉంటుంది. మేము తప్పకుండా తెలుసుకుంటాము అని చెప్పాను. అసెంబ్లీ జరిగే రోజులలో మమ్ములను అనకోనేలేదు.

Mr. Speaker :—I will ask them to send a reminder.

శ్రీ ఎస్. వేమయ్య: —నాగార్జున ఇంజనీరింగు కాలేజీలో డిప్లొమా హోల్డర్స్‌ను చేర్చుకొనేదానికి లాస్టు డేటు ఫిక్సుచేశారు. రేపటితో అయి పోతుంది. ఇంతవరకు 20 సీట్సు యిస్తారని మంత్రిగారు చెప్పారు. సంతోషమే. ఆపిల్లలుఅంతా తిరుగుతున్నారు. లాస్టుడేటు ఎల్లుండితో అయిపోతుంది. అది గవర్నమెంటు దృష్టికి తీసుకువస్తున్నాను. వెంటనే ఆర్డర్ యిస్తే వాళ్లు చేరడమో, పోవడమో తేలుతుంది. అందువల్ల తమద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను ఏదోఒకటి చెప్పాలి. 20 సీట్సు అని ఎడ్యుకేషన్ మినిష్టరు కాల్ అటెన్షన్ నోటీసుమీద చెప్పారు. అది ఫుల్‌ఫిల్ కాలేదు.

## CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

re:- RAID BY THE MYSORE STATE POLICE ON CERTAIN VILLAGES IN KUPPAM TALUK.

శ్రీ డి. వెంకటేశం : - అధ్యక్షా, చిత్తూరుజిల్లా కుప్పం తాలూకా ఒక ప్రక్కన మద్రాసు రాష్ట్రంతో చుట్టబడి, ఒకప్రక్కన మైసూరురాష్ట్రంతో చుట్టబడియున్నది. రాబర్టుసన్ పేట పోలీసుస్టేషన్, కోలారు గోల్డుఫీల్డు అనే పోలీసుస్టేషన్‌నుంచి మైసూరుస్టేట్ పోలీసువారు 14-1-70వ తేదీ రాత్రి దాదాపు ఒంటిగంటకు కర్లగడ్డ అనే గ్రామంపై దాడిచేయడం జరిగింది. ఆగ్రామంపై దాడిచేసి ఓడెప్ప సన్ ఆఫ్ లాలప్ప, మొనెప్ప సన్ ఆఫ్ మునియప్ప చినతాయప్ప సన్ ఆఫ్ మొనెప్ప, చిన్నప్ప సన్ ఆఫ్ శ్రీమునిస్వామి అనే వ్యక్తులను 14వ తేదీ రాత్రి అరెస్టుచేసి తీసుకుపోవడం జరిగింది. 15వ తేదీ ఉదయం ఆ గ్రామస్థులు నిన్నటిరాత్రి మైసూరు పోలీసువారు మాగ్రామముపై దాడిచేసి ఫలాన వ్యక్తులను పిలుచుకపోయారని మన ఆంధ్రప్రదేశ్ స్టేటు బోర్డరులో ఉన్న రాళ్ళబోడుగిరి పోలీసు స్టేషన్‌లో తెలియజేయడంజరిగింది. కాని ఈ ప్రభుత్వం వారి ఫిర్యాదులను ఏమి గమనించు కోలేదు. మళ్ళీ మైసూరుస్టేట్ పోలీసువారు 15-1-70వ తేదీన రాత్రి అదే కర్లగడ్డ గ్రామాన్ని దాడిచేసి నక్కలపల్లి మొనప్ప సన్ ఆఫ్ చిన్నప్ప, రామప్ప సన్ ఆఫ్ నామాలప్ప, చిన్నప్ప సన్ ఆఫ్ వెంకటేశు, నామాచారి అనే నలుగురినికూడ పిలుచుకుపోవడం జరిగింది. 15వ తేదీ రాత్రినుంచి 18వ తేదీ వరకు వారిని నానా హింసలుపెట్టి, తరువాత ఆ గ్రామకరణమును, వి. ఎమ్. గారిని, సర్‌పంచిని పిలిపించి వారిని కూడ బూతులు తిట్టినారు. ఏయొక్క అండర్‌స్టాండింగుతో 18వ తేదీ రాత్రివరకు మూడురోజులు వారిని నానాహింసలు

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు):—అధ్యక్షా, ఈ రోజు electricity అనేది ప్రజలయొక్క నిత్య జీవితంలో చాల అవసరమైనది అని మన అందరికి తెలుసు. ఒక దేశంయొక్క పురోభివృద్ధికి, industrial development కు, రైతాంగంయొక్క అభివృద్ధికి విద్యుత్ నే కొలతబద్ద క్రింద తీసుకోవచ్చునని నేను భావిస్తున్నాను. Electricity ని ఎంతమంది ప్రజలు ఉపయోగించుకుంటున్నారనేది మన రాష్ట్రం యొక్క పురోభివృద్ధికి కొలతబద్దగా చూడవచ్చునని మనవి చేస్తున్నాను. 20 సంవత్సరాలు స్వపరిపాలన వచ్చిన తరువాత ప్రజాప్రభుత్వాలు

వచ్చిన తరువాత మన రాష్ట్రంలో 27 వేల గ్రామాలకు 5 వేల గ్రామాలు electricfy అయినాయి. అది మన రాష్ట్రంయొక్క సూచన అని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రం industrial గా develop కావాలన్నా రైతాంగం వారి resources ను పెంచుకొని వ్యవసాయంమీద maximum income తీయాలంటే current చాల important. 27 వేల గ్రామాలకు 5 వేలు electricfy అయినాయి అంటే మన రాష్ట్ర పురోభివృద్ధికి ఏ విధంగాకూడ చేయలేదు. మనం చాల వెనుకబడి ఉన్నాము. క్రిందనుంచి first లో ఉన్నామనే విషయం సుస్పష్టంగా కనబడుతున్నదని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రం పురోభివృద్ధి కావాలంటే, మన గ్రామాలు ముందంజవేయాలంటే, వ్యవసాయం, పరిశ్రమలు దినదినాభివృద్ధి పొందాలంటే మానవ జీవితంలో విద్యుచ్ఛక్తి చాల ముఖ్యమైనది. మానవునికి హృదయం ఎంత important పార్టో, అదే విధంగా దేశంయొక్క పురోభివృద్ధిలో electricity important role play చేస్తున్నది. అలాంటి current 5 వేల గ్రామాలకు యిచ్చాము అని అసెంబ్లీలో చెప్పుకుంటున్నాము అంటే అది పురోభివృద్ధికంటె తిరోగమనానికే ఎక్కువ సూచనలు చేస్తున్నదని మనవిచేస్తున్నాను. మంత్రిగారు క్రొత్తగా వచ్చారు. వీరు ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని rural electrification, రైతులకు వ్యవసాయానికి current యిచ్చేటట్లుగా rules conditions చేయాలి. ప్రజలు ఈ రకంగా శ్రమదానం చేస్తేనే, ఈ రకంగా గ్యారంటీ యిస్తేనే, లేకపోతే డబ్బు అంతా మీరు ఇస్తేనే మేము కడతాము అని. శివయ్యగారు చెప్పినట్లు షైలాక్ తత్వం, వడ్డీ వ్యాపారి మాదిరి, నీవు ముందరే నాకు వడ్డీ చెల్లించాలి, లేకపోతే నీకు యిచ్చేడబ్బులో వడ్డీ తగ్గించుకుంటాను అనే భావన కాకుండా, మన ప్రజలకు రైతులకు ఉపకారం చేయాలని ప్రభుత్వమే ముందంజవేసి ఎక్కడైతే poverty ఉన్నదో, ఎక్కడైతే తన కాళ్లమీద ప్రజలు ఉండలేరో వారికి గవర్నమెంటే advance అయి electrify చేయాలిగాని మీరు ముందరే loan యివ్వండి, మీరు ముందరే L. M. B. లో మీ ఆస్థులన్నీ తాకట్టు పెట్టండి. లేకపోతే మీరు ముందర శ్రమదానం చేయండి. లేకపోతే యింత current కాలుస్తామని గ్యారంటీ యివ్వండి. కాల్చినా కాల్చక పోయిన మీరు డబ్బు యివ్వండి అనే rigid policy చాల అన్యాయమైనదని మనవి చేస్తున్నాను ప్రజలే శ్రమదానం చేస్తున్నారు. ప్రజలే డబ్బు యిస్తున్నారు. ప్రజలే అన్నీ చేస్తున్నారు. గవర్నమెంటు ఎక్కడా ఈ ప్రాంతంలో స్వంతడబ్బు పెట్టలేదు. ఎక్కడైనాగాని through Land Martgage Banks, రైతులు స్వయంగా even single nayapaise ప్రభుత్వం యివ్వకుండా డబ్బు యిచ్చి పెట్టుకొన్నారు. ఏ కారణంచేతనైనా పాయింట్ పని చేయకపోతే, meter పని చేయకపోతే he must be paid completely అనేతత్వం చాల అన్యాయం. మేమే అన్నీ చేస్తే యీనాడు corporation ఏమి అంటున్నది అంటే—మీరు ఉపయోగించుకోకపోయినా, మీరు కాల్చినా, కాల్చకపోయినా. నీరు వున్నా లేకపోయినా మాకు డబ్బు compulsory గా without any reservation కట్టాలని చెపుతున్నది. అది మన ప్రభుత్వంయొక్క పాలసికి, సిద్ధాంతానికి చాల అన్యాయము. నిజంగా గ్రామాల ప్రజలకు ఉపకారం చేయాలని అనుకుంటు

న్నారా ? Corporation maximum డబ్బు గుంజాలనేతత్వం నాకు అర్థం కావడంలేదు ఈ విషయంలో మంత్రిగారు వెంటనే policy ని మార్చుకోవాలని మనవి చేస్తున్నాను ఫ్యాక్టరీలకు corporation వారు be efit చేస్తున్నారు అని ఈమధ్యనే నాకు తెలిసినది. Maximum load కనుక ఏ ఫ్యాక్టరీలో యజమాని కాలిస్తే దానికంటె ఎక్కువ చెల్లించడం అవసరం లేదనే principle ను corporation పెడుతున్నారని మిత్రుడు చెప్పారు. అదే నిజం అయితే చాల అన్యాయమని మనవిచేస్తున్నాను. లక్షలు, కోట్లు వ్యాపారంచేసే ఫ్యాక్టరీ యజమానులకు maximum limit పెట్టి వాళ్ళకు ఆ facility యివ్వడం చాల అన్యాయం. రైతులకు ఎంత తక్కువకు supply చేయగలిగితే అది దేశానికి పురోభివృద్ధి అవుతుందిగాని కోటానుకోట్లు ఉండే ఫ్యాక్టరీ యజమానులకు యింతకంటె ఎక్కువ కాలిస్తే అదంతా కట్టనవసరంలేదనే principle పెట్టినట్లయితే దేశానికి అన్యాయం చేసినట్లు అవుతుంది. ఆ principle మానివేసి, రైతులకు minimum system తీసివేసి minimum rate తో రైతులకు యిచ్చే విధానం చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి (ప్రత్తికొండ) :—అధ్యక్షా, ఈ విద్యుచ్ఛక్తి demand చూస్తే క్షామ పీడిత ప్రాంతాలకు చాల ఆశాభంగం కలుగుతుంది. ఈ సంవత్సరం మధ్యనుంచి అసలు ఉత్పాదన అయ్యే విద్యుచ్ఛక్తే తక్కువ అయిపోతుంది. వచ్చే సంవత్సరం క్రొత్త గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా ఉంటుందో లేదోననే నిరాశాపూరం ఏర్పడుతున్నది. క్షామ పీడిత ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరాతప్ప యితరత్రా ఏ విధంగాకూడ సహాయపడడానికి వీలులేదు. ఈ ప్రాంతాలయొక్క అభివృద్ధికి యిక్కడ ఏమైనా ప్రాజెక్టులు కట్టినారా ? ప్రాజెక్టులు కట్టడానికి ధనం ఖర్చుపెట్టారా ? లేదు. శ్రీశైలంవంటి power project కు అయినా ఒక పంచవర్ష ప్రణాళికలో పూర్తి కావలసిన ధనాన్ని కేటాయించినారా అంటే లేదు. క్షామ పీడిత ప్రాంతాలలో శాశ్వత క్షామ నివారణ జరగాలంటే విద్యుచ్ఛక్తి సరఫరా మాత్రమే శరణ్యంగాని అన్యథా మార్గం లేదని ప్రభుత్వాలకు తెలుసు. అందరికీ తెలిసిన విషయమే. కాని రాయలసీమవంటి శాశ్వత క్షామ పీడిత ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం విషయంలో మాత్రం ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం చేస్తున్నది. ఒక వైపున వెనుకబడిన ప్రాంతాలను, శాశ్వత క్షామ పీడిత ప్రాంతాలను క్షామం నుండి, వెనుకబడినతనం నుండి విముక్తి చేస్తామని పదే పదే ప్రకటనలు చేస్తూ, రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డువంటి బోర్డులను స్థాపిస్తూ, మమ్ములను మభ్య పెడుతున్నారు; అవసరమైన సహాయమేమీ చేయకుండా, యిటువంటి స్వల్ప సహాయాలతో, వాగ్దానాలతో, మాటలతో మమ్ములను వూరుకోబెట్టడానికి, మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. నాలుగవ పంచవర్ష ప్రణాళికలో 125 కోట్ల రూపాయలు కావాలని మనం చెబితే— పవర్ ఉత్పాదనకు- లేదు, 105 కోట్లతోనే సరిపుచ్చుకోండని సెంట్రల్ గవర్నమెంటు మనకు ప్రణాళిక రచించుకొనడానికి ఒప్పుకొన్నది. ఈ విధంగా మనకు కావలసిన విద్యుచ్ఛక్తి కొరత

ఏర్పడుతూ వుంటే పొరుగు రాష్ట్రాలతో బేరాలకు దిగే దుస్థితిలో పడ్డాము. మద్రాసు నుండి, మైసూరు నుండి తెచ్చుకొనడానికి ప్రయత్నిస్తున్నామని ఇంకా రేటు కుదరలేదని అంటున్నారు. నైవేలి, కల్పకం— మన వాటా సెంట్రల్ గవర్నమెంటుతో తలపడి తెచ్చుకుందామంటే, యింకా ఎన్ని సంవత్సరాలు అయినప్పటికి, తగాదా తెగలేదంటున్నారు. ఇంక మన ప్రభుత్వం ఏ రూపంలో దానిని సాధిస్తుందనే విషయం సందేహంగా వున్నది. విద్యుచ్ఛక్తి ఉత్పాదన నిలవల విషయంలో మాకు చాల నిరాశ కలుగుతున్నది. పైగా ఇప్పుడు వున్న పద్ధతి చూస్తే— ప్రభుత్వ విధానం చాలా లోపభూయిష్టంగా కనబడుతున్నది. సోషలిస్టు సమాజ స్థాపనకు ప్రయత్నిస్తున్నామంటున్నారు; ఆచరణలో మాత్రం అందుకు వ్యతిరేకంగా జరుగుతున్నది. పన్నెండున్నర పర్సెంట్ రెమ్యూనరేషన్ గాని లేదా 125 రూపాయలు ఫ్రీగా యివ్వడంగాని, 1.500 రూపాయలు అప్పుగాగాని, శ్రమదానంగా స్పెషల్ గ్యారంటీ యివ్వాలి అంటున్నారు. లేకపోతే 5 హెచ్ పి. తో సరిపెట్టుకోమంటున్నారు ఇది ఏ విధంగా సరిపోతుంది? అయితే 10 హెచ్. పి. కి గాని, సెవెనండ్ హాఫ్ హెచ్. పి కి గాని, ఎగ్రిమెంటు యివ్వడానికి వీలులేదుఅంటారు. నిజంగా చూస్తే ఎలక్ట్రిసిటీబోర్డు ఆర్థిక దుస్థితి కూడా మాకు తెలుసు. గవర్నమెంటు విధానమే లోపభూయిష్టంగ వున్నదని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఎలక్ట్రిసిటీ బోర్డు ఏమీచేయలేని స్థితిలో వున్నది. మేము 24 పైసలు పెట్టి ఒక యూనిటు కొని 12 పైసలకు విక్రయిస్తే మాకు నష్టం వస్తుంది, అని వారి కష్టనష్టాలను గూర్చి వారు వివరిస్తున్నారు. అటువంటప్పుడు ప్రభుత్వం బోర్డుకు సబ్సిడైజ్ చేయాలి. ఒకవైపున ప్రభుత్వపు అనేక కార్యక్రమాలలో అమితంగా దుబారా జరుగుతున్నది. సోషలిస్టు సమాజాన్ని స్థాపిస్తున్నామంటూ ఆచరణలో అందుకు వ్యతిరేకంగా చేస్తున్నారు; ఎంతో దుబారా చేస్తున్నారు. ఆయా రంగాలలో యీ విధంగా దుబారా చేయడం కంటే విద్యుచ్ఛక్తి రంగానికి దానిని మళ్లిస్తే వెనుకబడిన, శాశ్వత క్షామంతో బాధపడుతున్న రాయలసీమ ప్రాంతానికి ఎంతో సహాయం చేసినట్లవుతుంది. ప్రభుత్వం యీ విషయాన్ని తప్పకుండా దృష్టిలోకి తీసుకుంటుందని నేను ఆశిస్తున్నాను. ప్రభుత్వ విధానం చాలా లోపభూయిష్టంగా వున్నది. ఈ పన్నెండున్నర పర్సెంట్ అనేది తీసివెయ్యాలి; దానిని ఎనిమిది పర్సెంట్‌కు తగ్గించాలి; లోన్ యిస్తే తప్ప చేపట్టము అనే విధానాన్ని మార్చుకోవాలి; డెప్యూటీ చీఫ్ మినిస్టర్‌గారు చెప్పారు —చాలా సంతోషం; కాని రాయలసీమ బక్కరైతులు పదిహేను వందలు ఎక్కడ నుండి తీసుకువచ్చి కడతారు? ఏ బ్యాంకును అప్రోచ్ అవుతారు? ఏ బాంక్ కూడా ఎలక్ట్రిసిటీ బోర్డుకు అప్పు యివ్వడానికి ముందుకు రావడంలేదు. నేను ఒక గ్రామం కొరకు ఒక సంవత్సరం తిరిగాను; ఆంధ్రా బాంకు, సెంట్రల్ బాంకు ఆఫ్ ఇండియా, మొదలయిన బాంక్సులన్నీ అప్రోచ్ అయితే, ఎలక్ట్రిసిటీబోర్డు ఏరూపంలో తీరుస్తుంది? మేము యివ్వము అని ఏ బ్యాంకు కూడా ఎలక్ట్రిసిటీ బోర్డుకు అప్పు యివ్వడానికి జంకుతున్నాయి. ఈనాడు ఎలక్ట్రిసిటీ బోర్డు యొక్క ఆర్థిక పరిస్థితి ఆ విధంగ వున్నది. ప్రభుత్వం కొన్ని కోట్ల రూపాయలు ఎలక్ట్రిసిటీ బోర్డుకు సబ్సిడైజ్

చేసి — యీ పన్నెండున్నర పర్సెంట్ అనేది వదిలిపెట్టి. 125 రూపాయలు ఫ్రీగా యివ్వాలనే పద్ధతి వదిలిపెట్టి, శ్రమదానం అనేది వదులుకుని, గ్రామాలకు ఉచితంగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి ఎందుకు ప్రయత్నించకూడదు? సబ్ కమిటీ ఒకటి వచ్చింది. జిల్లాలు తిరిగారు. అనేక గ్రామాల లిస్టు మేము యిచ్చాము — దండకంలాగా యిచ్చాము ఆశకోలేదు. ఈ ఎలక్ట్రిసిటీ బోర్డు యొక్క ఆర్థిక స్థితి మాత్రం చాలా నిరాశాజనకంగా వున్నది. యీ సంవత్సరము రెండు, మూడు తాలూకాలు కూడా తీసుకునే పరిస్థితి కనబడడంలేదు. బడ్జెటు ఏడుకోట్లు రూపాయలు చూపించారు. స్పిల్లోవర్ వర్క్సుకే పదికోట్లరూపాయలు కావాలి. అటువంటప్పుడు — యీ ఏడు కోట్లతో ఒక్క గ్రామం కూడా రాదు; ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు ఎలాట్ చేస్తేతప్ప, ఎలక్ట్రిసిటీ బోర్డు కొత్తగా ఏ ఒక్క గ్రామాన్ని కూడా తీసుకునే పరిస్థితి లేదు. అందువలన ప్రభుత్వం యీ బూటకపు వాగ్దానాలను వదులుకుని శాశ్వత క్షామ పీడిత ప్రాంతాలకు నిర్దుష్టమైన సహాయం చేయాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి గనుక అక్కడ యిచ్చినట్లయితే దానివలన కొంత పంటలు పండించుకుని వారు బాగుపడడానికి అవకాశం వుంటుంది. ప్రభుత్వం దీనిని తనయొక్క ముఖ్యమైన బాధ్యతగా గ్రహించవలసిన అవసరమున్నది. ఇతర రాష్ట్రాలతో గనుక పోల్చిచూస్తే — మన రాష్ట్రంలో తలసరి విద్యుచ్ఛక్తి వాడకం చాలా హీనపరిస్థితిలో వున్నది. కనుక ఆ విషయాన్ని గ్రహించి, యీ రంగానికి ఎక్కువ కేటాయించాలని, ఎలక్ట్రిసిటీ బోర్డుకు సబ్సిడైజ్ చేసి యీ పద్ధతులలో మార్పు తీసుకురావాలని కోరుతూ, పదేళ్ళకు తీసుకున్న ఎగ్రిమెంటును యిప్పుడు అయిదేళ్లకు తగ్గించారు. దానికి రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు యిచ్చి, రెండు మూడేళ్ళు వెనక్కు అది వర్తింపజేస్తే కొంతవరకు రాయలసీమ రైతాంగం బాగుపడుతుందని విజ్ఞప్తిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. గున్నయ్య (పాలపట్టణం):— అధ్యక్షా! ప్రభుత్వము అనేక రంగాలకు సంబంధించి విద్యుచ్ఛక్తిని సరఫరా చేసి అందరినీ ఆనందింపజేస్తూ వున్నది. కాని హరిజనులు మాత్రం గ్రామాలకు చాలా దూరంగా యింకా వుంటున్నారు. అలాంటి పేటలలో విద్యుచ్ఛక్తి మాత్రం సప్లయి చేయడం లేదు. గవర్నమెంటు ఆర్డరు వున్నప్పటికి, నూటికి అరావంతు గ్రామాలలో మాత్రము వీధి దీపాలు వున్నాయి; పదిహేనణాలవంతు హరిజన పేటలలో దీపాలు లేవని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విషయమై ప్రభుత్వానికి హరిజన శాసన సభ్యులందరమూ చాలా దఫాలు విజ్ఞప్తి చేశాము ఎందుకంటే — హరిజనలు పేదవారు. మీటరు పెట్టుకుని, నెలకు నాలుగైదు రూపాయలు కట్టలేరు. పది గుడిసెలకు ఒక మీటరు చొప్పున యివ్వమని మేము చాలా పర్యాయాలు యం యల్.ఏస్ అసోసియేషన్ తరపున ప్రభుత్వానికి రిప్రజెంట్ చేశాము. ఆ యొక్క విజ్ఞప్తిని తమకు కూడా నేను యీ దినం అందజేస్తాను. అలా చేసినట్లయితే, నెలకు కనీసం ఒకరూపాయిచొప్పున ఒక్కొక్క యింటి వాడు కట్టుకోవచ్చు. నాలుగు రూపాయలు వారు కట్టుకోలేరు ప్రతి హరిజన పేటలో కూడా

యీ కాలంలో విద్యుచ్ఛక్తి సరఫరా చేసే బాధ్యత ప్రభుత్వంపై వున్నది. తప్పకుండా ప్రభుత్వం ఆ పని చేస్తుందని ఆశిస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా కలెక్టరుగారు గాంధీ జయంతి సందర్భంగా పదిపదహేను గ్రామాలకు యిట్లాగే చేశారు. అయితే అప్పుడే ఆ మీటర్ ఎక్కలాగేస్తున్నారు. జిల్లా కలెక్టరుగారు హరిజనులకు పది యిళ్లకు ఒక మీటరు వుండాలని రికమెండ్ చేశారు. గౌరవనీయులైన మంత్రిగారికి కూడా నేను విజ్ఞప్తి యిచ్చాను; దానిపై వారు వ్రాశారు. అయినప్పటికి, అన్ని డిపార్టుమెంట్సు బాగున్నవి గాని, యీ విద్యుచ్ఛక్తికి సంబంధించి మాత్రం ప్రజాప్రతినిధులు రిప్రజెంట్ చేసినప్పటికి గౌరవనీయులైన మంత్రిగారు అనుకూలంగా వ్రాసినప్పటికి కూడా -- బోర్డు అనేది వున్నది ; ఆ బోర్డు అనేది యీ గవర్నమెంటునే ధిక్కరిస్తున్నది; ఎన్ని కాగితాలు వెళ్ళినప్పటికి, రెవిన్యూ బోర్డులో కాగితాలు ఎట్లా నిలిచి వుంటాయో అట్లాగే యిక్కడ కూడా నిలవవుండిపోతున్నాయి. రెవిన్యూ బోర్డువలెనే, యీ బోర్డును కూడా కొంతకాలం సూపర్ సీడ్ చేస్తే బాగుంటుందని నా ఉద్దేశం. మంత్రిగారు వ్రాసినప్పటికి కూడా — వీరు యీ పై గ్రామాలకు అని వ్రాస్తే వారు అయిదు గ్రామాలు అంటున్నారు; అయిదు గ్రామాలు అంటే వారు ఎవరో వున్నవారికి యిస్తున్నారు; ప్రతి గ్రామంలోనూ పేదవారు వున్నారు. 20 సంవత్సరాల స్వరాజ్యం తరువాత కూడా ఒక్క దీపం పెట్టుకోవడానికి వెనుకబడిన కులాలవారికి అవకాశం లేదా ? ప్రభుత్వం తగిన చర్య తీసుకొని ప్రతి హరిజనపేటలో కూడా విద్యుచ్ఛక్తి సప్లయి చేయవలెనని నా ప్రార్థన. నా నియోజకవర్గము పాతపట్టణము — బార్డరు ఏరియాతో ఉన్నది. రోడ్డు అవతల ఒరిస్సా రాష్ట్రం — ఇళ్లు వున్నవి. రోడ్డు యివతల ఆంధ్ర ఉన్నది. అవతల వీధికి విద్యుచ్ఛక్తి వున్నది. యివతలవీధికి విద్యుచ్ఛక్తి లేదు. రెండు సంవత్సరాలనుంచి నేను ప్రభుత్వానికి రిప్రజెంటు చేస్తున్నాను. అక్కడి ప్రజలు మమ్ములను విడిచిపెట్టండి, మేము ఒరిస్సా రాష్ట్రంలోకి వెళ్లిపోతాము అంటున్నారు. బార్డరు ప్రాంతములో తప్పకుండా విద్యుచ్ఛక్తి సరఫరా చేసి ఆ ప్రజలకు సహాయం చేస్తారని మీద్వారా ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. పూజ్యులు మంత్రిగారు హరిజన సమస్య విషయంలో గట్టి శ్రద్ధ తీసుకొని పని చేస్తారని ఆశిస్తున్నాను.

श्री बदरी विशाल पित्ती :—सदर साहब। मैं आपकी कुरसी पर खडा होकर बोल रहा हूं। यह विद्युतशाखा के मंत्री कौन है मै उनको अब तक नहीं देखा हूं। वह अच्छे ही होंगे, अपने काम को अच्छे ढंग से ही चला रहे होंगे। उन के भाषण में कहा गया है मार्च १९७० बिजली की कमी होने लगेगी। शायद मंत्री साहब को मालूम हो कि हुसेन सागर पावर हाउस में पावर जनरेटिंग का वेसटिंगहाउस का ५ मेगावाट का प्लाट पडा हुआ है उसका रंग भी नहीं उतरा है, अच्छी हालत मे है यह २, ३ करोड का प्लांट है। और आप दूसरी तरफ कहते हैं कि बिजली की कमी हो जाएगी ।

శ్రీ ఎం. మానిక్ రావు :— శ్రీ పిట్టీగారు నేను అసలు యీ పవర్ మంత్రి గారిని చూడలేదంటూ తమ ఉపన్యాసం ప్రారంభం చేశారు. ఆ మంత్రిగారు ఇక్కడ కూర్చున్నారు కదా ? యిప్పుడైనా చూస్తారనుకుంటే ఆ మంత్రిగారు బయటకు వెళ్లిపోయారు.

श्री बदरी विशाल पित्ती :—मैं यह कह रहा था कि हुसेन सागर का यह प्लांट जो दो तीन करोड लागत का है नई दुलहन की तरह बेकार पडा हुआ है कोओी इस्तेमाल में नहीं आया है। इस को इस्तेमाल में लाना चाहिए।

दूसरी चीज यह कि नए प्राजेक्टों के इनवेस्टिगेशन के लिए बजट में १३ लाख रुपय रखे गये है। क्या सिर्फ इनवेस्टिगेशन पर इतनी बडी रकम खर्च करना जरूरी है इस पर विचार करना चाहिए।

एक और बात यह कि मंत्री साहब की स्पीच के पृष्ठ ६ पर I·D.A., U.S. A.I.D, I.B·R.D. है। मै इस को समझने की कोशिश किया लेकिन समझ में नहीं आया। मंत्री साहब भी इस को नहीं समझे होगे। मै यह कहूंगा कि वह इस को समझ कर सदन को भी समझाने की कोशिश करे।

శ్రీ జి. సంజీవ రెడ్డి :— చూడకుండావుంటే ప్రేమ మంచిగా ఉన్నది చూచుకుంటే ప్రేమ పోవచ్చును.

శ్రీ సి. జంగారెడ్డి (పర్కాల) :- అధ్యక్షా, ఈ విద్యుచ్ఛక్తి గత రెండుమూడు సంవత్సరాలుగా గ్రామీణప్రజలకు కొంత అందుబాటులో ఉంటున్నది. కాని కొన్ని విషయాలలో రైతులు పడుతున్న కష్టాలగురించి నేను తమద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. అసలు యీ స్కీము తయారుచేసేటప్పుడు గ్రామాలకు వచ్చి వట్టి ఫారములు వారిచేత సంతకాలు చేయించుకుంటారు. తరువాత ఆఫీసులో కూర్చుని నక్షాపట్టుకొని సర్వేచేసి ఎంత హార్స్ పవరు వుంటుంది అనేది ఆ కాలములో నింపుతారు. రైతులకు ఎంత హార్సు పవరు కావాలో తెలియదు వారికి. అక్కడకువచ్చి ఎస్టిమేట్సు శాంక్షను అయిన తరువాత, అగ్రిమెంట్సు తీసుకుంటారు. సంవత్సరం అయిన తరువాతగాని ఎంత కట్టాలో రైతులకు తెలియదు. ఇక్కడ చూపించిన పంప్ సెట్స్ 30 వేలు అయినా ఎంతైనా— పంపు సెట్టులలోని 90 శాతం 3 హార్సు పవరు కంటే ఎక్కువ వుండవు. మిగతా పది శాతంలో 5 హెచ్. పి. వి, 7.5 హెచ్. పి. వి, 2 హెచ్. పి. వి. కాని వుంటాయి. వారు యిచ్చిన అగ్రిమెంటులో మాత్రం 5 అంతకంటే ఎక్కువ హార్సు పవరు అని వేసివుంటుంది. ఆ 90 పర్సెంటులోను ఏ 5 పర్సెంటో లేక 10 పర్సెంటో మాత్రమే 3 హెచ్.పి. కి అగ్రిమెంటు కలిగివుంటాయి, మిగతా 80 పర్సెంటు కూడా 5 పర్సెంటు అండ్ ఎబౌ హార్సు పవరువే వుంటాయి. ఇందువల్ల వారి స్కీమ్సు రెమ్యూనరేటివ్ కావడం లేదు. ఈమధ్య శ్రమదానం ఒకటిపెట్టారు. దీనికి లిమిటేషను వున్నదా అని ఆలోచిస్తే— శ్రమదానం నిర్వచనం కూడా చేశారు. 5 మైళ్లలోపున్నంటే రైతులుపోల్సు, వైరులు, యింకా

యితర పరికరాలు కూడా పెట్టుకు వెళ్లాలి. రైతులు ఒక్కసారి తీసుకువెడితే అక్కడవున్న అసిస్టెంటు ఇంజనీరులు విన్నపంచేసి వారు — లాంఛనమైన తెచ్చినట్లుగా డబ్బు తీసుకునే ఉదంతాలుకూడా వస్తున్నాయి. రైతు శ్రమదానం ద్వారా బోల్లు పట్టుకు వెళ్లాలంటే — ఒక బోలు ఎక్స్‌టెన్షన్ అవసరం వున్నా — ఆ సెక్షను ఆఫీసరు దగ్గరకు వచ్చేటప్పటికి స్టోర్సు డ్రా చేయలేదు. ఇప్పుడు 12.00 గంటలు దాటిపోయింది, రేపురా అంటారు. అతను ఆ రాత్రి అక్కడ వుండాలంటే రాత్రికి పది రూపాయలు ఖర్చుఅవుతుంది. ఇట్లాగే హోల్సుకు ఒకసారి, వైరుకు మరొకసారి, మిగతా దానికి సంబంధించిన పరికరాలకు యింకొకసారి — యీ విధముగా నాలుగైదుసార్లు త్రిప్పడం జరుగుతున్నది. అట్లా కాకుండా ఒక పనికి కావలసిన పరికరాలన్నీ ఒకసారే ఆ శ్రమదానం చేసే రైతులకు యిస్తే బాగుంటుంది. అతను బండి తోలుకువచ్చి ఒకసారే యీ సామానులు తీసుకువెళ్లడానికి వీలు కలిగించకపోవడం వల్ల శ్రమదానం పేరుతో వారి జేబు నుంచి డబ్బు ఖర్చు పెట్టుకోవలసివుంటున్నది. ఒకసారి తెలబోలు అనే గ్రామంలో స్టోర్సులో స్టాకు లేకని 2,500 రు. ల. విలువచేసే వస్తువులు కొననున్నారు రైతుకు అవసరం కాబట్టి వెంటనే డబ్బు కట్టి కొంటాడు. కాని ఆ సెక్షను ఆఫీసరు కొంత యింప్రెస్ట్ మనీ పెట్టి కొనే ఏర్పాటు చేయాలి. లేకపోతే రైతు కొన్నవస్తువులకు తిరిగి వెంటనే డబ్బు చెల్లించే ఏర్పాటైనా చేయాలి. ఈ సందర్భంలో శ్రమదానం విషయంలో డబ్బుఇస్తే మాత్రమే రిమ్యునరేషన్ విషయం తీసివేస్తాము అంటున్నారు శ్రమదానం ఒకటి, డబ్బుఒకటి. $17\frac{1}{2}$ పర్సెంటువేస్తున్నారు. దీనిని ఎక్స్‌క్లూడ్ చేసివేయాలి. డబ్బు ఇస్తేనే తగ్గిస్తాము కాని లేకపోతే శ్రమదానం మూలంగా తగ్గించము అన్నారు. శ్రమదానం ఇచ్చినా $17\frac{1}{2}$ పర్సెంటు తగ్గించివేయాలి. మినిమం గారంటీ భరించడం కష్టంగా ఉంది. వాడుకోడానికి నీళ్లుఉండాలి కదా. వానదేవుడు కరుణించకపోతే పంటపూర్తిగా నష్టమై పోయే పరిస్థితిలో ఉందికనుక రిమ్యునరేషను 10 పర్సెంటుకు తగ్గిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఐదు సంవత్సరాలచే ఎగ్రిమెంటు చేయబోతున్నారు కాబట్టి లోగడ పది సంవత్సరాలు చేసిన వాటిని ఐదు సంవత్సరాలుచేయాలి. ఏడు సంవత్సరాలు వాడుకున్నా హెచ్. పి. అంతా కట్టుకోవాలి అంటున్నారు. ఐదు సంవత్సరాల గ్యారంటీ ఐపోతే పది సంవత్సరాలు కట్టవలసిందే. 35 హెచ్. పి. అక్కడ ఉంటే ఇక్కడ 50 హెచ్. పి. ఐతే ఎన్నో నష్టాలకు గురిఅవుతున్నారు. సి. ఫారంలో రైతులకు అప్లికేషను పెట్టుకున్నతరువాత ఇవ్వకపోతే రైతులకు చెప్పాలి. సెక్షన్‌ఆఫీసర్ల చుట్టూ రైతులు తిరగవలసి వస్తుంది. వీటిని వెంటనే పరిశీలించి కార్యక్రమాల తరువాత అమలుచేసేపద్ధతి అనుసరించాలి. 20 పర్సెంటు రిమ్యునరేషను ఉంటే కాని స్కీము తీసుకోము అంటున్నాము. 20 పర్సెంటు ఐతే ఎక్కడసాధ్యం అవుతుంది ? ప్రభుత్వం వీటిని పరిశీలించాలని కోరుచున్నాను.

శ్రీ బి. జి. సుబ్బారామిరెడ్డి :—అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ డిమాండుపై చాలా మంది చాలా విషయాలు మనవిచేస్తారు. ప్రతిసంవత్సరం ఇక్కడ సమావేశం

లోను, అప్పుడప్పుడు మంత్రులను కలిసినప్పుడు ఏదో చెప్పుకుంటూ పోవడమే తప్ప ఇంతవరకు చర్య తీసుకొని సహాయం చేసినది లేదు. ఆరూ్కృకరణ చచ్చి ఏడిపించారట బ్రతికి ఏడిపించారట. కరెంటు రాలేదని కొందరు బాధపడుతున్నారు. కరెంటు వచ్చిందని కొందరు బాధపడుతున్నారు. కరెంటు వాడుకున్నా, వాడుకోకపోయినా, మినిమం చార్జి కట్టవలసిందే తప్ప మరేమి లేదు. ఇంతకు ముందు అనేకసార్లు ఈ విషయం మనవిచేశాము. యాక్చువల్‌గా ప్రజలు ఎంత కరెంటు వాడతారో దానినే వసూలు చేశాయాలి కాని మినిమం ఛార్జి అంటూ ఎక్కువ వసూలు చేయకూడదని మనవిచేస్తున్నాను. డిపాజిట్లను ఎనౌన్స్ చేయడం అనేది ఉంది. మొదట మీటరుకు రు 50-60 లు ఉండినవి. ఎక్కువ కరెంటు వాడితే ఎక్కువ కట్టాలంటూ ప్రతి సంవత్సరం లేక రెండు సంవత్సరాలకు హెచ్చిస్తూ ఉంటారు. ప్రతిసారి ఈ విధంగా హెచ్చుచేస్తుంటే ఎక్కడనుంచి కట్టగలుగుతారు? ఈ విషయం ప్రభుత్వానికి చెప్పి లాభం లేకుండా ఉంది. లైన్‌మెన్ ఇష్టమే ఇష్టం. ఒక్కొక్క నెల 100 యూనిట్లు, మరొక నెల 50 యూనిట్లు ఈ విధంగా వేసుకుపోతారు. ఒక పాస్‌బుక్ ఇచ్చి అందులో ప్రతినెలా ఎన్ని యూనిట్లు వాడారు, ఎంత కట్టారు అందులో వ్రాస్తే బాగుంటుంది. కొన్ని నెలల తరువాత లెక్క చూస్తే ఒకసారి తెలుసుకోడానికి వీలుగా ఉంటుంది. ఇప్పటి పద్ధతివల్ల చాలా బాధపడుతున్నారు. రైతుకు మీటరుతో బాటే పాస్ బుక్ కూడా ఇవ్వండి. ఎంత కరెంటు వాడారో అందులో ఎంటర్ చేయండి. కొన్నాళ్లకు చూస్తే మొత్తం ఎంత కట్టాలి, ఎంత బాకీ అనేది తెలుస్తుంది. ఎక్కువ కట్టి ఉంటే రిఫండ్ చేయవలసి ఉంది. ప్రజలనుంచి లోన్స్ తీసుకుంటున్నారు. ఈ పద్ధతి ఏనుగులను వదలిపెట్టి చీమలను బాధపెడుతున్న రీతిగా ఉంది. కోటానుకోట్లు రిజర్వు బ్యాంకు నుంచి స్టేటు బ్యాంకు నుంచి తీసుకుంటున్నారు. ఇంకా ప్రజలనుంచి ఎన్నో అప్పులు తీసుకుంటున్నారు. ఇప్పుడు కరెంటు ఇస్తే సౌకర్యంగా ఉంటుందని ప్రజలు అనుకొంటున్నారు. కాని అంతటితో తృప్తి పడతారు అనుకోడం పొరపాటు. ఎటువంటి రిస్ట్రిక్షన్సు లేకుండా ప్రజలకు అనుకూలంగా ఉండేట్లు చేయవలసి ఉంటుంది. ప్రతి ట్రాన్స్‌ఫార్మరుకు ఒక టెక్నికల్ లైన్‌మెన్ ఉండాలి. అనుభవం బట్టి చెబుతున్నాను. రైతు పైరు వేసుకోవాలంటే ప గంటలు పని చేసుకునే సరికి కరెంటు ఆఫ్ అవుతుంది టెక్నికల్ మిస్టేక్స్ వల్ల ఎన్ని సార్లు కరెంటు ఆఫ్ అవుతుంది స్టేటస్టిక్స్ తీసుకుంటే తెలుస్తుంది. ఎక్కడైనా కరెంటు ఫెయిలైందంటే ఎందువల్ల ఫెయిలైనది, కరెంటు మిస్టేకా, ట్రాన్స్‌ఫార్మరు మిస్టేకా, సూపర్వైజరు మిస్టేకా—ఇవన్నీ చూడాలి. దయచేసి ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. వెంగయ్య :—అధ్యక్షా, ఈ డిమాండును నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. ఇప్పుడు కేటాయించినదానికి రెండింతలు కేటాయించడము అవసరమని ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. అన్ని శాఖలలోకి విద్యుచ్ఛక్తి శాఖ చాల ముఖ్యమైనదని అందరికి తెలుసు. ఒకో అసెంబ్లీలో రెండు మూడు గంటలు

కేటాయించి మా అభిప్రాయాలు చెప్పవ నడముకంటే శాసనసభ సమావేశము అయినతరువాత ప్రత్యేకముగా 3, 4 రోజులు మమ్ములను సమావేశపరచి వారి శాఖ అధికారులనుకూడ కూర్చిపెట్టుకొని మా సూచనలు తెలుసుకొనడము అవసరమని మనవిచేస్తున్నాను. జిల్లాలవారీగా శాసనసభ్యులను సమావేశపరచి ఆ జిల్లాలలో వున్న యిబ్బందులను తెలుసుకొని పరిష్కారము చేయడానికి పూనుకొనవలసినదని సూచన చేస్తున్నాను. రూరల్ ఎలక్ట్రిఫికేషనుగురించి 1969-70 లో ఒక బుక్‌లెట్ యిచ్చారు. ఈ సంవత్సరము బుక్‌లెట్ కూడ త్వరలో వస్తుందని ఆశిస్తున్నాను. అపుస్తకము చూస్తే నాకు చాల విచారము కలుగుతోంది. మేము యింతకు ముందు కర్నూలు జిల్లాలో వుండేవారము. ఆ జిల్లాలో 1969-70 కి 64 గ్రామాలు ప్రోగ్రామ్‌లో ఇన్‌క్లూడ్ చేశారు. అక్కడ 16 సమితులు వుంటే బేతంచెర్ల పేట పంచాయతీ సమితిలో ఒక్క గ్రామాన్నికూడ ఇన్‌క్లూడ్ చేయలేదు. దీనికి కారణమేమిటి? ఎలక్ట్రిసిటీ బోర్డులో ఎవరిని అడిగినా సమాధానము లేదు. ఒక్క గ్రామానికీకూడ రాకపోవడానికి కారణమేమి? ఈ ప్రోగ్రామ్ తాలూకావైజుగు కాకుండా నియోజకవర్గమువైజు తయారుచేస్తే బాగుంటుంది డిపార్టుమెంటువారు మేము యిచ్చే సూచనలను దృష్టిలో పెట్టుకొని దేనికి ప్రాముఖ్యత యిచ్చి ఎలక్ట్రిఫై చేయాలనేది మనస్సులో పెట్టుకొని లిస్ట్ తయారుచేసే బాగుంటుంది. అట్లా కాకుండా తాలూకావైజ్ లిస్టు తయారుచేస్తే కొన్ని గ్రామాలకు అన్యాయము జరుగుతోంది ప్రభుత్వముదగ్గర రెండురకాలు తీగలు వున్నవేమో అనిపిస్తున్నది. మా ప్రాంతములో 1960-61 లో అల్లూరి సత్యనారాయణరాజుగారు మంత్రిగా వుండగా ఒక గ్రామములో విద్యుచ్ఛక్తి యిచ్చారు. కాని ఆ తీగ అక్కడనుంచి కదలడము లేదు 10 సంవత్సరాలైనది. కొన్ని ప్రాంతాలలోని తీగలు వందల మైళ్లు చకచకా పరుగెత్తుతున్నవి. ఈ తీగలో లోపమేమైనా ఉన్నదేమో అనే అనుమానము కలుగుతున్నది. ఒక గ్రామానికి వస్తే ప్రక్కనవున్న గ్రామానికి వస్తుందనే ఆశ లేకుండా పోయింది. గ్రామాలను విద్యుదీకరణ చేయాలని ప్రయత్నము చేస్తున్నప్పుడు ఫిర్కా హెడ్‌క్వార్టర్స్‌కి వచ్చినదా? సమితి హెడ్‌క్వార్టర్స్‌కి వచ్చినదా లేదా అనేది చూడవలసిన అవసరం వుంటుంది. ఒక గ్రామములో కరెంటు యిచ్చి ప్రక్కనవున్న గ్రామాలను వదిలిపెట్టి 100 మైళ్లలో వున్న ప్రాంతాలకు పోతుంది. రైతులకు ఎక్కడ ఎక్కువ అవసరము వుంది అనేది లెక్కలు తయారుచేయండి. క్రిందటి సంవత్సరమునుంచి చురుకుగా డిపార్టుమెంటు చేస్తున్నందుకు సంతోషముగా వుంది. నేను యింతకుముందు చెప్పినట్లు శాసనసభ్యులను సంప్రతించి, నియోజకవర్గమువైజు లిస్టు తయారు చేయాలని విజ్ఞప్తి చేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, రష్యాలో విప్లవము వచ్చిన తరువాత లెనిన్ మహాశయుడు ఒకమాట చెప్పారు. Give me Soviets and power and I will revolutionise the whole world. మనముకూడ దాదాపు ఆ పనే చేశాము. పంచాయతీలు యివ్వండి, పవరు యివ్వండి మేము మారుస్తాము

అన్నారు. ఎలక్ట్రికల్ పవర్ రాలేదుకాని పంచాయతీలకు అధికారము అనే పవర్ వచ్చినది. అందువల్ల పంచాయతీలు. అధికారము అనే పవరు కలసి లెనిన్ రివల్యూషను ప్రారంభిస్తే మనము యిక్కడ కౌంటర్ రివల్యూషన్ ప్రారంభించాము. గ్రామాలలో వున్న సమాజాన్ని అంధకార భూయిష్టము చేశాము. ఎలక్ట్రిసిటీ వున్నచోట వెలుగు వున్నదేమో అంటే బ్రేక్ డౌన్స్ ఎక్కువగా వుంటాయి ఆపరేషను చేస్తున్న టైములో కరెంటు ఆగిపోతుంది. సాంఘిక జీవితములో పంచాయతీలతో అంధకారము తిసుకువచ్చారు. వారు చాల పరుగెత్తిపోతున్నామని చెబుతున్నారు. ఎందులో పరుగెత్తుతున్నారు? పవర్ లాస్‌లో చాల అడ్వాన్స్‌లో వున్నాము. 26% పవరు లాస్‌లో వున్నాము. అడ్వాన్స్‌గా వున్న మహారాష్ట్రలో పవర్ లాస్ 11.7 % వరకు వున్నది. 1,595 మె. వా. పవరు జనరేటింగ్ కెపాసిటీ వుంటే 7,900 కి. వా. పవరు జనరేట్ చేయగలుగుతున్నారు. మనకు 631 మె. వా. జనరేటింగ్ కెపాసిటి వుంటే 2,193 కి. వా. ఎనర్జి జనరేట్ చేస్తున్నామని చెప్పారు. అట్లాగే గుజరాత్‌కు 654 మె. వా పవరు జనరేటింగ్ కెపాసిటీ వుంటే వారు 3,000 కి వా. పవరు జనరేట్ అవుతున్నది. మినిమమ్ ఛార్జెస్ అనే పద్ధతి అవలంబించాము. మినిమమ్ పద్ధతి అనేటప్పటికి గ్రామాలలోని వారినెత్తిన భారముపడి కదలలేని స్థితిలో వున్నారు. మినిమమ్ పవర్ అనేది తీసివేస్తే వారికి ఎక్కువ ఉపయోగము అవుతుంది. టారిఫ్ కావాలంటే వసూలు చేసుకోండి. టారిఫ్ లేకపోతే గవర్నమెంటుకు డబ్బు ఎట్లా వస్తుంది? వాడుకొన్న ఎనర్జికి డబ్బు యివ్వకపోతే డెవలప్‌మెంటుకు ఎట్లా అవకాశము వుంటుంది? ఉద్యోగుల వ్యవహారము వచ్చేటప్పటికి అకౌంటెంట్ జనరల్ ఆఫీసు తాపత్రయము ఎక్కువ అయినది. అకౌంట్స్ ఆఫీసు ఎక్కడున్నాసరే ఎ. జి. ఆఫీసునుంచి డెప్యుటేషను తీసుకొని డిపార్టుమెంటులో నివారికి ఉత్సాహము లేకుండా చేస్తున్నారు. ఆ వచ్చినవారికి స్టేటుతో సంబంధము లేదు. అకౌంట్స్ బ్రాంచిలో వుంటారు. మిత్రులు చెప్పినట్లు దీపాలు ఎప్పుడు ఆరిపోతాయో తెలియదు. ఎప్పుడు పీకివేస్తారో తెలియదు. నాకు ఒక సామెత జ్ఞాపకము వస్తున్నది. ముగ్గురు కోడళ్లు వున్నారట. ఒక కోడలు విస్తరి వేయడము, రెండవ కోడలు అన్నము వడ్డించడం, మూడవ కోడలు విస్తరి తీసివేయడము అనుకొంటే రెండవ కోడలు ఒకసారి రాలేదు. మొదటి కోడలు విస్తరి వేస్తుంది. మూడవ కోడలు విస్తరి తీసివేస్తుంది, అన్నము పెట్టలేదేమి అంటే అది మా డ్యూటీ కాదు అంటారు. అట్లా ఒకరికి మరొకరికి సంబంధము లేకుండా వసూలు చేసేది ఒకరు, ఆపేవారు యింకొకరు, ఆగిపోతే సమాధానము చెప్పవలసినవారు యింకొకరు వుండడము జరుగుతున్నది. ఎలక్ట్రిసిటీ విషయములో మన స్టేటు అసమర్థత కన్పిస్తున్నది. సైలేరులో మనకు భాగము వుందని, యిచ్చితీరాలని లాల్‌బహదూర్ శాస్త్రిగారు వుండగా నిర్ణయము చేశారు. ఇంతవరకు ఇచ్చిన పాపాన పోలేదు. శ్రీశైలం దగ్గర పవరు జనరేషను యిప్పించాలని అడిగాము. శ్రీశైలందగ్గర కాకపోతే సోమశిలదగ్గర యివ్వాలని అడిగారు. మనకు యివ్వలేదు. రాజస్థాన్‌కి యిచ్చారు మద్రాసుకు యివ్వడానికి ప్రయత్నము చేస్తున్నారు. గుజరాత్‌కి యిచ్చారు. గుజరాత్‌కి యిచ్చేటప్పుడు

గుజరాత్‌కి, బొంబాయికి ఎంతో లెక్క-కట్ట ఆ పోర్షన్స్ తీసుకోకపోతే యివ్వము అని చెప్పారు. వారు కండిషన్స్ నిర్ణయించిన తరువాత ఒప్పుకొన్నారు. మనం మాట్లాడకుండా ఊరుకొన్నాము. నీరు పల్లమెరుగు నిజము దేవుడెరుగు అన్నారు. నీరు పల్లానికి పోతున్నది, దేవుడు కన్పించడు కనుక నిజం తెలియదు నీరు ఆంధ్ర రాష్ట్రం దాటి అటుమద్రాసుకు పోతున్నది. మైసూరుకు పోతున్నది. సముద్రంలోకి పోతున్నది. తన అసమర్థతను ప్రభుత్వం ఎందుకు ఒప్పుకోలేకపోతున్నది? మనకు నైవేలీలో రావలసింది ఎంత, కదంపాకంలో రావలసింది ఎంత? శ్రీశైలం ప్రాజెక్టు సంగతి ఏమి ఆలోచించారు? నైవేలీ, కదంపాకంలో మనకు రావలసిన భాగం ఎంతో నిర్ణయించారా? నిర్ణయించకపోతే కేంద్రంతో తగాదా పెట్టుకొంటారా? నేను డి. యం కె వారిని అభినందిస్తున్నాను. వారు ఈ క్రైసెస్‌ను ఉపయోగించుకొని మా స్టేటుకు ఏమి ఇస్తారని అడుగుతున్నారు. అది డి. యమ్. కె. కావచ్చు, కాంగ్రెసు కావచ్చు, కామరాజ్ నాడార్ కావచ్చు అవసరం వస్తే కామరాజ్ నాడార్ డి. యం. కె. ను ఉపయోగించుకొన్నారు. మనం ఇక్కడ ప్రాజెక్టు కట్టుకొవాలన్నా, ఇండస్ట్రీ పెట్టుకోవాలన్నా డబ్బు లేదంటున్నాము. మనకు సాధించే పవర్ లేదు. రిజెక్ట్ చేసే పవర్ మాత్రం వుంది. ఎవరూకూడా మనకు ఆంధ్రప్రదేశ్ వద్దురా అని అంటున్నారు. దురదృష్టవశాత్తు తెలంగాణా ఉద్యమంకూడా వచ్చింది. ఇండస్ట్రియలిస్ట్స్ మనం హైదరాబాదుకు పోతే ఇండస్ట్రీకూడా దక్కదని రాకపోవడంవల్ల మనకు ఇండస్ట్రీస్ లేకుండా పోయాయి. స్టేటు గవర్నమెంటు బాధ్యత తీసుకొని ఇండస్ట్రీస్‌కు కావలసిన ఎలక్ట్రిసిటి ఇచ్చేట్లు ప్రయత్నం చేయాలి. పులిచింతల ప్రారంభించామన్నారు. అది టెర్మినల్ డామ్ అనుకొంటున్నాము. ఒకవేళ హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టుకూడా వస్తుందంటే ఆ డిటైల్స్‌కూడా చెబితే బాగుంటుంది. ఇదివరకు సిద్ధాంతం ఎంత హాయిట్ నుండి నీరుపడితే వస్తుందనేది, ఇప్పుడు అది మారింది. ఫోర్స్‌మీద చెబుతున్నారు. డెవలప్‌మెంటు బోర్డ్స్ వచ్చాయి. అవి మేజువాణి బోర్డ్స్‌గా వున్నాయి. కలెక్టరుగారు రాగానే పూలదండలువేయడం, ఫోటోలు తీయడం, భోజనాలు పెట్టటం తప్పితే ఇంకో డెవలప్‌మెంట్ లేదు. వాటిమీద కాన్‌సెన్‌ట్రేషన్ ఎక్కువ అయితే గ్రామాలలో ఎలక్ట్రిసిటి ఏమి కావాలి? నేను ఎలక్ట్రిసిటి బోర్డుకు వ్రాశాను. 15 సంవత్సరాలనుండి అడుగుతున్న గ్రామాలకు రావడంలేదు. కొన్నిటికి తెల్లవారేసరికి వస్తున్నాయి, ఆ ట్రిక్ ఏమిటో నాకు అర్థం కావడంలేదు, అదేదో చెప్పండి అని నేను వ్రాస్తే వారు 7 పాయింట్స్‌లో ఉత్తరం వ్రాశారు. ఆ పాయింట్స్ బాగానె వున్నాయి. శ్రమదానం చేయాలన్నారు. మేజువాణి శ్రమదానం చేస్తే వస్తుంది తప్ప లేకపోతే రావడంలేదు. నైవేలీ, కదంపాకం నుండి మనకు రావలసిన భాగాన్ని ఎందుకు అడగలేక పోతున్నారు. కామరాజ్ మంత్రిగా వుండి డి. యం. కె. ను చూపించారు. డి. యం. కె. కామరాజ్‌కు ఇందిరాగాంధికి వున్న తగాదా చూపిస్తున్నారు. ఇలా వారు తీసుకొన్నారు. ఈ ప్రభుత్వం సాధించగల్గుతుందా లేదా? సాధించలేకపోతే దిగిపోతారా?

పేస్టేజ్ తగ్గించాలి. ఇవన్నీ జాగ్రత్తగా ఆలోచించాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ యం. వెంకటనారాయణ :— అధ్యక్షా, ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను. ఏ దేశం అయినా అభ్యుదయ పథంలో వెడుతున్నదో లేదో చెప్పాలంటే దానియొక్క ఎలక్ట్రిసిటీ వద్దునుబట్టి ఎటు పయనించేది చెప్పవచ్చునని మేధావులు చెప్పిన విషయం. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు విద్యుచ్ఛక్తి పథకాలకు దాదాపు 6 కోట్ల 69 లక్షలు కేటాయించడం అంటే అది చాలా గర్వించవలసిన విషయం. అయితే అది మన లక్ష్యాన్నిబట్టి జనాభానుబట్టి చూస్తే కావలసినంత లేదని చెప్పడంలో సందేహం లేదు. నాకు ముందుగా మాట్లాడిన సభ్యులు గోపాలకృష్ణయ్యగారు బొత్తిగా అభివృద్ధి కావడంలేదని చెప్పడంలో యదార్థం కాదని ఇక్కడ ఇచ్చిన పట్టీనుబట్టి చూస్తే తెలుస్తుంది. 1967-68లో 1918 యూనిట్స్ అయితే 68-69 లో 2 వేల యూనిట్స్ అయితే 69-70లో 2,660 కాగా 70-71లో మన లక్ష్యం 2,9,8 యూనిట్స్ అయింది.

శ్రీ టి. ఎన్. మూర్తి:—అసలు విద్యుచ్ఛక్తి అభివృద్ధి చెందలేదని వారు చెప్పలేదు. ఎంత వృద్ధి పొందాలో అంత పొందలేదు, మనకు రావలసిన వాటాలు మనం వదులుకొంటున్నాము అని వారు చెప్పారు.

శ్రీ యం. వెంకటనారాయణ :—నైవేలి, కల్పకంలలో మనకు రావలసిన వాటా వదులుకోమని చెప్పడంలేదు. అడగవద్దనికూడా చెప్పడంలేదు. విద్యుచ్ఛక్తి సంవత్సరం సంవత్సరంకు ఎలాఅభివృద్ధి అవుతున్నదో. నేను చెబుతున్నాను మే నెలలో ఉదకమండలంలో ఒక సెమినార్ జరిగింది. నేనురజబలి మొదలయినవారం వెళ్ళాము, ఆ కొండలలో ప్రవహించే వాగులలో నీరు ఒక్కొచుక్క వృధా కాకుండా కట్టలు కట్టి మద్రాసువారు జనరేటర్స్ ఏర్పాటుచేసి ఉత్పత్తి చేస్తున్నారు. మన రాష్ట్రప్రభుత్వంకూడా తమ్మిలేరు కాని, రామిలేరుకాని ఇటువంటి ప్రతిచిన్న ఏరులోని నీటిని వృధా పోనియకుండా మద్రాసువారు చేసిన మాదిరి కట్టలు కట్టి సద్వినియోగం చేస్తే ఎంతో ఉపయోగంగా వుంటుంది. టారిఫ్ రేటు ఒకటి రెండు నయాపైసలు పెంచి మినిమమ్ రేటు పెంచవద్దని మనవిచేస్తున్నాను. నా నియోజకవర్గంలో ఏలూరు మ్యూనిసిపాలిటీకి సంబంధించి ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారు విద్యుచ్ఛక్తి సప్లయి చేసేటప్పుడు బల్బులు వేయడంకూడా మీదే వంతు అని అంటున్నారు. వారినడిగితే వీరిది అని వీరిని అగితే వారిది బాధ్యత అని చెబుతూ మొత్తం పట్టణాన్ని అంధకారబంధురంగా వుంచారు.

అందుచేత యీ విధంగా ఇటీవలవచ్చిన తుపానులో పోయిన జనరేటర్సు ఉత్పత్తి సాధనాలు పాడయిపోతే ఏలూరుపట్టణానికి చుట్టుప్రక్కలున్న గ్రామాలకు ఎలక్ట్రిసిటీ సప్లయిచేయలేకపోతున్నారు. ఏలూరుపట్టణానికి ఒక మయిలు దూరంలో ఉన్న తమడపల్లి అనే గ్రామంలో యీ రోజువరకు కరంటు ఇవ్వలేదు. తలసరి ఉత్పత్తి పర్టిక్యులర్సు ఇచ్చారు. 1967-68 లో తలకి

36 యూనిట్స్ ఉత్పత్తి చేస్తే 69-69కి 44 యూనిట్లు చేస్తే 70-71 కి 551 యూనిట్లు ఉత్పత్తి చేస్తే ఒకటి తగ్గింది. 36 కి 8 పెరిగితే 68-69 కి 7 యూనిట్లు ఉత్పత్తి చేయడం జరిగిందని చెబుతూ యీ విషయంలో అత్యంత శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

شری خواجه نظام الدین - جناب اسپیکر صاحب - برق کے تعلق سے جوڈیمنڈ آیا ہے وہ یقینا ایک عوامی کام ہے - اسکے لئے جو خطیر رقم منظور کی جاتی ہے مجھے اس سے سروکار نہیں ہے - میں صرف اتنا کہونگا کہ برق کا محکمہ لاپروائی کا ایک اڈہ بنا ہوا ہے - جتنی شکایتیں اس محکمہ کے تعلق سے کیجاتی ہیں ان پر یہ محکمہ کوئی توجہہ نہیں کرتا - چار کروڑ عوام کے اس دارالخلافه میں ( ۷۰ ) فیصد برق کے کھمبوں کی لائیٹ بند ہوجایا کرتی ہے - مہینوں لائیٹ نہیں آتی بلکہ تین تین سال ہو گئے ہیں کہ بعض جگہ کے پول پر لائیٹ نہیں آتی - کئی ایسے پول ہیں جن پر بلب نہیں رہتے - ان حالات کی وجہ سے عوام کے دلوں میں نفرت کے جذبات پیدا ہورہے ہیں ساتھ ساتھ میں کہونگا کہ میٹر ریڈر کی ریڈنگ کر کے اوسی وقت بل دیتے تھے آسانی تھی - آئندہ بھی اسی طریقہ پر عمل کیا جائے تو مناسب ہے منسٹر صاحب نے اس بات کا تیقن دیا ہے کہ آئندہ نئے میٹر ریڈر خود بل دیکر جایا کریں گے - ٹھیک ہے اگر اس تیقن کے مطابق عمل ہو تو اچھا ہے لیکن ہمارے تجربات میں یہ بات ہے کہ فلور آف دی ہاوز سے جو تیقنات دئے جاتے ہیں ان پر محکمہ جات سے اکثر عمل آوری نہیں ہورہی ہے - مثال کے طور پر رکشاؤں کے تعلق سے چیف منسٹر صاحب نے اپنے خطبہ میں معافی کا اعلان کیا تھا - ابتک اس پر عمل نہیں ہورہا ہے - اسیطرح برق کے منسٹر صاحب نے عوام کو جو تیقن دیا ہے کہ بل کلکٹر خود لاکر دینگے اس بارے میں بھی ایسا ہی نہ ہو ورنہ افسوس کی بات ہوتی اس تیقن پر عمل آوری ہونا چاہئے -

برق کے گھریلو استعمال کیلئے چارجس الگ ہیں اور آفس میں استعمال ہوتو الگ چارجس ہیں لیکن بعض مرتبہ دیکھا جارہا ہے کہ گھریلو استعمال کے باوجود آفس کے استعمال کے برابر چارجس لئے جارہے ہیں مثال کے طور پر میں کہونگا کہ صلاح الدین صاحب کے مکان پر گھریلو استعمال کے باوجود محکمہ کے استعمال کے برابر چارجس لگائے جارہے ہیں صلاح الدین صاحب کے مکان میں آٹھ سال پہلے کوئی سرکاری محکمہ تھا اور آج تک محکمہ جاتی چارجس عائد کئے جارہے ہیں - حالانکہ گھریلو استعمال پر فی یونٹ جو چارج کیا جاتا ہے کیا جانا چاہئے -

عوام برابر حکومت کے سامنے اخبارات وغیرہ کے ذریعہ یہ چیز لا رہے ہیں فلور آف دی ہاوز سے بھی توجہہ دلائی جاچکی ہے کہ میٹر کے لئے جب اڈوانس رقم جمع رہتی ہے تو برق کا محکمہ صارفین سے پھر بھی اس کا رنٹ وصول کرتا ہے یہ بڑی ناحق

پسندی ہے۔ اس کے بارے میں منسٹر صاحب توجہہ کرین اور میٹر پر جو رنٹ لیا جارہا ہے اسکو برخواست کردین - پرانے شہر میں بریک ڈاؤن کا سلسلہ برابرجاری ہے اسمبلی میں متعدد مرتبہ کہا گیا - اس بریک ڈاؤن کی وجہ سے چھوٹے چھوٹے کاروبار والے آٹے کی گرنی والوں وغیرہ کو نقصان پہنچ رہا ہے۔ اسکے علاوہ عوام کو بھی تکلیف ہورہی ہے۔ آجکل پرانے شہر میں چوریوں کا سلسلہ جاری ہے۔ تاریکی کی وجہ سے چوریوں میں اضافہ ہورہا ہے۔

مجھے امید ہے کہ عوام کی اور خاص طور پر ایم - ایل - ایز کی شکایات پرتوجہ کیجائیگی - اگر ایم - ایل - ایز اپنی کانسی ٹیوینسی میں الکٹرک پول قائم کرنے کی سفارش کرین تو اس پر توجہ کرنی چاہئے -

شری احمد حسین ( چیرمن ) سٹی ڈیولیمنٹ کے تحت بھی کارپوریشن کولکھکر بھیجین تو یہ کام ہوسکتا ہے۔ میں آپکے معلومات کیلئے کہہ رہا ہوں -

شری کے- برھانند ریڈی چیف منسٹر - آپ دونوں کے بیچ میں کیا بات ہوئی معلوم نہیں ہوا -

మిస్టర్ ఛైర్మన్ :—వారు ప్రపోజల్సు వయిన పాలసి ఫిక్సు చేయమన్నారు. అప్లికేషను ఇస్తే చేస్తారని చెబుతున్నాను.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, యీ ఎంట్రిసిటి డిమాండు ఆశాజనకంగా ఉంటుందనుకున్నాము, కాని చాల నిరాశాజనకంగా ఉంది. ముఖ్యంగా యీ సంవత్సరం రాయలసీమ డెవలప్ మెంటు బోర్డు వారు ఒక సబ్ కమిటి ఏర్పాటు చేసి కొన్ని గ్రామాలకు ఎలక్ట్రిసిటికి రికమెండు చేశారు. అవి ఎలక్ట్రిఫై చేస్తారనుకున్నాం. కాని యీ డిమాండులో 500 గ్రామాలు కొత్తగా తీసుకుంటున్నట్లు తెలిపారు. అయితే బడ్జెటు స్పీచిలో 1,000 గ్రామాలు తీసుకోబడినాయి అన్నారు. మొదటి సంవత్సరం 1,300 గ్రామాలన్నారు. యీ సంవత్సరం 500 గ్రామాలంటున్నారు. రాయలసీమ డెవలప్ మెంటు బోర్డు వచ్చిన తరువాత ఎలక్ట్రిసిటి రాయలసీమలలో అభివృద్ధికాగలదని తలచాము. యీ డిమాండు చూస్తే 500 గ్రామాలు రాయలసీమలో ఏ తాలూకాలలో ఎన్ని గ్రామాలకు వస్తుందనేది చూస్తే చాల నిరాశాజనకంగా ఉంది. ముఖ్యంగా ఒక్కొక్క గ్రామం ఎలక్ట్రిఫై చేయడానికి రెమ్యునరేషను విషయంలో కొన్ని లోను 5 హెచ్.పి కి బదులు 10 హెచ్.పి. అని వ్రాయించి యీ లోన్సు వ్రాయిస్తున్నారు. అటువంటి సమయంలో వారు మినిమం కెపాసిటి వయిన 50 రూ. లు కట్టవలెను 500 రూ. లు కట్టవలసి ఉంటుంది. తరువాత సంవత్సరం

అయిన తరువాత బావులు త్రవ్వడానికి అప్లికేషనులిస్తే రెమ్యునరేటివ్‌గా ఆ విశేజి అయినప్పుడు ఎందుకు గమనించరు? డిపార్టుమెంటువారు దానిని గమనించరు. ఆ విశేజి రెమ్యునరేటివ్ అయితే అదనంగా అప్లికేషను ఇచ్చినవారు తగ్గించుకొనుటకు అప్లికేషను ఇచ్చినప్పుడు ఎందుకు గమనించరాదు అనేది ఆలోచించాలి. రాయలసీమ బాక్‌వర్డు ఏరియా కాబట్టి ఎక్కువ గ్రామాలు ఎలక్ట్రిఫై చేయడానికి యీ ప్రణాళికలలో రూపొందించగలరని ఆశిస్తున్నాను. స్టేట్ గవర్నమెంటు నుంచి కొంత అప్పుతీసుకున్న డబ్బు రాయలసీమ రూరల్ ఎలక్ట్రిఫికేషనుకు ఖర్చుచేయాలి. కేంద్రం రాష్ట్రానికి నాగార్జునసాగరు పంప్ సెట్లు నాలుగవ ప్లానులో చేయడానికి అప్రువల్ చేయలేనట్లు తెలుపబడింది. అది విచారకరం మన స్టేట్ గవర్నమెంటు తగాదాచేసి అది యీ నాలుగవ ప్లానులో చేయడానికి శ్రీశైలం ప్రాజక్టు నాలుగవ ప్లానులో చేయడానికి ప్రయత్నించాలని కోరుతూ విరమిస్తున్నాను. తరువాత ముఖ్యంగా రాయలసీమ backward area. కాబట్టి ఈ సంవత్సరం ఎక్కువ గ్రామాలకు electrify చేయుటకు ఏర్పాటు చేయవలెనని తమ దృష్టికి తీసుకొని వస్తూ, Central Government నుంచికూడా కొంత అప్పు తీసుకొనుచున్నాము అని కూడా దీంట్లో నివేదించబడాలి. ఆ డబ్బు అయినాగాని రాయలసీమ rural electrification కొరకు ఖర్చుపెట్టవలెనని నేనుకోరుతున్నాను. తరువాత కేంద్రప్రభుత్వము మన రాష్ట్ర ప్రభుత్వము యొక్క ఈ నాగార్జున pump sets తరువాత ఇంకొక scheme వారు fourth five year plan లో రూపొందించుటకు approve చేయలేదని తెలుపడమైనది. అదిచాలా విచారకరమైన విషయం మన State Government తగాదాచేసి ఈ fourth five year plan లో దానిని రూపొందించుటకు ప్రయత్నం చేయవలెనని, తరువాత శ్రీశైలం projeet ఈ fourth five year plan లో complete చేసేదానికి మన State Government ప్రయత్నం చేయవలెనని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ బి. నిరంజనరావు :—అధ్యక్షా, 1962 లో సంజీవరెడ్డిగారు అప్పుడు ఇక్కడ రాష్ట్రానికి రావలెనని జిల్లాలన్నీ తిరుగుతూ మనకు చాలా power famine ఉన్నదని చెప్పినారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఈ power famine వదలిపెట్టడంలేదు. మరి దీనికి ప్రభుత్వమువారు ఇచ్చినటువంటి దాంట్లో అవీ ఇవీ తయారుచేస్తున్నాము. అవన్నీవస్తాయి అని చెప్పుతున్నారు. అయితే ధనాభావము ఒకటి ఉన్నది కదా! దీనికి నేను ప్రభుత్వానికి చేసే సూచనలు ఏమిటంటే. మరి ఈ L. I. C funds ను, మనము ఈ electricity కు ఎందుకు వినియోగించకూడదని, ఒక శోచనీయమైన పరిస్థితి ఏమిటంటే ఈ electricity గ్రామాలకు ఇచ్చేటప్పుడు మరిఎవరైతే ముందు అడిగారో వారందరికి విరాళము లేకుండా ఏమీ లేకుండా కొన్ని గ్రామాలకు చేసేశారు. అయితే వెనుకబడిన ప్రాంతాలకు ముఖ్యంగా ఈ electrification లో చాలా నష్టం అయింది. ఉదాహరణకు, నా constituency లో ఒక సమితి ఉన్నది. దాంట్లో

లచ్చన్నగారు electricity minister గా ఉండగా ముందు గ్రామాలకు మూడు పంచాయతీలకు electricity ఇచ్చారు. అప్పటినుంచి ఇప్పటి వరకు, ఈ 15 ఏళ్ల లోపల ఒక గ్రామానికికూడా electricity రాలేదని మనవిచేస్తూ. నేను ఎంతో కష్టపడి ఒక పదివేల రూపాయలు ఒక schme కు ఇచ్చినాను. అది మంత్రి గారికి, అధికారులకుకూడా నేను చెప్పాను. కాబట్టి కనీసం మొదలుపెట్టి నటువంటి కార్యక్రమాన్ని అయినా చేయాలని చెప్పుతూ ఈ గ్రామాలను ఎన్నుకొనేటప్పుడు ఒక సూచన చేస్తున్నాను. అదేమిటంటే, కృష్ణా, గోదావరి, డెల్టాలలో ఉన్నటువంటి గ్రామాలలో ముఖ్యంగా పంటకాలవలకు మురుగు కాలవలకు చివర ఉన్న గ్రామాలను మీరు electrification చేసినట్లయితే పంట నీరు రావడం ఆలస్యం అవుతుంది చాలా గ్రామాలకు పంట నష్టము అవుతుంది కాబట్టి మనకు వ్యవసాయాభివృద్ధి కావాలని కాబట్టి, మీరు కనీసం ఈ చివర గ్రామాలకు electricity ఇచ్చినట్లయితే. ఈ మురుగి కాలవలనుంచి lift irrigation పెట్టుకొని మరి పంటనీరు రావడం ఆలస్యం అయినప్పటికి 1, 2 తళ్లు lift irrigation ద్వారా చేసుకొని మొలకకు తట్టు కొనేటటువంటి పరిస్థితులు చాలా గ్రామాలలో ఉన్నాయి. ఉప్పుటేరు అటువంటి మురుగు drains అన్నిటికికూడా ఈ scheme ను extend చేసి ఈ గ్రామాలను అన్ని ఎన్నిక చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, ఎలెక్ట్రికల్ స్కీమ్సు చాల మంది మాట్లాడారు ముఖ్యంగా ఎలక్ట్రిసిటీ బోర్డులో పనిచేస్తున్నటువంటి ఉద్యోగుల విషయం గురించి ఒక విషయము మనవిచేయదలచు కొన్నాను. ఇప్పుడు బాయిలర్సు, జనరేటర్సు టర్ బైన్స్ గురించి, ప్రత్యేకంగా కూడా మనము మెకానికల్ ఇంజనీర్సును ఈ బోర్డులో రిక్రూట్ చేయడం జరిగింది. కాని ఎన్ని సంవత్సరాలుగా వారు రిక్రూట్ చేయబడినా కూడా పార్షియల్ గా ఎలక్ట్రికల్ జూనియర్ ఇంజనీర్సుకు మాత్రము వాళ్లు ప్రమోషన్సు ఇస్తూ ఈ మెకానికల్ ఇంజనీర్సు కేసులు మాత్రము చాలా ఇగ్నోర్ చేశారు. ఈ విషయంలో ప్రత్యేకంగా మీ ద్వారా బోర్డువారిని కోరేది ఏమిటంటే - on par with the Electrical junior Engineers, the Mechanical Engineers who are working in the Board should be given proper representation and must be considered by this Board. రెండవది దీంట్లో ఏమిటంటే నెల్లూరు సర్కిల్ వరకు క్యాడర్సు ఫిక్స్ చేసి ఆ క్యాడరుకు తగినటువంటి పోస్ట్సు ఫిక్స్ చేశారు. కాని మిగిలిన సర్కిల్స్ లో ఏయే క్యాడరుకు ఎంతమంది ఉద్యోగులు ఉండాలని మాత్రము అది ఇంకా తయారుచేయలేదు. దానిని వెంటనే తయారుచేసి ఆ క్యాడరువారు ఆ ఉద్యోగులను, వాళ్లకు కావలసినటువంటి ప్రమోషన్సుకూడా ఏర్పాటు చేయవలెనని కోరుతున్నాను. తరువాత ఈ మినిమమ్ గ్యారంటిగురించి 22 టు 50 అన్నారు. అధ్యక్షా, ఈ డ్రాట్ అఫెక్టెడ్ ఏరియాస్ లో ప్రత్యేకంగా ఈ మినిమమ్ గ్యారెంటీని మీరు వెయివ్ ఆఫ్ చేయాలని పదే పదే కోరాము. అయితే అసిస్టెంటు ఇంజనీర్స వచ్చి సర్వే చేస్తే తప్ప ఆ మినిమమ్ గ్యారెంటీ వెయివ్ చేయడానికి వీలు లేదని చెప్పుతున్నారు. కాని అది జరగడంలేదు.

ఇబ్బందిగా ఉన్నది. ప్రత్యేకంగా ఈ డ్రౌట్ అఫెక్టెడ్ ఏరియాస్‌లో ఎంతవరకు రైతు కన్‌స్యూమ్ చేసిఉంటే ఆ మాత్రమే బోర్డు పుచ్చుకొనవలెనని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. తరువాత స్పెషల్ గ్యారెంటీ అని చెప్పి ఇదివరకు కొన్ని స్కీమ్సు తయారుచేసి జరపడం జరిగింది. ఇప్పుడు దాదాపు కొన్ని వందల కేసులు బోర్డు ద్వారా ఇప్పుడు కోర్టులలో ఉంచాము. ప్రత్యేకంగా ఇప్పుడు మనము అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు చేయాలి అనేటువంటి పరిస్థితులలో ఉన్నాము. కాబట్టి అప్పుడు రైతాంగము మనము ఇచ్చిన హామీలు ఎన్నిఉన్నాగాని. ఇప్పుడు ఇండస్ట్రీస్ డెవలప్మెంటులో మనము ఏలాగూ ఎంతో సపోర్టు చేస్తున్నాము. కనీసం ఈ స్పెషల్ గ్యారెంటీసునుకూడా ఈ కేసులన్నీకూడా వాపసు తీసుకోవలెనని కోరుతున్నాను. తరువాత, ఈ బార్డర్ తాలూకాలలో టాప్ ప్రయారిటీ ఇవ్వవలెనని ప్రత్యేకంగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ మీటర్ డిఫెక్ట్సు విషయంలో ప్రతి సంవత్సరము తప్పనిసరిగా అన్ని మీటర్సు డిఫెక్ట్సు పాయింట్ అవుట్ చేసి దానికి బోర్డువారు ఏర్పాటుచేయవలెనని ప్రత్యేకంగా కోరుతున్నాను. తరువాత ఈ డిస్కనెక్షన్ టుడి అగ్రికల్చరల్ కన్‌స్యూమర్స్. కనీసం ఆ 25 తేదీ లోపల వారు డబ్బు కట్టకపోతే డిస్కనెక్షన్ చేస్తారు. త్రిన్ క్షతి(?)నెల పడిలనెచేయకుండా ఎన్నో ఫ్యాక్టరీసు కొన్ని సంవత్సరాలు బకాయిలు ఉన్నా గాని వసూలు చేయటంలేదు. కనుక ఈ డిస్కనెక్షన్ వెంటనే ఆ నెలలోనే చేయకుండా, కనీసం 2 మాసములైన వ్యవధి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు :—అధ్యక్షా, ప్రధానంగా విశాఖపట్నం ఏరియాలో పరిశ్రమలు బాగా వస్తున్నందున, మాకు కాయగూరలు అవీ ఇతర ప్రాంతాల నుంచి రావాలి. ప్రతి ఏటా కరువు పరిస్థితి ఉండేటప్పుడు ప్రధానంగా ఈ ఎలక్ట్రిక్ కరెంటుయొక్క అవసరము ఎంతైనా ఉన్నది. గ్రామాలలో కరెంటు సప్లై చేయాలని, ప్రధానంగా వేపగుంటావా, చినగంటాడా, వడ్లపూడి, కామ్మావి ఈ ప్రాంతాలలో కరెంటు సప్లైచేయాలని ఇప్పుడు ఉన్నమంత్రిగారికి రెండుమార్లు మెమొరాండాలు ఇచ్చుకొన్నాము. కాని దాని ఫలితాలు మాకు ఏమీ కన్పడడం లేదు. ఇది మటుకు ఆలోచించడం చాలా అవసరం అని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. అంతేకాకుండా, ఈ కరెంటు సప్లై విషయంలో సప్లై ఇచ్చిన తరువాతకూడ యారేడు అనే గ్రామం ఉన్నది. రమారమి మా ప్రాంతములో 25 పంపుసెట్సు ఉన్న గ్రామము ఎక్కడా లేదు. కనీసం ఒక వైర్‌మ్యాన్ కూడ అక్కడ లేనప్పుడు, ఆ పంపుసెట్సుకూ కరెంటులేకపోవడం, ఎక్కడో ఒకచోట ఫ్యూజ్ పోయినప్పుడు, దానిని చూడకపోవడంవలన వ్యవసాయానికి నష్టము కలిగించే పరిస్థితికూడా ఏర్పడుతున్నది. రెండవ విషయము ఏమిటంటే అసలు పట్టణాలలో వాడకందార్లు ఉన్నారు. ఇంటికి కరెంటు ఇస్తున్నారు. కరెంటు ఇచ్చేటప్పుడు 3 నెలలవరకు కార్డుమీద ఏమి వ్రాయరు. వాడకందారుకు తెలియకపోతే తప్పించేస్తున్నారు. ఏ నెలకు ఎంత కరెంటు అయిందో, వాడకందారుకు తెలియకపోతే పన్ను ఎలా కట్టగలరు ? దీనివలన ప్రజలు చాలా

బాధలు పడుతున్నారు. కనుక ఈ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కూడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—అధ్యక్షా, గత బడ్జెటు సమావేశములో అనేకసార్లు ఒక విషయం గురించి మనవిచేసుకొంటూ వస్తున్నాను. కాని దానిని ఏవిధంగాను ప్రభుత్వము పరిశీలించినట్లు కన్పడడంలేదు. అది ఏమిటంటే మీరు 12 న్నర పర్సెంటు మినిమమ్ గ్యారంటీ, రెమ్యూనరేటివ్ ఉండాలని ఏదైతే అంటున్నారో అది రైతులకు ఎన్నో కష్టాలు కలిగిస్తున్నది. చాలాచోట్ల పంటలు పండించడానికి ఫర్టైల్ ల్యాండ్సు ఉంటేకూడా రైతులకు అవకాశాలు లేకుండా పోతున్నాయి. అక్కడ మూడు పంటలు పండించడానికి కూడా అవకాశము ఉన్నప్పటికికూడా మీరు 12 న్నర మినిమమ్ గ్యారంటీ కావాలని చెప్పి ఇన్‌సిస్ట్ చేయడంవలన అక్కడ ఉండే రైతాంగానికి 12 న్నర పర్సెంటు అవకాశము లేకుండా పోతున్నది. ఉదాహరణకు, తూర్పు గోదావరి జిల్లా మా కోనసీమ ప్రాంతము ఫర్టైల్ ఏరియా అయినప్పటికికూడా అక్కడ ఫిల్టర్ పాయింట్సు వేసుకొన్నప్పటికి కరెంటు ఇవ్వడానికి అవకాశము లేకుండా ఎన్నోచోట్ల ఉన్నాయి. అటువంటి విషయాలు ఎన్నోసారులు ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చినప్పటికి మంత్రులు వస్తున్నారు, వెళ్ళుతున్నారు. కాని ఈ సమస్యను పరిష్కరించడంలేదు. దీనికి ముఖ్యంగా సబ్సిడీ కనీసం మీరైనా ఇచ్చి ఆ 12 న్నర పర్సెంటు మినిమమ్ రివిన్యూ అని ఇన్‌సిస్ట్ చేయకుండా చేయాలని ఆ విధంగా ఎవరైనాగాని ఫిల్టర్ పాయింటు అడిగితే వారికి కరెంటు ఇచ్చే అవకాశము కల్పించినట్లయితే తప్పకుండా అది ఇంటెన్సివ్ ప్రొడక్షన్‌కు సహాయపడుతుందని మనవిచేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ పోర్టుపోలియో తీసుకొన్న కొత్త మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎలక్ట్రిసిటీబోర్డు అటానమస్ బాడీ అని కాకుండా. ప్రాఫిట్ మేకింగ్ బాడీగా కాకుండా, రైతులయొక్క కష్టసుఖాలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ తరచుగా ఫెయిల్ అవుతున్నది. In a way it is causing explosion of population. It is failure of family planning and you will be one day held responsible.

శ్రీ పి. పిచ్చయ్య (పాల్వంచ) :—అధ్యక్షా, ఆసియాఖండంలో ఎక్కడా లేని పవర్ మా ప్రాంతంలో ఉత్పత్తి అవుతుంది. లక్ష జనాభా కలిగిన కొత్తగూడెంలో కరెంట్ సింగరేణివారు పెట్టుకోనివ్వరు. గవర్నమెంటును పెట్టనివ్వరు. అక్కడ మంచినీరుకొరకు కరెంట్ పెట్టుకొందామన్నా ఆ కాలనీ వారు ఒప్పుకోవటంలేదు. గవర్నమెంట్ పెట్టటంలేదు. అది ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతున్నాను. మేము — పాల్వంచ గ్రామస్థులము—పవర్ హౌవుస్ కోసము 2,000 ఎకరాలు ఇచ్చాము. చింతలచెరువు అని చిన్న చెరువు ఉంది. దాని కేచ్‌మెంట్ ఏరియాలో పవర్‌హౌవుస్ తయారైంది. దానికి వచ్చే వనరులన్నీ దెబ్బతిన్నవి. మంత్రిగారు వచ్చినపుడు, సెక్రటరీ వచ్చినపుడు వారితో సాకల్యంగా మనవిచేశాము. చీఫ్ ఇంజనీర్ — ఎలక్ట్రిసిటీ—దగ్గరనే ఫైల్ ఉంది. వారు పంపించినట్లులేదు. ఆ విషయంలో మంత్రిగారు వెంటనే

ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. పవర్ హౌస్‌లో చిన్న ఉద్యోగస్థులు ప్రత్యేక తెలంగాణా మూవ్‌మెంట్ తీసి పంపులు పగులకొట్టటం, బస్సులు తగుల బెట్టటం గోవర్ధనరెడ్డిగారు ప్రేరేపించి చేశారు. వారు యీ విధంగా చేయకుండా, సిద్ధాంతరీత్యా ప్రత్యేక తెలంగాణా తీసుకువస్తే మంచిది. దాని మన సొమ్ము మనమే తగులబెట్టుకొని వ్యవహారం చేస్తే అది ధర్మంకాదు; న్యాయంకాదు. పొట్టి శ్రీరాములు చేసినట్లు చేస్తే చాలా మంచిది. వారు చేసినట్లు చేయటం చేతగాక మ సొమ్ము మనం తగులబెట్టుకోవటం ధర్మంకాదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా, ఈ ఎలక్ట్రిసిటీ విషయంలో రెమ్యూనరేటివ్ పద్ధతి తీసివేయకపోతే చాలా అన్యాయము. ఈ ఎలక్ట్రిసిటీబోర్డును—ఫుడ్ కార్పొరేషన్‌లాగా—వైట్ ఎలిఫెంట్‌గా తయారుచేశారు. ఇది వ్యాపారసంస్థగా కాకుండా—దానికి కొంత నష్టం వచ్చినా — రైతులకు ఉపయోగపడేటట్లు చేయాలి. వారు ముందే ఆలోచనచేసి, సర్వేచేసి ఒక స్కీము అన్నది తయారుచేయకుండా —ఏదో వారి ఇష్టంవచ్చినట్లు కొన్ని ఊళ్లకు ఎలక్ట్రిసిటీ ఇవ్వటం—తర్వాత అవి రెమ్యూనరేటివ్‌గా లేదని తెలియటం జరుగుతున్నది. మొదట ఏడు ఊళ్లకు ఇస్తే తర్వాత రెండు ఊళ్లకే వస్తున్నవి. అట్లాంటి పద్ధతి లేకుండా ముందుగానే అవి రెమ్యూనరేటివ్ అవుతుందా కాదా అన్నది విచారణచేసి బాక్‌వర్డ్ ఏరియాస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. దర్శి ఎటు చూసినా 70, 80 మైళ్ళ దూరంలో ఉంది. అందుచేత అక్కడ ఎలక్ట్రిసిటీ ఇచ్చిన నాలుగుమూడు గ్రామాలుకూడ రెమ్యూనరేటివ్ కాకుండా పోతున్నవి. అక్కడ సబ్‌స్టేషన్ నెలకొల్పాలని రిప్రజెంట్ చేశాము. అది ఎడ్మినిస్ట్రేటివ్‌గా శాంక్షన్ అయినదని నాకు జవాబు వచ్చింది. అలాంటివికూడ చేయాలని తమకు మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రామనాథం :—ఏ దేశానికైనా అభివృద్ధికి గీటురాయి విద్యుచ్ఛక్తి ఉత్పాదన, వినియోగము. మనం మూడు ప్రణాళికలు అమలుజరిపి, నాలుగవ ప్రణాళికలోకి వచ్చినా, ఇంకా మనం విద్యుచ్ఛక్తిలో వెనుకబడి ఉన్నామని, అభివృద్ధిలోకి పోవటంలేదని ప్రభుత్వం చెబుతున్నది. సెంట్రల్ గవర్నమెంటు వారు రూరల్ ఎలక్ట్రిఫికేషన్‌కు 150 కోట్లతో ఒక కార్పొరేషన్ పెట్టారని, ఆ 150 కోట్లలో మనకు చాలా వస్తుందని చెప్పారు. మనం 20 గ్రామాలకు విద్యుదీకరణకు ఏదో పథకం పంపాముకాని ఇంతవరకు అది శాంక్షన్ అయి రాక పోవటం చాలా అన్యాయము. ఏదో ఒక జిల్లాలో ఎక్కువ గ్రామాలు ఎలక్ట్రిఫికేషన్ అయినవి కనుక, మిగతా గ్రామాలకు అక్కరలేదు అనటం సరైనది కాదు. ఎలక్ట్రిసిటి లేని ప్రాంతాలు ఎక్కడ వున్నాసరే అవి వెనుకబడిన ప్రాంతాలక్రిందనే లెక్క. వ్యవసాయానికిగాని యితర అభివృద్ధి కార్యక్రమాలకు గాని ఎలక్ట్రిసిటి కనెక్షన్స్ ప్రతిచోట యివ్వవలసినదే. కృష్ణాజిల్లాలో బంటుమిల్లి వెనుకబడిన ప్రాంతం అని అక్కడ ఒక స్కీము రెండు సంవత్సరాల క్రితం మనం గ్రాంట్ చేయటం జరిగిందిగాని—అక్కడ వైరింగ్ అయి, పోల్స్ వేసినతర్వాత—

ఇపుడు కొత్తగా డబ్బు పెట్టబోతే ఉపయోగపడటం అన్యాయం. ఆ పథకాన్ని వెంటనే అమలుజరిపి, అక్కడ సర్వీసు కనెక్షన్సు ఇచ్చే యేర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. మాణిక్ రావు (తాండూరు) :- అధ్యక్షా, అసలు ఆంధ్రప్రదేశ్ లో ఎలక్ట్రిసిటీబోర్డు అనేది ఒకటి వున్నదా అని నాకు అనుమానం వున్నది. చాలామంది ఇది వైట్ ఎలిఫెంట్‌గా ఉన్నదని అన్నారు. అసలు యీ ఎలిఫెంట్ ఎఫెక్టివ్ ఎలిఫెంటా అన్నది ఎవరికి అర్థం కావటంలేదు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీబోర్డు— రూరల్ ఎలక్ట్రిఫికేషన్ ప్రోగ్రామ్ ఫర్ 1969-70. —యీ బుక్ 1-4-1969 న సమితులకు, లెజిస్లేటర్స్ అందరికీ పంపించినారు. అసలు ఆర్డర్స్ ఎప్పుడు ఇష్యూ చేసినారు, యీ బోర్డు ఏమి పనిచేస్తున్నదో మీకు చెబుతున్నాను. 1-4-1969 న వీరు పబ్లిష్‌చేసి, మొత్తం జిల్లాపరిషత్‌లకు పంచాయితీ సమితులకు, ఎం.ఎల్.ఏలకు పంపిస్తే—యీ గవర్నమెంట్ ఎప్పుడు కళ్ళు తెరిచిందంటే—వారు ఆరు నెలలు అయినతరువాత డిశంబరులో ఫైనలైజ్ చేశారు. ఎలక్ట్రిసిటీబోర్డు అటానమస్ బాడీ అనిచెప్పి—దానికి రిటైర్డ్ ఐ. సి. ఎస్. ఆఫీసరును, నరసింహంగారిని చైర్మన్‌గా వేశారు. అంతకుముందు డిఫీటెడ్ ఎం.ఎల్.ఏ. జె. వి. నరసింగరావు గారిని దానికి చైర్మన్‌గా పెట్టారు. ఈ ఎలక్ట్రిసిటీబోర్డు చాలాబాగా నడుస్తున్నదని చెబుతున్నారుగాని—ఇందులో ఎంతో సంశయం ఉన్నది. అసలు వారు చేసిన డెసిషన్స్‌ఇపుడు ఎవరైనా ఎగ్రీ చేస్తున్నారా? మీరు ఎ-లిస్ట్, బి-లిస్ట్ అని సర్క్యులేట్ చేసినారు. ఎ-లిస్ట్, బి-లిస్ట్ యేమి కావాలంటా పేజి నెంబరు 8 లో చెప్పారు—Representations received from the Chairman, Zilla Parishads, Presidents Panchayat Samithis M. L. As, M. Ps and M. L. Cs.... వీరినుండి రికమెండ్ చేసి లిస్టు పంపమని యీ బోర్డు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. ఆ లిస్ట్ పంపించిన తర్వాత గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ప్లానింగ్ అండ్ పంచాయితీ రాజ్‌నుండి ఒక సర్క్యులర్ పంపించారు. Government of Andhra Pradesh, Planning and Panchayat Raj Memo dated 26 4-1969. అందులో ఏమి చెప్పారంటే—The Zilla Parishads are requested to furnish before 9-5-1969 the recommendations or the programme to be taken up in their respective districts under Part B special programme.'' ఒకవైపున గవర్నమెంట్ ప్లానింగ్ డిపార్టుమెంట్‌నుండి జిల్లాపరిషత్ చైర్మన్, స్టాండింగ్ కమిటీ, కలెక్టర్ అందరూ కలిసి లిస్టు పంపించమని సర్క్యులర్ పంపించిన తర్వాత స్టాండింగ్ కమిటీ సభ్యులు, జిల్లాపరిషత్‌లో యీ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్‌కు సంబంధించిన ఆఫీసర్స్ అందరు కూర్చుని 62 గ్రామాలకు లిస్టు పంపించారు. మొత్తం తెలంగాణాలో అన్ని జిల్లాపరిషత్‌లనుండి ఆ లిస్టు వచ్చింది. కాని ఎలక్ట్రిసిటీబోర్డు నిర్ణయం ఒకటి అవుతుంది. చివరకు ప్రభుత్వం తీసుకొన్న గ్రామాలు చూస్తే — ఆ ఎ-లిస్టు పోయింది బి-లిస్టు పోయింది. జె. వి. నరసింగ రావుగారు బయటకు పోయినపుడు అన్ని గ్రామాలకు తెలంగాణాలో ఎలక్ట్రిసిటీ ఈ సంవత్సరం వస్తుందని అంటున్నారు. వాస్తవంగా యీనాడు తెలంగాణాలో ఎన్ని గ్రామాలలో ఎలక్ట్రిఫికేషన్ జరిగింది? జిల్లాపరిషత్‌లు రికమెండ్ చేసి

పంపించిన లిస్టులోని గ్రామాలకు ఎలక్ట్రిసిటీ ఎందుకు ప్రాప్తి చేశారు? వరంగల్ జిల్లాపరిషత్ వారు, మెదక్ జిల్లాపరిషత్ వారు పంపించిన లిస్టులో నుండి 25 పర్సెంట్ గ్రామాలను తీసుకోవాలు. అసలు ఎలక్ట్రిసిటీ బోర్డు పనిచేస్తున్నదా అని అడుగుతున్నాను. నేను ఎలక్ట్రిసిటీ బోర్డులో చీఫ్ ఇంజనీర్‌ను చైర్మన్‌ను కలిశాను. ప్లానింగ్ డిపార్టుమెంట్ ఆఫీసరు పోయి అడిగాను కాకుండా మాకు తెలియదు అంటున్నారు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఉన్నదా? లేక ఆంధ్రప్రదేశ్ పొలిటికల్ రిహాబిలిటేషన్ బోర్డుగా ఉన్నదా అని అడుగుతున్నాను. మీకు అనుకూలంగా ఉన్న ఎ. ఎల్. ఏల్లు ప్రెఫర్ చేసిన గ్రామాలకే మీరు ఎలక్ట్రిసిటీ ఇస్తున్నారు. వరంగల్ జిల్లాలో — సెపరేట్ తెలంగాణా అన్నవారి గ్రామాలకు ఎలక్ట్రిసిటీ ఇవ్వకుండా మీరు డిస్క్రిమినేషన్ ఉపయోగిస్తున్నారు అని నేను గవర్నమెంట్‌పైన ఛార్జి చేస్తున్నాను బోర్డు ఒక list పంపమని అడుగు తున్నది. Planning and Panchayat Raj list ఇచ్చితే ఈ హైదరాబాద్ జిల్లాకు 62 గ్రామాలు recommend చేస్తే ఆదే list ప్రకారం మీరు B list పంపిస్తామని చెప్పినారు. B list లో హైదరాబాద్ జిల్లాలో 23 గ్రామాలు బోర్డు పంపించి నది. ఈ 23 లో వాళ్ళు మొత్తం 17 common villages తీసుకొన్నారు. గాని వేరే గ్రామాల వారికి చేయలేదు. ఎందుకు ఈ discretion? అసలు బోర్డా, గవర్నమెంట్ ఆఫీసర్సా? మీరు ఇచ్చిన నిర్ణయానికి మీరు నిలబడకం లేకుంటే ఏమి చేస్తున్నారని అడుగుతున్నాను. మాకు list కావాలని అంటు న్నారు. నేను గవర్నమెంటు ముందర challenge పడేయడానికి తయారుగా ఉన్నాను. B list లో 10, 44 గ్రామాలలో 10 గ్రామాలు ప్రత్యేకంగా ఈ మినిస్టరుగారు తన వ్యక్తి నుంచి represent చేసుకొని, దానికి సంబంధించిన M. L. As. కు ఇచ్చినారని charge పెడుతున్నాను. కావాలంటే గ్రామాల పేర్లు మీకు యిస్తాను. ఎందుకు ఈ discretion? తెలంగాణాకు 9 కోట్లు పెట్టినాము. అందులో 3 కోట్ల 60 లక్షల రూపాయలు ఇచ్చినారు అని చెపితే ఏమిచేస్తున్నారు. మీకు అనుకూలంగా సహాయకులుగా ఉన్న వాళ్ళ villages కే యిచ్చినారు. హైదరాబాద్ జిల్లాలో 8 తాలూకాలు ఉంటే 5 లక్షల రూపా యలు ఇవ్వమని చెప్పినాము. హైదరాబాద్ జిల్లాకు 40 లక్షల రూపాయలు యివ్వమని చెపితే ఈరోజ ఎన్ని స్కీమ్స్ పెట్టినాడు. 38 లక్షల రూపాయల schemes పెట్టింది. జిల్లాపరిషత్ పంపించిన list నడవదు. Standing Committee chairman పంపిస్తే నడవదు. M. L. As. M. Ps list పంపిస్తే నడవదు. Minister గారు కూర్చుని అనుకూలమైన వారికి యిస్తే — do you think, it is justice in the State. అని అడుగుతున్నాను. ఇది Electricity Board లేకుండా M. L. As. కావాలంటే, special preferential development, యింకొకటి పెట్టుకోండి. మీకు అనుకూలమైన M. L. As. కోసం కావాలంటే యిచ్చేయండి. మాకు ఏమి సంబంధం లేదు. ఈరోజు రీజనల్ కమిటీయే కాదు. ఇవన్నీ ఈ bench మీద కూర్చున్నవారు ఈ ప్రభుత్వానికి

ఎన్నో విషయాలు రీజినల్ కమిటీ నుంచి వారు report పంపించారు. మీరు అన్యాయం చేసినారని చెప్పినారు. వరంగల్ గాని, మెదక్ గాని ప్రతి గ్రామానికి అన్యాయం చేసినారని ఆ సభ్యులు అక్కడ ఉన్నవారే చెపుతూఉంటే ఈ ప్రభుత్వం వినకపోతే మేము ఏమి చెప్పాలి ? ఎందుకు ఈ discretion. హైదరాబాద్ జిల్లాలో discretion చేసి political గా తన స్వంతానికి ఉపయోగం చేసినది. ఈరోజు నేను చెపుతున్నాను, Chief Whip, పర్తి, రామిరెడ్డి గారికి 6 గ్రామాలకు, 4 గ్రామాలకు యిచ్చినారు. పంచాయితి సమితి ప్రెసిడెంటు మీ అనుకూలం ఉంటే 3 గ్రామాలకు యిచ్చినారు. ఎందుకు వస్తున్నది ఈ discretion అని అడుగుతున్నాను హైదరాబాద్ జిల్లా కాకుండా ప్రతి జిల్లాలో తెలంగాణాలో యిట్లా చేసినారు. Electricity Board restriction మీద పోతున్నారా లేకుంటే Power Minister Power లేదని ఆయన నడిపించుకుంటున్నారా ? నేను పంచాయతీ రాజ్, ప్లానింగ్ డిపార్టుమెంట్ సెక్రటరీని కలిస్తే వారు నాకు ఏమి తెలియదు అంటున్నారు. Electricity Board Chairman ను అడిగితే ఆయనకు తెలియదు. Superintending Engineer ను అడిగితే ఆయనకు తెలియదు. అంటే యిది ఏమి అవుతున్నది అంటే జె. వి. నరసింగరావు, ఆయన కంపెని కలిసి తన count లో ఉన్న వారి పేర్లు పంపించి చేస్తున్నారనిపిస్తున్నది. కొంతమంది చీఫ్ మినిస్టరు గారితో పోయి చెప్పినారు. జె. వి నరసింగరావు యిట్లా చేస్తున్నాడుఅని చెపితే ఆయన interfere చేసి చెప్పినాడు. You should not do it like that అని నేను ఈరోజు ఈ House లో చెప్తున్నాను ఈ సంవత్సరం 1700 గ్రామాలు electrify చేసినారు అని చెప్పినారు. కావాలంటే నావెంట రండి. తీసుకుపోయేదానికి తయారుగా ఉన్నాను. ఒక transform పెట్టినారు. Lineవచ్చినది. Electricity అయిపోయింది. Regeneration అయిపోయిందని report పంపిస్తాడు S. E. అక్కడ పోల్స్ లేవు. Street lights లేవు. గ్రామాలకు lights లేవు. Government report, Before March we are doing so much అని చెప్పేస్తే మీరు ఎన్నిరోజులు యిట్లా తప్పుడు రిపోర్టు యిస్తారని అడుగుతున్నాను. ఈరోజు ఈ department లో ఎంతో highest corruption జరుగుతున్నది. యిప్పుడే పెద్దలు, పూజ్యులు, స్నేహితులు చాలమంది చెప్పినారు కావాలంటే electricity board తీసివేయండి. P. W. D. లో పెట్టారుకదా ! రోడ్స్ అవుతున్నాయి, bul ings అవుతున్నాయి P.W.D.లో tenders call for చేస్తారు అదే పద్ధతిలో tendrs call for చేయండి. 11 K. V. కోసం tender call for చేయండి. Village electr fy చేయడానికి tender call for చేయండి. అదే కాకుండా నేను verify చేసినాను 40, 45 వేల రూపాయలు ఒక గ్రామానికి అవుతుంది. 45 వేల రూపాయలు గ్రామానికి estimate యివ్వండి. 35 వేల రూపాయలు లోపల మీకు నేను చేసి చూపిస్తాను నరసింహంగారు వచ్చి 200 మంది ఆఫీసర్సను suspend చేసినారు. మూడు సంవత్సరాలు అయింది. L. D. C. Supervisor, చిన్నచిన్న వారు suspend అయినారు. మీదకూర్చున్నవారు, మీదకూర్చొని వ్యవహారాలు

చేసుకొని లక్షల రూపాయలు సంపాదించినవారు ఈరోజు మంత్రులు ఉన్నారు. మంచిగా ఉన్నారు. వారు బాగు అవుతున్నారు. కాని చిన్నచిన్న Assistant Engineers ను suspend చేసినారు. ఈరోజు city లో power shortage ఎంత ఉన్నది. 17 to 25% power waste అవుతున్నది. హైదరాబాద్, సికింద్రాబాద్ city లో కాకుండా industrial area లో కాకుండా విజయవాడ గుంటూరు అన్నిభాగాలలో నేను చెపుతున్నాను. ఈరోజు ఎన్నో illegal connections ఉన్నాయి. Rice mills ఉన్నాయి. ఒక మిల్లుకు 8 వేలు 10 వేలరూపాయలు అవుతున్నది అంటే దానికి బిల్లులేదు. ఈ పద్ధతినుంచి 5 వేలు 8 వేల రూపాయలు అవుతున్నాయి. ఈరోజు power shortage అవుతుంది అంటే ఎందుకు అవుతుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు చెప్పినారు. Rural Electrification Corporation Private Limited మేము పెట్టినాము 20 స్కీమ్స్ పంపించినామని మంత్రిగారు చెప్పినారు. ఈ budget లో 20 schemes ఏవి? ఏ పద్ధతినుంచి పెడుతున్నారు. ఏ గ్రామాలకు యిచ్చినారు. Regionwise ఎంత పెట్టినారు? Government of India ఒప్పుకున్నదా లేదా? 10 సంవత్సరాలనుంచి మేము వింటున్నాము. వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. నైవేలివిషయంలో. మీరు schemes పంపిస్తారుగాని ఈ schemes pass అవుతాయా, మంజూరు అవుతాయిగాని దానికి ఫాలో అప్ లేదు. ఈరోజు మహారాష్ట్ర, మద్రాసులో highest percentage villages electrify అయివున్నాయి. ఇక్కడి discretion చేసినది నేను చెప్పినాను. G. O. Ms. No. 11 Public Works Department dated 3-1-69 లో Consultative Committee అనిపెట్టారు. దాని representation చూస్తే మొత్తం అందరు గవర్నమెంటు ఆఫీసర్స్ industrialists అని పెట్టినారు. నేను ఒకటే పేరు చెపుతాను. J. V. సోమయాజులు, Madras, Commerce అంటే ఆంధ్రప్రదేశ్ లో Commerce లో ఉన్నవారు ఎవరు లేరు. Representation from Madras. ఇంకొకటి వేరే industries పెట్టినారు. ఇక్కడ ఉన్నవారు ఆంధ్రగాని, తెలంగాణవారుగాని ఒక్క representation యివ్వలేదు, Consultative Committee form చేసినప్పుడు -- Why are you not giving representation to Assembly members. మీరందరు కలుసుకొని బుట్టి వ్యవహారంలాగా చేసుకొనేందుకు వచ్చినారా? Do you think the members are not capable of giving suggestions. Therefore, I request- still it is not too late-you include some members from the Opposition, from the Council and Assembly and also you take from the Treasury Benches. They can do some better work than this Consultative Committee. Industrial Chamber of Commerce యింత పెద్దది ఉన్నది. ఇక్కడ వారికి representation దొరకదు. మద్రాసులో ఉన్న Commerce and Industries వారికి representation దొరుకుతుందిగాని హైదరాబాద్ లో ఉన్న యింత పెద్ద సంస్థకు representation దొరకదు.

## MOTION UNDER RULE 95 OF THE ASSEMBLY RULES

re.- Appointing a Boundry Commission for Settling the Boundaries of this State with the Neighbouring States of Tamil Nadu, Mysore, Maharashtra, Madhya Pradesh and Orissa.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :-అధ్యక్షా! నేను ఈ క్రిందితీర్మానాన్ని ఉపపాదిస్తున్నాను. This Assembly reiterates its resolution of 6th April 1956 and also of 28th July 1959 and request that a Commission shall be appointed by the Government of India to examine suggest, and effect territorial adjustments with the neighbouring States of Tamil nadu, Mysore, Maharashtra, Madhya Pradesh and Orissa". ఆ చివరి భాగం పొరపాటున పడింది, అందువలన దానిని నేను చదవడంలేదు. ఈ కాపీని ఈ పూట సర్క్యులేట్ చేయలేదు కాబట్టి, నేను మళ్ళీ ఒకసారి దీనిని చదువుతున్నాను. "This Assembly reiterates its resolution of 6th April 1956 and also 28th July 1959 under request that a Commission shall be appointed by the Government of India to examine, suggest and effect territorial adjustments with the neighbouring States of Tamilnadu, Mysore, Maharashtra, Madhya Pradesh and Orissa".

Mr. Chairman :—Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా! నేను మళ్ళీ పాత కథకు వెళ్ళనక్కరలేదు. "If India is to achieve rapid progress, the linguistic areas must be reorganised into provincial units". ఇది సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు 19-1-1946 న చెప్పిన మాట. నేను మళ్ళీ మీకు జ్ఞాపకం చేస్తున్నాను. ఈనాడు దేశంలో వున్న పరిస్థితులలో— భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాడ్డాయిగాని, భాషా రాష్ట్రాలతో రాజ్యం నడవలేదనే ఒక్కమాట మీకు మనవిచేస్తున్నాను. అధ్యక్షా! ఆంధ్రరాష్ట్రం ఏర్పడక ముందే మనకు వున్న బోర్డర్సు తమకు నేను చదువుతాను—యిందులో నేను చివరిభాగం నుంచి ముందుకు వస్తాను. ఒరిస్సా స్టేటుకు సంబంధించినంతవరకు, యిదివరకు 35 ఆక్టు వచ్చినప్పుడు ఒరిస్సా స్టేటు ఏర్పరచడానికి, పర్లాకిమిడి రాజాగారు రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో కోరినదానికి— జస్టిస్ పార్టీలో వుండి, ఇంగ్లీషు గవర్నమెంటును సపోర్టు చేశారు కాబట్టి వారికి రాష్ట్రం యివ్వడానికి ఒప్పుకున్నారు. అప్పుడే వోడలన్ కమిటీని వేశారు. వోడలన్ కమిటీవారు నిశ్చితంగా చెప్పారు— ఆంధ్రరాష్ట్రంలో వుండవలసిన బర్హంపూర్‌ను మేము ఒరిస్సాకు యివ్వడానికి కారణమేమిటంటే— వారికి రెండో జిల్లా హెడ్ క్వార్టర్సుగా వుండే అర్హత కలిగిన పట్టణం లేదు, కాబట్టి మేము యిస్తున్నాము అన్నారు. 'పర్లాకిమిడి రాజుగారు మమ్మల్ని బలపరచారు కాబట్టి వారితాలూకా వారికి యిస్తాము, దానిని డివిజన్ చేయడానికి మాకు యిష్టం లేదు కాబట్టి ముత్తంగా వారికి యిచ్చాను' అన్నారు. అట్లాగే మలకనగిరి అవతలి ఏరియాస్ కూడా వున్నాయి; వాటిని కూడా దానితోబాటే యిస్తున్నాం అన్నారు. వోడలన్ కమిటీతో, వోడలన్ మాత్రం దానిని వ్యతిరేకంగా చెప్పాడు. కాని

ఆ రోజున అది అటు వెళ్లిపోయింది. కాబట్టి, అక్కడ వున్న పర్లాకిమిడి, బరంపూర్ ఆ ప్రాంతాలన్నీ ఆంధ్ర ప్రాంతాలే. జనాభా ప్రాతిపదికపై, కంటిన్యూటీ — ఏరియా — వుండాలనే పదపైన నేను యిది కోరుతున్నాను. దీనిలో తెలుస్తుంగా, ఆలిండియా ఇంటిగ్రేషన్ కౌన్సిల్ వారు ఒక ప్రధానమైన సిద్ధాంతాన్ని చెప్పారు. ఏ స్టేట్ వారికైనా లింగ్విస్టిక్, కంటిన్యూటీ వుండేటట్లయితే, బౌండరీ యిష్యూస్ అన్ని తేల్చవలసింది అని కోరుతున్నాను. ఆ విధంగా కోరాపుట్టి, మల్కనగిరి, ఆ విధంగానే పర్లాకిమిడి, ఆ విధంగానే బరంపూర్ వగైరాలన్నిటి విషయం కూడా. అందువలన ఆ వైపున వున్న పరిస్థితి అది. ఆ తరువాత మధ్యప్రదేశ్ గురించి తమకు మనవి చేస్తాను మధ్యప్రదేశ్ గురించి మనవి చేసేటప్పుడు — ఇదివరకు వున్న వాటిలో బస్తర్ ఏరియా వున్నది బస్తర్ ఏరియాలో వున్నటువంటి కొంట, బీజాపూర్, దాంతేవాడ, జగదల్పూర్ యీ తాలూకాలన్నీ కూడా డామినేటింగ్ తెలుగు ఏరియాస్. ఇక్కడ యిది వరకు తెలుగు స్కూల్సు వుండేవి. తరువాత మిశ్రాగారు మంత్రిగా వచ్చినప్పుడు — మధ్యప్రదేశ్‌లో యిదివరకు ఇంగ్లీషు గవర్నమెంటు వున్నప్పుడు తెలుగు స్కూల్సు నడిపారు వారు — కాని, తరువాత కాంగ్రెసు ప్రభుత్వం వచ్చినప్పుడు అక్కడ వున్న తెలుగు స్కూల్సు అన్నీ ఎత్తివేసి హిందీ స్కూల్సు ప్రారంభించారు. ఈ దక్షిణ బస్తర్ ఏరియా ఆంధ్రప్రాంతానికి రావాలని మనం కోరాము కాశీశ్వరరావు పంతులుగారు విశాలాంధ్ర మహాసభ తరఫున కోరారు. తరువాత అక్కడ వున్న పరిస్థితులను చెప్పడం జరిగింది. కాని వారు మేము ఆంధ్రప్రదేశ్‌కు యిచ్చే విషయం ఆలోచించడం లేదు, తరువాత మహారాష్ట్ర ప్రదేశ్ వారు అడగడం లేదు, హిందీ ఏరియాలో — సెంట్రల్ ప్రావిన్స్‌లో యిదివరకు వున్నది కాబట్టి దానిలోనే వుండిపోతుంది, సెంట్రల్ ప్రావిన్స్‌లో వున్న ఏరియా అంతా కూడా మధ్యప్రదేశ్‌లో కలిసినది కాబట్టి. దానితోనే పోవాలి అని చెప్పారు. అక్కడ వున్న తెలుగు పాఠశాలలలో తెలుగు చదువు లేకుండా చేశారు. ఇక్కడ ఒక మాట చెబుతాను—

"South Bastar is a contiguous area with Bhadrachallam and Nagur, East Godavari District and there are many roads from Jagadalpur, Banswada and Bastar and other places upto Godavari River in Bastar. South Bastar is also contiguous with Telugu area Srivanka taluk is separated by Indravathi which is also contiguous in the East and South with the Telugu Taluk of Malkanagiri, now in Orissa and formerly in Visakhapatnam Bastar is geographically part of the Andhra area". అందువల్ల, అదంతా రావాలి. అదిఅట్లావుండగా, మధ్యప్రదేశ్ తరువాత మనం లెక్కలోకితీసుకుంటేవచ్చేది-మహారాష్ట్ర, మహారాష్ట్రలో యిదివరకు చాందా అని వుండేది. దానిని తరువాత, మహారాష్ట్రలోకి వెళ్లిపోయిన తరువాత, చంద్రపూర్ అని పేరు మార్చేశారు. నేను హిస్టారికల్ పర్‌స్పెక్టివ్

నుంచి—యిదివరకు తెలుగు రాజులు ఏలారు కాబట్టి, తెలుగు వాళ్లకురావాలనే ప్రాతిపదికపై యీ మాటలు చెప్పడంలేదు; రాజులు, రాజ్యం విషయం కాదు; ఇవాళ యిది ప్రజలకు సంబంధించిన విషయం, డెమొక్రటిక్ ప్రిన్సిపుల్స్ వున్నాయి; డెమొక్రటిక్ ప్రిన్సిపుల్స్‌లో కంటిగ్యుటీ ఆఫ్ ది ఏరియా, పాపులేషన్, మెజారిటీ ఎక్కడ వున్నది? అనేవి ప్రధానమైన భాగాలు, అందువలన, అది రెయిజ్ చేయవలసివున్నది. దానితోబాటుగా, ఇంకాక మనవిజేశాను—సిరిపంచ తాలూకా వున్నది, తమరు మాప్ చూస్తే చాలా తమాషాగా వుంటుంది—కొద్దిగా కొట్టిపారేసినట్లుగా కనబడుతుంది—సిరివంచ ఏరియాలో, తెలుగు ప్రాంతం వున్నది, తెలుగు స్కూల్సు వున్నాయి, కాని, అది మధ్యప్రదేశ్ వారు కోరలేదని, మహారాష్ట్రంలో—అంతకుముందు బిరార్‌లో వున్నదని, దానికి యిచ్చేశామని చెప్పారు. అటుతరువాత, మహారాష్ట్ర అక్కడ నుంచి లెక్క తీసుకుంటే—ఆదిలాబాద్ జిల్లా, యిటువైపునుంచి మంజీరానది, యీ వైపుకు వస్తాం. అక్కడ ఏరియాస్ అన్నీ యిదివరకు, కొంతవరకు డెసైడ్ చేశారు, ఆ తాలూకాలలో, కొన్ని చిన్న సమస్యలు వుంటే, వున్నప్పటికి, హైదరాబాద్ ఎప్పుడైతే సెపరేట్ కావడానికి నిర్ణయించుకున్నారో అప్పుడు కొన్ని తాలూకాలు అటూ యిటూగా వున్నాయి. కాబట్టి, నేను చెప్పేదేమంటే—దానిని బేసిక్ పాయింట్‌గా తీసుకుని, ప్రారంభించి చేయవలసి వున్నదని చెబుతున్నాను. అదేగాక, దాని తరువాత వచ్చేది మైసూరు—మైసూరు వ్యవహారంలో—యిదివరకు కర్ణాటకవాడ అని హైదరాబాద్ స్టేట్ మొత్తంలో కలిసివుండేది; కాని, దానిని సెపరేట్ చేసినప్పుడు, కొన్ని చిన్న చిన్న సమస్యలు—గుల్బర్గా నుంచి రాయచూర్ వరకు కొన్ని సమస్యలు వున్నాయి—వాటిలో, యిదివరకు రాయచూర్ జిల్లాలో వున్న రెండు తాలూకాలను, గద్వాల, ఆలంపూర్ ఆ రెంటినీ యిక్కడకు తీసుకురావడం జరిగింది. అయితే ఒక కాంప్రమైజ్‌కు రావలసిన అవసరం వున్నది కాబట్టి, వాటిపై వివాదాలకంటే, హైదరాబాద్ ప్రధానంగా ఇది ఇంటిగ్రేట్ కావడం ప్రధాన సమస్యగా వున్నప్పుడు, యివి యిటు తీసుకువచ్చారు, తక్కిన ఏరియాస్ అక్కడ వున్నాయి. తరువాత, తుంగభద్ర దాటితే మనకు వచ్చేది—బళ్లారి. బళ్లారి ఏరియా ఆంధ్రప్రాంతంలో కలిసివున్నది. ఆంధ్రప్రాంతంలో కలిసివున్నప్పుడు, ఆ సమస్యవస్తే—వాంఛూగారు చెప్పారు—'అడ్మినిస్ట్రేటివ్‌గా కావాలంటారా, బళ్లారి మొత్తాన్ని కలపండి, లేదంటారా ఆలోచించండి' అన్నారు. అప్పుడు మిశ్రాగారు కమిషన్ వేశారు. బహుశా వారు హైదరాబాద్ స్టేట్‌లో హైకోర్టు జడ్జిగా వుండేవారని నాకు గుర్తు. వారిని వేస్తే, వారేమన్నారంటే—'నేను తాలూకా మొత్తంగా చూస్తానుగాని, లేకపోతే జిల్లా మొత్తంగా చూస్తానుగాని. గ్రామాలవారీగా మాత్రం చూడడానికి వీల్లేదు, అన్నారు. రూపనగుడి, బళ్లారి వరకువున్న ఏరియా

అంతాకూడా లెక్క వేసి చూస్తే—అప్పుడు ఎలక్షన్సు కూడా జరిగాయి. ఆ విషయంపై బసప్పగారునిలబడితే, తెలుగు కాంగ్రెసు అయినగారు ఎలక్షన్‌లో నిలువబడినప్పుడు—వోట్లు లెక్క తీసినప్పుడు. ఎక్కడయితే ఆంధ్ర ఏరియా వచ్చిందో అక్కడ 76 పర్సెంటు వచ్చింది; అవతల 2 పర్సెంట్ వచ్చింది. కనుక, అవతలివైపునుంచి వచ్చినవారు గెలిచారనే అభిప్రాయంతో లెక్కకట్టి, బళ్లారి యివ్వడానికి వీలులేదన్నారు. ఇప్పటికికూడా ఆ యిస్యూ అట్లాగే ఉంది. తరువాత, స్టేట్సు రీ ఆర్గనైజేషను కమిషను వచ్చింది. అప్పుడు యీ సమస్య చెబితే వారు బళ్లారిని తుంగభద్ర హెడ్ వర్క్సు వరకు కూడా ఆంధ్రలో కలిపితే బాగుంటుందని చెప్పారు. మేమంతా వ్యతిరేకించాము, అడ్మినిస్ట్రేటివు యూనిట్స్‌గా చేసేటట్లయితే నష్టం వస్తుందని, లింగ్విస్టిక్ పద్ధతి ప్రధానమైనదని అన్నాము. లింగ్విస్టిక్ పద్ధతిమీద అయినా, అవతలివారు ఒడిగారని మేము రెయిజ్ చేయము అని వదలిపెట్టారు. బళ్లారి తెలుగు ఏరియా అని ఒప్పుకుంటూ అడ్మినిస్ట్రేటివుగా కలపాలనేటప్పటికి అది పోయింది. ఇక కోలారు జిల్లా ఉన్నది. అక్కడ 65 పర్సెంటు ఆంధ్ర ప్రజానీకం వున్నది. కర్నాటకులు, మిగతావారు మిగతా 35 పర్సెంటు ఉన్నారు. ఇది నేను చెబుతున్నదికాదు, స్టేట్సు రీఆర్గనైజేషనువారు చెప్పారు. వారు అక్కడే వుండాలని ప్రభుత్వం అడుగుతున్నది, మేము అక్కడే యిస్తున్నాము అన్నారు. అడ్మినిస్ట్రేటివుగా తీసుకుంటామని ఆలోచించేటప్పటికి బళ్లారిని ఆంధ్రకు కలపాలనీ, కోలారును దానికి కలపాలనీ—అడ్మినిస్ట్రేటివు యూనిట్సుగా తీసుకోవడంవల్ల లింగ్విస్టిక్ పాయింటు మిస్ అయింది. అందువల్ల, మనకు బళ్లారి ఒక కారణంగా పోయింది, కోలారు ఇంకొక కారణంగా పోయింది ఈ రెండింటివల్ల అసలు లింగ్విస్టిక్ యిస్యూ పోయింది.

మదరాసు విషయం ఉంది. ఇప్పటి తమిళనాడు రాష్ట్రంలో 80 లక్షల మంది తెలుగువారు ఉన్నారు. వారు ఉత్తరాలు తెలుగులో వ్రాసుకుంటారు, అడ్రసులు—పుస్తకాలు కూడా తమిళంలో అచ్చువేసుకుంటారు. అక్కడ ఆంధ్రులున్నారు కాబట్టి ఆ ఏరియా అంతా మనకు రావాలని కోరడానికి నేను సిద్ధంగా లేను; కోరితే అది తప్పు అవుతుంది. కంటిగ్యుటీ వున్న ఏరియా రావాలి. పటాస్కర్ వచ్చినప్పుడు మనం చేసిన పెద్ద పొరపాటు ఏమంటే—ఆనాడు సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండి—మన కాగితాలు వారికివ్వడం పొరపాటయింది. ఇది నేను చెప్పే విషయంకాదు. పటాస్కర్ రిపోర్టులోనే చదివితే తెలుస్తుంది. ఆంధ్ర మదరాసు సరిహద్దు తగాదాగురించి యిది ఫర్దర్ రిపోర్టు అని పటాస్కర్ రిపోర్టులో అడిషనల్‌గా యిచ్చారు. ఇందులో యింకొక కుతంత్రం కూడా జరిగింది. 1920 వ సంవత్సరంలో నార్త్ ఆర్కాటు, సౌత్ ఆర్కాటు జిల్లాలనుంచి తీసి చిత్తూరు జిల్లా ఏర్పాటుచేశారు. ఆ జి. వో. గెజిటులో లేదని మొదట చెప్పారు. వెంకటేశ్వరన్‌గారని ఐ. సి. ఎస్. గొప్ప

యింటెగ్రిటీ వున్నవారు, సందేహంలేదు. వారు జి. ఓ. లేదనిచెబితే వల్లభ పంత్‌గారు, పటాస్కరూ మదరాసు వచ్చి వెడుతున్న సమయంలో కళా వెంకట రావుగారు, కె. ఎస్ కొందండరామయ్యగారు ఆ గెజిటు తెచ్చి, ఇదిగో ఇదివరకు ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి వున్నది అని చూపించారు. ఆ తరువాత కామరాజునాడారుగారి యిన్‌ఫ్లుయన్సువల్ల — యిది తీసుకుంటే చాలా చిక్కులు వస్తాయి, తీసుకోవద్దు అని చెప్పిన ఫలితంగా ఆ కాగితం నోటీసుచేయకుండా వదిలిపెట్టేశారు. దానికితోడు, అర్బువసాదన్‌ను జిల్లాలవారీగా సెన్సస్ ఫిగర్సు యివ్వమన్నారు. వారు స్లిప్స్ అన్ని మిస్ అయిపోయాయన్నారు, స్లిప్స్ యిచ్చినతరువాత నడుంగా వున్న ఊరుకు — ఊరూ పేరూ లేకుండా పోయింది, కంటిగ్యుటీ లేదు కాబట్టి వేపనపల్లి ఫిర్కాలో తగాదా పెట్టారు. హొసూరు, కృష్ణగిరి, గుడియాత్తం — యివన్నీకూడా జాగ్రతగా ఆలోచించవలసిన అవసరం వున్నది. క్రిందటిసారి మనం శాసనసభలో మనం చేసిన తీర్మానం తమ దృష్టికి తెస్తున్నాను. పటాస్కరు అవార్డు ప్రకారం కొన్ని ఏరియాస్ ఆల్టరేషను చేసిన పద్ధతితో మనం పూర్తిగా ఒప్పుకోలేదు. అప్పుడు మనం చెప్పేది యేమంటే — "That proposed Andhra Pradesh and Madras Al.eration Boundaries Bill 1!59 having been considered, this House approves the Bill with following recommendations: "What as the border is the border over the contiguous Telugu area of Hosur taluk and portion of Hosanapal'i sub-taluk in Salem district has teen settled and as the Pataskar treating them trilingual area has clearly stated that the dispute regarding this area can be settled separately. This House reiterates its legitimate claim that this area as well as the Telugu villages in the Gudiattam taluk in North Arcot District in Madras State and Kolar district in Mysore State and resolve that their future should be settled by a referandum by a Boundary Commission." అంతేకాకుండా, మొట్టమొదట టి. ఎన్. వెంకటసుబ్బారెడ్డిగారి రిజల్యూషను ఉండేది. 18-7-55న మదరాసు రాష్ట్రంలో జరిగిన రిజల్యూషను అది. ఆంధ్రప్రదేశ స్టేటులో రిజల్యూషను చేశాము కనుక, ఆ తీర్మానం ఆంధ్రకు సంబంధించినప్పటికీ యీ తీర్మానంలో మెన్షను చేయడం కరెక్టు కాదని మనవి చేస్తున్నాను. టి. ఎన్. వెంకటసుబ్బారెడ్డిగారు అప్పటి అసెంబ్లీ మెంబరుగా పెట్టిన రిజల్యూషనులో ఏస్ 123, నోస్ 121, న్యూట్రల్స్ నిల్ — ఇవి ఓటింగు వివరాలు. అప్పటినుంచీ యీ యిస్యూ మనం తెస్తున్నాము. హోసూరు తాలూకా పూర్తిగా మనకు రావలసి ఉన్నది. వేపనపల్లి ఫిర్కా వచ్చిన తరువాత After the consideration of the Andhra Pradesh Bill provided that the Government of India do take the recessary steps to settle the boundary of the Madras, Andhra, Mysore, Orissa, Hyderabad and Madhya Pradesh States either by mutual agreement between the States concerned or by a Boundary Commission or Commission and that the district concerned may thereupon be formed accordingly.

"There is thus no predominantly Telugu area in the North-Western portion of Krishnagiri Taluk except 8 scattered villages mentioned above. In the rest of the Krishnagiri taluk there are only 5 villages but they are all apportioned from Tamil Nadu area." ఇది పొరపాటు. వేపనపల్లి ఫిర్కా సెపరేటు అయిపోయి— చిత్తూరులో ఆ ప్రక్కనవున్న పలమనేరు తాలూకా, కుప్పం మున్నగువాటికి కంటిగ్యూటీ వస్తుంది. ఫిర్కా తీసుకోవాలా, తాలూకా తీసుకోవాలా అనే సమస్యవచ్చింది. సెంట్రలు గవర్నమెంటులో ఏర్పడ్డ ఇంటెగ్రేషను కౌన్సిలులో యీ పాయింటు ఒప్పుకున్నప్పుడు మనం కూడా ఒప్పుకున్నప్పుడు— తాలూకా యూనిట్ కాదు, జిల్లాయూనిటు కాదు, విలేజి యూనిటుగా తీసుకొని కంటిగ్యూటీ వుంటే సెన్సస్ 55 పర్సెంటు వుంటే యివ్వమన్నారు. కృష్ణగిరి తాలూకా మనకు ఆనుకొనిఉన్నది. హోసూరు తాలూకా విధిగా ప్రక్కన ఉన్నది. వీటితోపాటు ఉన్నటువంటివన్నీ కూడా మనకు రావలసినదే. బస్తరు విషయంలో బస్తరు రాజాగారిని దింపినప్పుడు, అది ఎటు పోవాలని సెంట్రలు గవర్నమెంటు ఆలోచిస్తున్నప్పుడు 23-7-61 వ తేదీన నేను జవహర్లాల్ నెహ్రూకూ, హోం మినిష్టరుగారికీ కూడా వ్రాశాను. ఆ మెమొరాండం నా దగ్గర ఉన్నది. అప్పుడు హోం మినిష్టరుగారి నుంచి నాకు జవాబు కూడా వచ్చింది. హోసూరులో జరిగిన అకృత్యాలు మనకు తెలుసు, పిల్లలందరినీ కొట్టారు. ధర్మపురి డివైడ్ చేస్తారన్నప్పుడు లింగ్విస్టిక్ మైనారిటీస్ కమిషనుకు అక్కడనుంచి వారు పంపించారు, యిక్కడ నుంచి పంపించాము. అడ్మినిస్ట్రేషనులో జోక్యం కలుగజేసుకోవడం కాదు, మనకు రావలసిన ఏరియాస్ రావాలని కోరుతున్నాము, యీ ఏరియాస్ దాటిపోతే రావాలని కోరడంలేదు. కంటిగ్యూటీ వున్న ఏరియాస్ మాత్రమే రావాలని మనం కోరుతున్నాము. It is not integration that we are asking. It is not expansion we are asking. We are asking legitimate contiguity. ఆ తరువాత మైసూరు రాష్ట్రానికీ, మహారాష్ట్రకూ బౌండరీ కమిషను వేయాలని ఆలోచించినప్పుడు నేను వ్రాశాను. నేను ఇందిరాగాంధిగారికి పర్సనల్ గా ఇక్కడ యిచ్చాను.

Either in 1953 when the Andhra state was formed and when the Andhra Pradesh State was formed, in terms of S. R. C, Report, the boundaries of the state were not found demarcated except Pataskar Report which formed the boundery of the state with Madras, no Boundary Commission was appointed. The present boundaries were fixed rather arbitarily. Therefore, the Boundary Commission to be appninted should be asked to go into the boundaries of our state with Orissa, Madras, Madhya Pradesh, Mysore and Maharashtra· అందువల్ల ఇది అప్పుడు చెప్పాము ఇందిరాగాంధిగారి వద్దకు పోయి చెప్పినప్పుడు ముఖ్యమంత్రిగారు కూడా ఉన్నట్లు జ్ఞాపకం. అది బౌండరీ కమిషనుకు పంపుతాము అన్నారు. తరువాత జరుగ లేదు. పంజాబు సుబా ఏర్పడినప్పుడు కాని మైసూరు మహారాష్ట్ర సరిహద్దు సగాగాపసుయం వచ్చినప్పుడు కాని ఒక క్రైటీరియా

లేకుండా ఆలోచిస్తున్నారు. మనము క్రైటీరియా లేకుండా అడగడం లేదు. పాలసీ ఎట్లా ఉండాలో నిర్ణయించండి. ఆ ప్రకారం అప్లయి చేయాలని కోరుతున్నాము. లింగ్విస్టిక్ మైనారిటీసుకు ఇకముందు కూడా తప్పకుండా ప్రొటెక్షను ఇవ్వవలసి ఉంటుంది. ఇస్తాం. హోంకమిటీ ప్రకారం వచ్చిన ఏరియాలలో లింగ్విస్టిక్ మైనారిటీస్‌కు రక్షణ ఇవ్వడం జరగాలి. ఇంగ్లీషు వారు వచ్చిన తరువాత వారి భాష నేర్చుకున్నాము. అది మనలను ఐక్యపరచింది. బ్రిటిషు ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కూడా అదే ఉపయోగించింది. అందుచేత బౌండరీల నిర్ణయం విషయంలోను లింగ్విస్టిక్ మైనారిటీస్ విషయంలోను నిర్ణయాలు తీసుకోడానికి వీలుగా బౌండరీ కమిషను వేయాలని ఈ తీర్మానాన్ని సభవారి ముందు ప్రవేశపెడుతున్నాను.

**Sri G. Sivaiah** :—Sir, I would like to respectfully submit that we are dealing with a most delicate subject This is a question where we need to think carefully because when we reopen order disputes it will provoke other States also and there may not be any end to it. We must find some time to end this border quest on. It is most unfortunate that this linguistic problem is still lingering in our Republic.

When I just think of Telugu speaking people in other States, perhaps Madras is the most important State where the Telugu speaking people are more in number than in any other State; we have roughly about 70 lakhs of Telugu speaking people settled in Tamil Nadu State and that population is spread over in all the 14 districts of that State, right from Cape Comerin to Tiruttani in each district we have Telugu speaking people. That is not the case in other States. Of course, I can only speak of Telugu speaking people because I know a little about it. There may be linguistic minorities in other States too, but they have not been concentrated in a particular area. But that is not the case of Tamil Nadu. I have got relations in Tamil Nadu wherever I go and have got very few relations in Andhra Pradesh. There many people do not know how to speak even Telugu. I cannot understand their language. When I go to Nagapattanam. we talk in Telugu or English. So many of our people have taken Tamil as second language in that State. When I go and discuss with them, they are eager to learn Telugu and they would like to be called Telugu speaking people. Most unfortunately, in Tamil Nadu due to Congress politics, in the last General Elections the Congress Party of Tamil Nadu has set up Telugu speaking people as against others and due to this anti Telugu feeling has been roused in those areas. That has degraded our Telugu people in those areas.

**Sri K. Brahmananda Reddy** :— The hon. Member is very wrong in this matter. His point that Congress has set up many Telugu speaking people in Madras State last time is a wrong fact.

**Sri G. Sivaiah** :—I am not entering into politics.

Sri K. Brahmananda Reddy :— On the other hand, the complaint is that because many Telugu speaking people who are settled there have not been set up, that worked a disadvantage to the then Congress there. That is the fear.

Sri G. Sivaiah :— Let us agree to differ. I have got my own reservations.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కామరాజ్‌గారితో కంటెస్టు చేసినది తెలుగు ఆయనే అని తెలుసునా తమకు ?

Sri G. Sivaiah :—Let him go to any Taluk, Sir. This is how things are going on. Here in Tamil Nadu Telugu speaking people are a major section of the people, though not a majority, but a strong minority bordering the districts of Chittoor and Nellore. We are about 25 to 30 per cent of the population. They want to learn Telugu. On the other hand, the Tamil speaking people and the people of Mysore who are settled down in Chittoor district have got all facilities to study their language.

Sri K. Brahmananda Reddy :—Is the hon. Member speaking of protection to linguistic minorities ?

Sri G. Sivaiah :— I request the hon. Chief Minister to hear me till the end.

Mr. Chairman :— Please finish. Many Members want to speak.

Sri G. Sivaiah :— Therefore, there are many problems, innumerable problems about this. As regards Hossur, it is specifically stated in Mr. Pataskar Report that Hossur has got roughly one-third Telugu speaking population and that no linguistic minority is in a majority. It is a peculiar position where the people speak languages, Telugu, Tamil and Kannada. Therefore, my respectful submission is, we must take that cross-section which should not affect our Telugu speaking people in other States and at the same time we must help them. I feel pained when I just go to Madras and hear our Telugu speaking people say, 'You Telugu speaking people are quarrelling; are you entired to help us ?' This is how things are going on. Sir, I support and second the Resolution moved by Sri Vavilala Gopalakrishnayya to appoint a Commission in all these matters, so far as the disputes are concerned. I can add amendment to the Resolution, to end the dispute once for all and try to defend and help the linguistic minorities' rights, particularly the rights of Telugu speaking people in various States.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి) :— అధ్యక్షా! గౌరవ సభ్యులు వావిలాల గోపాలకృష్ణయ్యగారు తెచ్చిన ఈ మోషనును బలపరుస్తూ బార్డరు డిస్‌ప్యూట్ సందర్భములో చెప్పదలచుకొన్నాను. పటాస్కర్ అవార్డు అనుసరించి కొండరి డిమార్కేషను జరిగింది.

Page 3 of Sri H. V. Patasker's Report:

"(1) The boundary line may be a continuous one and isolated pockets should be avoided to the extent practicable.

(2) The village should be the unit for consideration and partition of villages should be avoided.

(3) Villages with over 50 per cent Telugu-speaking people should be incorporated in the Andhra State to the extent practicable".
అని వారు శెలవిచ్చారు. దాని ప్రకారము బార్డర్సు నిర్ణయము జరిగింది. అప్పుడప్పుడు బార్డరు ఏరియాలలో గొడవలు రావడము వల్ల చిన్నవి కూడ పెద్దవి కావడముగా తయారుఅవుతున్నవి. గోబల్ వార్ క్రింద తయారవుతోంది. బొంబాయిలో శివసేన కొన్ని దౌర్జన్యాలు జరిపితే మద్రాను ప్రభుత్వం సౌత్ ఇండియన్సుపైన అఘాయిత్యాలు జరిగినవని వెంటనే ఒక ప్రతినిధి వర్గాన్ని పంపించి అవన్నీ ఆలోచించి సరిపెట్టుకొని వచ్చారు. మొన్న హోసూరులో ఏమి జరిగిందనేది ఆలోచించాలి. అక్కడ ఆంధ్రులను మల మూత్రాలలో దొర్లించి వారిపైన చన్నీరు కొట్టారు అంటే చాల దురాచారమైన సంఘటనలు జరిగినవి. అటువంటి విషయాలు అయినా పోయి చూసేదానికి ఒక ప్రతినిధి వర్గాన్ని పంపించకుండా వుండడము విచారకరము. ఒరిస్సా స్టేటుతో అయితేనేమి మహారాష్ట్రతో అయితేనేమి అన్ని బార్డర్సులో వున్న ప్రదేశాలను గురించి వావిలాల గోపాలకృష్ణయ్యగారు మోషను పెట్టారు. అది చాల సమంజసముగా వున్నది. మంత్రిమండలిలోని ఒక మంత్రిగారు శ్రద్ధతీసుకొని మన ఆంధ్రులు కష్టపడుతున్న ప్రదేశాలను చూడడం చాల సబబు. మధుర జిల్లాలో 50 శాతము తెలుగు మాట్లాడే ప్రజలు వున్నారు. డిండిగల్ తాలూకాలలో వున్నారు. రామనాథపురం జిల్లాలో, తంజావూరు జిల్లాలో, సేలం జిల్లాలో తెలుగు మాట్లాడేవారు వున్నారు. సేలం జిల్లాలో 17 శాతము వున్నారు. ధర్మపురిలో 20 శాతము వున్నారు. మద్రాసులో చాలమంది ఆంధ్రులు వున్నారు. మద్రాసులో నేను చదువుకొనే రోజులు అవి. ప్రకాశం పంతులుగారు మనకు మద్రాసుపైన హోల్డు వున్నదని హార్బరు నియోజకవర్గములో నిలబడి పోటీచేసే ఆంధ్ర నాయకులు వారిని ఓడించారు. వారి పేర్లు అనవసరమనుకోండి. మద్రాసు నగరముపైన మనకు హోల్డు లేకుండా పోయినది. మద్రాసులోని కేసరి హైస్కూలులో చాలమంది తెలుగువారు చదువుకొంటున్నారు. కోడంబాకంలో, హార్బరు ఏరియాలో ఆంధ్రులు వున్నారు. లింగ్విస్టిక్ మైనారిటీస్‌కి మన గవర్నమెంటు ప్రోత్సాహము యిస్తూ, వారి పాఠశాలలు జరిగేటట్లు, బోధనా పద్ధతులు జరిగేటట్లు చూసుకోవాలి. కాట్పాడులో ఇంగ్లీషు మీడియం స్కూలువుంటే ఆంధ్రులు, ఇతరులు చదువుకొనే దానికి అవకాశము వుండేది. టి ఇడి. ట్రయినింగ్ పొంది వచ్చేవారు. డి.యం.కె. ప్రభుత్వము వచ్చిన తరువాత 67 లోనో, 68 లోనో ఈ కోర్సును తీసివేశారు. దానికి మనము ఏమీ రిప్రజెంటు చేయలేము. ఆ కోర్సును అట్లా నడిపించేటానికి

అవకాశము చూసుకొనలేదు. మనముమాత్రము వేంకటేశ్వర యూనివర్సిటీలో తమిళము ప్రధానముగా తీసుకొని యమ్. ఏ. అపడానికి అవకాశము యిస్తూ అవకాశమును క్రియేట్ చేశాము. మనము వారి అవసరాలు చూస్తుంటే హోసూరులో జరిగిన సంఘటనలు చూసి ఆంధ్రులు ఏమీ అనుకొనడములేదు, వారికి వున్న హక్కులను పోగొట్టుకొంటున్నారని శ్రీ వేంకటేశ్వర ఇంజనీరింగు కాలేజీ విద్యార్థులు, తిరుపతివారు సానుభూతిగా సమ్మె చేశారు. హోసూరులో జరిగిన అకృత్యాలపట్ల మన శాసనసభ్యులుకాని, మన మంత్రివర్గముకాని ఆసక్తి చూపలేదని, ఒక ప్రతినిధివర్గాన్ని పంపి వారి కష్టనిష్ఠూరాలను తెలుసుకొనలేదని సానుభూతిగా విద్యార్థులు స్ట్రయిక్ చేశారు. బార్డర్ డిస్ప్యూట్స్ క్షుణ్ణంగా ప్రముఖముగా పరిశీలన చేసేదానికి ప్రతినిధివర్గాన్ని పంపాలని, ఒక మంత్రి దానికి ఇన్‌ఛార్జిగా వుంటూ, ఒక బార్డరు కమీషనును కేంద్రప్రభుత్వము వేసేరకముగా ఆలోచనచేసి బార్డరు ఏరియాస్‌లోవున్న తెలుగువారి కష్టాలను తీరుస్తారని, ముఖ్యమంత్రిగారు దానికి పూనుకొంటారని ఆశిస్తూ శలవుతీసుకొంటున్నాను.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, బార్డరు డిస్ప్యూట్‌గురించి వావిలాల గోపాలకృష్ణయ్యగారు వివరాలన్నీ తెలిపారు. సరిహద్దు రాష్ట్రానికి ప్రక్కన వున్న చిత్తూరుజిల్లా వాసిని. అటు మైసూరు రాష్ట్రము, ఇటు మద్రాసురాష్ట్రం చుట్టూ వున్నవి. పటాస్కర్ అవార్డు వచ్చినప్పుడు ప్రాంతీయ కమిటీలో వున్న మెంబర్స్ సక్రమముగా కమిటీవారి దృష్టికి తీసుకొనిరాకపోవడమువల్ల ఏదో రకముగా సర్దుబాటుచేసుకొందామనే అభిప్రాయముతో కామరాజుగారు సంజీవ రెడ్డిగారు కూర్చొని బార్డరులైను గీశారు. అక్కడ పరిస్థితులను ఎవరు తెలియ చేసినా వినని పరిస్థితిలో వున్నారు. అప్పుడు సేలంజిల్లాలోని వేపనపల్లిఫిర్కా నుంచి జొన్నపురాని పొత్తూరు, తళ్ళి అగ్రహారం, కోటమాగలపల్లి అను 3 గ్రామాలను ఆంధ్రకు ఇస్తూ హోసూరుపైన మనకు క్లెయిమ్ వుందని చెప్పారు. హోసూరువరకు తెలుగు మాట్లాడే ప్రజలు వున్నారు. కృష్ణగిరి తాలూకాలో మానాడుపల్లి, చినేపల్లి, గుర్నేపల్లి అనే ప్రాంతాలలో తెలుగువారు వున్నారు. యస్. ఆర్. సి. రిపోర్టు ప్రకారముగా కోలారులో 54 శాతము తెలుగుమాట్లాడే ప్రజలు వున్నారు. అక్కడనుంచి 3 గ్రామాలకు వచ్చినవి. చిన్నారుదొడ్డి, కొత్తచినేపల్లి, రేగడచినేపల్లి అను 3 గ్రామాలు మైసూరు రాష్ట్రమునుంచి పల్లమనేరు తాలూకాకు వచ్చినవి. కోలారులో తెలుగు మాట్లాడేవారు వున్నారు. రిప్రజెంటు చేసినా గమనించలేదు. అది అంతటితో ఆగిపోయినది. శివయ్యగారు చెప్పినట్లు తెలుగువారికి చేయవలసిన సౌకర్యాలు చేయలేదు. కంటిగ్యుయిటీ వున్న ప్రాంతాలనుకూడ గమనించలేదు. వాటినిగురించి, తెలుగు మాట్లాడే ప్రజలగురించి ఆలోచించవలసిన అవసరము వున్నది. ఏదో ఆ సమయానికి 2, 3 కు గ్రామాలను తీసుకొని తృప్తిపడినందువల్ల మిగిలిన ప్రజలకు తీరని

చెడు జరుగుతోంది అని చెప్పడానికి చాల చింతిస్తున్నాను. వేపనపల్లిఫిర్కా నుంచి 3 గ్రామాలను మాత్రమే తీసుకొన్నాము. కృష్ణగిరి తాలూకాలో కొన్ని గ్రామాలు ఉన్నవి. వేపనపల్లినుండి హోసూరు 22 మైళ్లు. అక్కడ మొత్తం తెలుగు మాట్లాడే ప్రజలు ఉన్నారు. 50, 60 పర్సెంట్ తెలుగు మాట్లాడేవారు ఉన్నారు. వేపనపల్లిలో 75 పర్సెంట్ తెలుగు మాట్లాడేవారు ఉన్నారు. హోసూరు గురించి తర్వాత చూద్దామనే దృష్టితో ఆ మూడు కుగ్రామాలు మాత్రమే తీసుకొని ఆ బోర్డర్ సమస్యను అట్లాగే ఉంచారు. మైసూరు స్టేటులో కోలారు జిల్లాలో అంతా తెలుగు మాట్లాడేవారు ఉన్నప్పటికీ ఒక్క మూడు గ్రామాలు మాత్రమే పలమనేరు తాలూకాకు చేర్చి మిగిలిన సమస్యనంతా వదలిపెట్టారు. ఇప్పటివరకు హోసూరు తాలూకాలో అన్ని ఆఫీసులలో — రిజిస్ట్రార్ ఆఫీసులో — తెలుగు ఉన్నది. అది ఇప్పుడిప్పుడే మారుస్తున్నారు. మనకు కంటిగ్యుటీ ఉన్నటువంటి ప్రాంతాలలో — అక్కడ అందరు మెజారిటీ తెలుగు మాట్లాడే ప్రాంతాలలో ఉన్నటువంటి తెలుగు ప్రజలకు — యీ బోర్డర్ డిస్ప్యూట్ తీర్చకుండా ఉన్నందువల్ల — హానికలుగుతుంటే — దానిని తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన బాధ్యత మనపై ఉంది. మనకు కంటిగ్యుటీ ఉన్నటువంటి ప్రాంతాలను తప్పనిసరిగా మన రాష్ట్రంలో చేర్పించటానికి కేంద్రప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చి బోర్డర్ కమీషన్‌ను ఏర్పాటు చేయకపోతే తీరని అపచారం, తీరని ద్రోహం అక్కడఉన్న మన తెలుగు ప్రజానీకానికి జరుగుతుందని మనవి చేస్తున్నాను. కొద్ది మాసాల క్రిందట హోసూరు తాలూకాలో తెలుగు మాట్లాడేవారికి అన్యాయం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఆయా రాష్ట్రాలయొక్క ముఖ్య మంత్రులతో సంప్రదించి బోర్డర్ కమీషన్ వేసి యీ సమస్యలను రిఓపెన్ చేసి ఇది సెటిల్ చేసి అక్కడఉన్న ప్రజానీకానికి చేయూత ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ) కె. రామనాథం :— భారతదేశజనాభాలో తెలుగు ప్రజలు నాలుగవ స్థానంలో ఉన్నారు. హిందీభాష మాట్లాడే ప్రజల తరువాత తెలుగుభాష మాట్లాడేవారు ఎక్కువగా ఉన్నారు. మనం జాతీయతకోసం, జాతీయ సమైక్యత కోసం ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి పోట్లాడినాము. అందువలననే మనకు రాష్ట్ర సంపాదనలో ఆలస్యం జరిగిందని మనవి చేస్తున్నాను. మనం బ్రిటిష్ ప్రభుత్వంతో సహకరించి కమీషన్ ముందు మన కేస్ పెట్టుకొని ఉంటే ఒరిస్సాకంటె కూడ ముందుగా మనకు రాష్ట్రం వచ్చేది. కాని రాష్ట్రం కంటె కూడ దేశాన్ని, జాతీయతను మనం ఎక్కువ గౌరవించటంవల్ల, ఆ కమీషన్ ముందుకుపోయి సంకుచితంగా జాతీయతకు వ్యతిరేకంగా పోవటానికి ఇష్టం లేనందువల్ల మన రాష్ట్ర సంపాదన చాలా ఆలస్యం అయింది. భాషాప్రయుక్త రాష్ట్రాలవాదనను మొట్టమొదట తీసుకువచ్చినవారము మనము. 1915లోనే మనం విశాఖపట్నంలో

భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడాలని కోరాము. కాని దేశంలో మొట్టమొదట స్వాతంత్ర్య సంపాదనే ముఖ్యమనే, దానికోసం బ్రిటిష్‌వారిని వ్యతిరేకించటం మన ధర్మమని అనుకొన్నాము. బ్రిటిష్ కమీషన్స్ వచ్చినపుడు మనం ఎప్పుడూ కూడ వారి ముందుకుపోయి మనకు రాష్ట్రం కావాలని అడగలేదు. మనం ప్రతిసారి సంకుచితంగా ఆలోచించకుండా కొంత పట్టువిడుపుధోరణిలో ఉండబట్టే మనకు చాలాసార్లు అన్యాయం జరిగింది. భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడినపుడు మనం బరంపురం కోరాపుట్టి జిల్లాలు గురించి, కృష్ణగిరి, హోసూరు తాలూకాలు గురించి, చందా, బస్తరు మొదలైన ప్రాంతాలు గురించి పట్టు పట్టక పోవటం వల్ల — అపుడు ఉన్నటువంటి రాష్ట్రములోనుండి విడిపోయేటటువంటి రాష్ట్రం మాత్రమే ఏర్పరచటం వరకే పరిమితం చేసుకోవటంవల్ల చాలామంది తెలుగువారు ఇతర రాష్ట్రాలలో ఉండిపోవటం జరిగింది. ఈ రోజుకూడ జాతీయతలో మనం ఏ ఇతరులకు తీసిపోము. జాతీయతకు వ్యతిరేకంగా తిరిగి ఏవో రాష్ట్రాల పునర్విభజన జరగాలని మనం ఏమీ కోరటం లేదు. మన రాష్ట్రాన్ని అంటిపెట్టుకొని పరాయి రాష్ట్రాలలో ఉన్నటువంటి తెలుగు వారిని వీలైనంత మట్టుకు కంటిగ్యుయస్ ఏరియాస్ ఉండి సమాత్రం ఎడ్మినిస్ట్రేటివ్ గాగాని ఇతరంగా గాని ఇన్‌కన్‌వీనియన్స్ లేకుండా ఉన్న తెలుగు ప్రాంతాలను యీ రాష్ట్రంలో చేర్చటానికి ఒక కమిషన్ కావాలని మనం యీ రిజల్యూషన్ ద్వారా కోరటం జరిగింది. మన రాష్ట్రంలో భాషా మైనారిటీ వర్గాలు ఉన్నప్పటికీ, ఇతర రాష్ట్రాలలో తెలుగువారు ఉన్నప్పటికీ — వారు ఏదో పరాయిదేశంలో ఉన్నట్లు భావించటం కాదు. మనం స్కూల్సులో తెలుగు భాషలో విద్య నేర్చుకోవాలంటే, సాంస్కృతికంగా, ఇతర త్రాగా మనం అభివృద్ధి చెందాలంటే మనకు భాషా రాష్ట్రాలు అవసరము అని అనుకొన్నాము. మన రాష్ట్రాన్ని అంటిపెట్టుకొన్నటువంటి, మన ప్రక్కన ఉన్నటువంటి రాష్ట్రాలలో తెలుగువారు మెజారిటీ ఉన్నటువంటి ప్రాంతాలను మన రాష్ట్రంలో కలిపినట్లయితే వారికి చదువు విషయంలో సౌకర్యాలు కలుగుతాయి జనాభా సేకరణ విషయంలో సౌకర్యాలు కలుగుతాయి. మద్రాసు రాష్ట్రంలోగాని, ఇతర రాష్ట్రాలలోగాని క్రమేణా మనకు స్కూల్సు లేకుండా చేయటం, జనాభా లెక్కలు తారుమారు చేయటం కూడ మనం చూస్తున్నాము ఆంధ్రులకు యీ విధమైన అన్యాయం జరగకుండా ఉండాలంటే మన రాష్ట్రాన్ని ఆనుకునిఉన్న-ఎక్కువ ప్రజలు తెలుగు మాట్లాడేవారు ఉన్న ప్రాంతాలను మన రాష్ట్రంలో చేర్పించటానికి మనం శాయశక్తులా ప్రయత్నం చేయవలసి ఉంది. మనం జాతీయతను దృష్టిలో పెట్టుకొని అక్కడి తెలుగు ప్రజలను విస్మరిస్తే, వారికి అన్యాయం చేసినట్లు అవుతుంది. ఈ మధ్య హోసూరు ప్రాంతంలో ఉన్న మన తెలుగువారికి జరిగిన అన్యాయాలు మనకు తెలుసు. అక్కడి తెలుగువారికి సముచితమైన స్థానం ఇచ్చి అక్కడ వారికి కావలసిన స్కూల్సు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయవలసినటువంటి బాధ్యత

ఆ ప్రభుత్వాలపైన ఉంది. అది జరగటం లేదనే విషయం మనం గమనించినపుడు, ఆ ప్రాంతాలను మన రాష్ట్రంలో చేర్చుకొనే అవకాశం ఉన్నప్పుడు వెంటనే ఒక కమీషన్‌ను ఏర్పాటుచేసి సెంట్రల్ గవర్నమెంటువారు యీ కంటిగ్యుయస్ ఏరియాలకు—తెలుగుభాష మాట్లాడే ప్రజలు ఉన్న ప్రాంతాలను ఆంధ్రలో చేర్పించి, ఆ విధంగా రాష్ట్రాలను రి ఎడ్‌జెస్ట్‌మెంటు చేయటం చాలా సముచితంగా ఉ టుంది. ఇది రాష్ట్రాల పునర్విభజనను కోరే సమస్య కాదనే విషయాన్ని నేను గుర్తుచేస్తూ, ఈ రిజల్యూషన్‌ను బలపరుస్తూ నేను ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి :—అధ్యక్షా, యీ విషయం గురించి మాట్లాడాలంటే నాకు బాధ వేస్తున్నది. చనిపోయి పొట్టి శ్రీరాములుగారు ఎక్కడున్నారో గాని, యీనాడు వారి పేరుచెప్పుకొని — యీ భాష పేరుతో చాలామంది చస్తున్నారు. 1956లో యీ భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడితే — ఇప్పటి వరకు యీ భాషలయొక్క తగాదాలు ఇంకా తెగటం లేదు. మనం ఒక సంవత్సరం నుండి పోలీసును పెట్టుకొని మన అసెంబ్లీని నడుపుకొంటున్నాము. ఇంటిగ్రేషన్ అనే ఎం. ఎల్. ఏలు పోలీసుల తోడు లేకుండా బయటకు పోయే పరిస్థితి లేకుండా ఉండెను. భాషాప్రయుక్త రాష్ట్రాలు—యీ ఎస్. ఆర్. సి. రిపోర్టు కంప్లీట్‌గా ఫెయిల్ అయినట్లు తెలుస్తున్నది. ఇపుడు బోర్డర్ డిస్ప్యూట్‌కు కమీషన్‌ను వేయమంటున్నాము. కమీషన్ వేస్తే—అది చెప్పింది మనకు అనుకూలంగా ఉంటే ఒప్పుకొందాము; లేకపోతే లేదు — అనే పరిస్థితి యీనాడు కనబడుతున్నది.

శ్రీ ఏ. వాసుదేవరావు :— మీకు కూడ పోలీసుతో బయటకు పోతున్నారా?

శ్రీ సి. జంగారెడ్డి :—మొన్న నల్లగొండ జిల్లాలో అటువంటి పరిస్థితి వచ్చింది. ఈ భాషవల్ల అందరు కట్టుదిట్టంగా ఒకరుగా ఉండగలుగుతామా అనే పరిస్థితి ఉంది. భాషాప్రయుక్త రాష్ట్రాలవల్ల దేశంలో అల్ల కల్లోలాలు, బాధ పెరిగిపోయి ఒకరిమధ్య ఒకరికి విద్వేషాలు పెరిగే పరిస్థితి ఉంది. ఇవాళ పరిస్థితి చూడండి. మైసూర్-మహారాష్ట్ర బోర్డర్ డిస్ప్యూట్ గురించి మహాజన్ కమీషన్ వేశారు. దాని రిపోర్టు సెంట్రల్ గవర్నమెంట్ అమలు చేయక, చాలా అవకతవకలు చేస్తూ— యీ మధ్య ఏర్పడిన ఇండికేట్, సిండికేట్ మూలంగా మహారాష్ట్రవారు, మైసూరువారు తన్నుకొనే పరిస్థితి ఏర్పడింది. మహారాష్ట్రలో ఉన్నటువంటి కన్నడం మాట్లాడే మైనారిటీ ప్రజలు, మైసూరులో ఉన్నటువంటి మహారాష్ట్రం మాట్లాడే ప్రజలు యీ నాడు సందిగ్ధావస్థలో పడే పరిస్థితి ఏర్పడింది. తెలుగు మాట్లాడే ప్రజలు ఎక్కడ ఉన్నప్పటికీ —వారికి కావలసిన సదుపాయాల విషయంలో మన ప్రభుత్వం ఆయా

ప్రభుత్వాలతో మాట్లాడి చేయాలిగాని— ఆ ఊళ్ళను తీసుకువచ్చి ఆంధ్ర ప్రదేశ్‌లో కలపటంవల్ల వచ్చే లాభం లేదు. ఈనాడు ఎన్నో కమీషన్స్ వేసి నానా ఇబ్బందులపాలు అవుతున్నాము. కనుక యీ కమీషన్ ఏర్పాటుకు నేను వ్యతిరేకిస్తున్నాను. ఈ కమీషన్‌వల్ల లాభం లేదు. కాబట్టి, మొత్తం భాషారాష్ట్రాలు కాకుండా వెనుకబడిన ప్రాంతాలన్నీ కలిపో, లేక సదరన్ స్టేట్స్ అన్నీ కలిపో, ఎడ్మినిస్ట్రేటివ్ యూనిట్స్‌గా పెట్టాలిగాని - భాషా పద్ధతిపై యీ ఊరు అటు చేర్చి, ఆ ఊరు ఇటు చేరిస్తే వివిధ భాషలు మాట్లాడేవారిమధ్య ద్వేషం పెరుగుతుంది. భాషా దురహంకారం పెరుగుతుంది. కొంతమంది పెద్దలు ఆంధ్ర ప్రదేశ్ యొక్క ఆర్టికల్ తెలుగులో వ్రాసేటపుడు జై ఆంధ్ర అని క్రింద వ్రాస్తున్నారు. జై ఆంధ్ర అంటే - అర్థం కావటం లేదు. జై భారత్ అనాలి. జై హింద్ అనాలి. భారతదేశంలో ఉంటూ, మన జాతి వేరు, తెలుగుజాతి వేరు. ఆంధ్ర జాతి వేరు, మహారాష్ట్ర వేరు. ఆంధ్ర మాతకు జై, మహారాష్ట్ర మాతకు జై - అని అంటే— దేశంలోని ప్రజలలో అనైక్యత పెరగటానికి కారణం అవుతుంది. మనకు ఉన్నది ఒకటే మాత. అది భారత మాత. భారతమాతకు జై అనవలసినదే. మనకు ఒకటే సంస్కృతి ఉన్నది. అది భారత సంస్కృతి. ఆంధ్ర సంస్కృతి లేదు; తెలుగు సంస్కృతి లేదు. కన్నడ సంస్కృతి లేదు, మహారాష్ట్ర సంస్కృతి లేదు అని మనవి చేస్తూ, యీ కమీషన్‌ను నేను వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ వై. సుబ్రహ్మణ్యం (గుడివాడ) :—అధ్యక్షా, ఈ విషయంలో చాల శ్రద్ధ వహించాలి. ఇప్పటివరకు సందర్భానుసారంగా భాషాప్రయుక్త సిద్ధాంతాన్ని అమలు చేయడానికి ముఖ్య కారకులము మనం. ఆంధ్ర ప్రదేశ్ మద్రాసు కాంపోజడు స్టేటులో ఉండగా రాష్ట్రం ఏ విధంగానయినా సాధించాలనే దీక్షతో పెద్దలు ప్రయత్నించారు. సోదరుడు రాములు పూర్ణాహుతితో రాష్ట్రం రావడం జరిగింది. మూడు కోట్లమంది ఆంధ్రులకు ఆయన బలిదానంవలన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. అదివరకు ఎక్కడకుపోయినా మద్రాసు అనేవారు కాని ఇప్పుడు మద్రాసు అనేలేదు. కాకతీయ సామ్రాజ్య ముఖ్య పట్టణంలో కృష్ణదేవరాయల కాలంనుంచి ఉన్నపరిస్థితులలో మన ఎల్లలు చూస్తే విస్తృతంగా ఉన్నవి. మన పెద్దలు అధికారంలోకి వచ్చినతరువాత ఒక్కొక్కటి వదలి వచ్చిందే చాలునని ఇట బళ్ళారి - బళ్ళారి విషయంలో నాకు తెలుసు — కామిరెడ్డి ఉపవాసాలు చేశాడు. ప్రతి పల్లె పల్లె తిరిగాము. హల్లె హల్లెగా మార్చి వాంచు, మిశ్రా కమిటీల సందర్భంలో శ్రీ నెహ్రూగారి వరకు మనుష్యులను పంపించాము. రాష్ట్రం స్థితిగతులు దృష్టిలో పెట్టాము. అప్పటికీ అన్యాయం జరిగింది. అటువంటి పరిస్థితులే పర్లాకిమిడి, బరంపురం, హోసూరులలో ఉన్నవి. అక్కడ తెలుగు మాట్లాడేవారు ఎక్కువగా ఉన్నారు. ఇటు మన ఆంధ్ర ప్రదేశ్ గురించి ఒకరితో కాదు తగాదా. ఇవాళ తెలంగాణ నుంచి

వెళ్లి పొమ్మంటే ఎక్కడికి పోతాము? కాంపోండ్ స్టేటులో రాజధాని కావాలని కోరితే నెత్తిన గుడ్డ వేసుకుని యీ గుడారాల రాజ్యంలోకి వచ్చాము. అక్కడనుంచి ఇక్కడకు వచ్చాం. అన్నింటికి సమరస భావంతో ఇంత వరకు రావడం జరిగింది. ఆంధ్ర భాష తెలుగు మాట్లాడేవారు ఎక్కడున్నా వారు అష్ట కష్టాలు పడుతున్నారు. కనుక అధికారంలో ఉన్న ఆంధ్ర గవర్నమెంటు బాగా గుర్తించి మనకి న్యాయం చేయాలి. ఎక్కడయితే తెలుగు మాట్లాడేవారున్నారో వారందరనూ సమన్వయం చేసి మనం జాగ్రత్త పడాలి. ఇప్పుడు శివసేనవారు ఎట్లాగ ప్రయత్నిస్తున్నారో అలాగే మనం కూడ భారత దేశ సఖ్యతకు ప్రయత్నం చేయాలి. మనం భారత జాతీయతత్వానికి విరుద్ధంగా ప్రయత్నించేవారం కాదు. ఒక పక్షి ఆకాశంలో తిరుగుతోంది ఎక్కడెక్కడో. అది గూటికి చేరక తప్పదు. అలాగే మన తెలుగు వారంతా ఎక్కడెక్కడ ఇతర ప్రాంతాలలో ఉండి అష్ట కష్టాలు పడుతున్నారో వారందరిని సమన్వయం చేయడానికి సోదరుడు గోపాలకృష్ణయ్య ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. అందుకు శ్రద్ధచేసి ఒక కమిటి వేసి అటు ఒరిస్సా, ఇటు తమిళం, ఇటు మహారాష్ట్ర, కన్నడ మొదలయిన ప్రదేశాలలో ఉన్న తెలుగు వారిని సమన్వయం చేయడానికి సమగ్రమయిన ప్రయత్నం చేయాలని ప్రార్థన.

శ్రీ పి. సుబ్బయ్య :— భాషా ప్రయుక్త రాష్ట్రాలు చట్ట ప్రకారంగా ఏర్పడ్డాయి. రాష్ట్రాలు ఏర్పడ్డ తరువాత ఆ యా రాష్ట్రాలమధ్య తగాదాలు వచ్చినప్పుడు సందర్భాలు పురస్కరించుకుని బౌండరి కమిటీలు వేయడం వాటి పయిన కొన్ని నిర్ణయాలు జరగడం జరుగుతూనే ఉన్నవి. వావిలాలగారు ప్రత్యేకించి మద్రాసు-మైసూరు బోర్డరులో ఉన్న గ్రామాలకు అన్యాయం జరిగింది ఆ అన్యాయాన్ని తొలగించడానికి కమిషను వేయండి అంటె సబబుగా ఉండేది. అలా కాకుండా యీ రిజల్యూషను ఆల్ పర్వేడింగుగా ఉంది. ఎలాగంటె మైసూరు వారితోటి ఒరిస్సా వారితోటి మధ్యప్రదేశ వారితోటి టామిల్‌నాడువారితోటి అన్ని బోర్డరు ఇస్యూస్ పరిష్కరించాలి అని అందుకు ఒక కమిషను వేయండి అనికోరితే కేంద్రాన్ని దేశం మొత్తంమీద ఇంటెగ్రేషనుకు దారితీస్తుందేమో అని నేను అనుకుంటున్నాను. ప్రవాస ఆంధ్రులకు కష్టాలున్నాయి. మనం ప్రభుత్వం అవతలి ప్రభుత్వంతో ఎలా మెలగాలి అక్కడున్న ఆంధ్రులను ఎలా రక్షించాలి అనే విధంగా ప్రవర్తించాలి లేకపోతే మనం ఆశించిన కోరికకు వ్యతిరేకంగా ఉన్నట్లు ఉంటుంది. భారతీయులు ఏరాష్ట్రంలో ఉన్నా భారతీయులే. అందువలన దేశం మొత్తంమీద ఇంటెగ్రెషను దృష్టిలో పెట్టుకుని న్యాయం కలిగేటట్లు చూడాలికాని బౌండరి కమిషనకు వేయడం మన రాష్ట్రానికి క్షేమంకాదు. ఇక్కడున్న ఆంధ్రులంతా ప్రపంచ ఆంధ్ర మహాసభ వేసుకుని పకడ్‌బందిగా కార్యక్రమం వేయడం ఉచితంగా ఉంటుంది. అదే క్షేమం రాష్ట్రానికి క్షేమం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మిత్రులు చాలమంది అభిప్రాయాలు చెప్పారు. ఒకటి మనవి చేస్తాను. జారిన దేశ గౌరవము చక్కదిద్ది....

శ్రీ జి. లచ్చన్న:—ప్రభుత్వంవారు ముందు చెప్పిన తరువాత వారు జవాబు చెపితే బాగుంటుంది. ప్రభుత్వం తరుపున రిప్లయి చెప్పలేదు. మోషను హౌసులోకి వచ్చిన తరువాత యీ విషయంలో ఏమయినా విచారణ చేశారా కొంచెం చెప్పమనండి సర్ ప్రభుత్వాన్ని.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇప్పుడు మిత్రులు బలపరుస్తున్నానని అన్నదానికి నా అభివందనాలు, నమస్కారాలు, కృతజ్ఞతలు. ఆంధ్ర ఉద్యమాన్ని, ఇది చిన్న ఉద్యమము అని ఎవరైనా ఆలోచించుకొంటె నేను చాలా బాధ పడతాను. ఆ తరువాత భాషా రాష్ట్రాలకు సంబంధించినటువంటి చిన్నచిన్న సర్దుబాట్లు చేయడంఅనేది భారత దేశపు ఐక్యతకు భంగము అవుతుందంటే, మొన్ననే ఇంటిగ్రేషన్ కాన్ఫరెన్సులోవారు నిర్ణయించారు, ఏమని? అక్కడక్కడ అవసరం వస్తున్నాయి ఆ అడ్జస్ట్‌మెంట్స్, కంటిగ్యుటీ ఆఫ్ ఏరియాతోటి, పర్సెంటేజ్ ఆఫ్ పాపులేషన్‌తోటి, విలేజ్ బేసిస్‌గా చేయమని చెప్పారు. అందువల్ల దానికేమి ప్రశ్న లేదు. అసలు బాషే లేదు. దేశము ఒక్కటే అనే వాళ్ళకు నేను ఏమి చెప్పలేను. ఎందుకంటె దేశము ఏమో ఒకటే, దేశములో ఇవి భాగాలు. తరువాత, భాషా రాష్ట్రాలు వచ్చిన తరువాత అక్కడక్కడ వివాదాలు వస్తున్నాయని అంటున్నారు. ఆంధ్ర ఉద్యమం ప్రారంభించిన రోజు చెప్పినటువంటి మాట నేను చెప్పుతున్నాను.

"జారిన దేశ గౌరవము చక్కన దిద్ది
మహాంధ్ర మండలీ భారము
శ్లాఘనీయముగ పాలన చేసి
సమాన రాష్ట్రముల్ కూరిమి నాశచేయ
తెలుగున్ బుడమిన్ గయసేయరయ్యా
దీక్షారతి నాంధ్రపుత్రులు
జగజ్జన ధర్మము దృష్టి నిల్పుచున్"

పెరోకియల్‌గా లోకల్‌గా ఉండేటటువంటి జగజ్జన ధర్మమే దీనికేమైన ఆశయము. అందువల్ల అందరము కలిసి ఉండేటటువంటి మహోన్నతమైనటువంటి ఆశయములలో ఉండాలని. దీనికి అరవిందఘోష్‌గారు మరింత వ్యాఖ్యానం చేశారు. అందువల్ల ఉన్నటువంటి పరిస్థితి దీనివల్లకాదు వచ్చింది. అధికారములోకి వచ్చిన వాళ్ళలో వచ్చిన వివాదాలవల్ల ఈ పేరుతోటి తగాదా వచ్చింది కానీయండి భాషా రాష్ట్రాలవల్ల వచ్చిన తగాదా అని అనుకోవడం పొరపాటు. భాషా రాష్ట్రాలు అంటె ఇంకొకటి మనవి చేస్తున్నాను. ఆ భాషను ఆ రాష్ట్రములో అమలు జరిపినప్పుడే భాషా రాష్ట్రము అవుతుందిగాని, భాషపేరుపెట్టి రాష్ట్రము

తిరగేసి ఇంకొక భాషలో పరిపాలించడం కాదు. అందువల్ల యింకొక భాషా రాష్ట్రములోకి మనము వెళ్ళలేము. అందువల్ల నేను మనవిచేసేది అందరుకూడా దీనిని అంగీకరించాలని. దీనివల్ల వివాదాలు వచ్చేదేమీ లేదు. మిత్రులు సుబ్బయ్యగారు చెప్పుతూ ఆ లోకల్ ఏరియావరకే అంటున్నారు. అందువల్ల మేము ఆలోచించేది, ఆ లోకల్ ఏరియా అయితే, ఒక రాష్ట్రము మీదనే వివాదము కోసం వీళ్లు తయారైనారు అనేటటువంటి పెరోకియల్ థింకింగ్ వస్తుందేమో అనేటటువంటి భయముతోటి చుట్టు ప్రక్కల ఉన్నవికూడా కొన్ని ఉన్నాయి. ఇప్పుడు లేవు అనుకొంటారా అనుకోండి. తగాదా లేదా? ఆ తరువాత మహారాష్ట్రతోటి అడ్జస్టు అయిపోయినాము అంటె తగాదా లేదా? అందువల్ల లేనివాటిని తీసుకురమ్మని కాదు. జనరల్ ప్రిన్సిపుల్స్ కాకుండా, ఒకదానిని పర్టిక్యులరైజ్ చేస్తే ఆ పెరోకియల్ థింకింగ్ వస్తుందనే భయముతోటి చుట్టు ప్రక్కల మొత్తము చెప్పాము. అది ఎవరికైతే సూట్ అవుతుందో వారు తీసుకోవచ్చు. అందువల్ల దీంట్లో వేరే లేదు. భారతదేశపు సమైక్యతకు భంగము కాదు. సమైక్యతకోసం ఉండబట్టే ఇంతవరకు జాతీయోద్యమం చేసింది. పొట్టి శ్రీరాములు దానికోసమే చనిపోయారు. జాతీయోద్యమాలు అన్నీ దానికోసమే ఉన్నాయి. ఆ మహానుభావుల జ్ఞాపకం కోసం మళ్ళీ సమైక్యత కావాలని కోరుతున్నాము. ఆ సమైక్యతలో ఇది ఒక భాగము గనుక ఆ వివాదాలు తొలగించడానికి కావాలని కోరుతూ, దీనిని అందరూ బలపరచాలని కోరుతున్నాను.

Mr. Chairman :— The question is :

"If India is to achieve rapid progress, the linguistic areas must be reorganised into Provincial units by the Government of India to examine, suggest and effect territorial adjustments with the neighbouring States of Tamil Nadu, Mysore, Maharashtra, Madhya Pradesh and Orissa".

"This Assembly reiterates its resolution of 6th April 1956 and also 28th July 1959 under request that a Commission shall be appointed".

The Motion was adopted.

(The House then adjourned till 3·00 p.m. on Monday, the 9th March, 1970).